ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, మార్చి 14, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- IV నంబరు --2

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 23

## WEDNESDAY, THE 14th MARCH, 2007

## 12 L.A. IX S. VOL-- IV No. - 2

23 - Phalgun, 1928 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( తొమ్మిదవ సమావేశము ః ఇరువయ్యవ రోజు )**

**బుధవారము, మార్చి 14, 2007**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-2)
4. సభా సమక్షంలో ఉంచిన పత్రము
5. సభా సమక్షంలో పెట్టిన పత్రము
6. సభా కార్యక్రమము
7. జీరో అవర్
8. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) -పై

   గ్రాంట్ల కొరకు అభ్యర్థన

   అభ్యర్థన నెం. **XXXI** (31) - పంచాయితీరాజ్

   అభ్యర్థన నెం. **XVII (17)** - పురపాలన, పట్టణాభివృద్ధి

   అభ్యర్థన నెం. **XXXII (32) -** గ్రామీణాభివృద్ధి

   (ప్రతిపాదించబడినవి)

9. 74వ నియమము క్రింద ప్రభుత్వము దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశము
   1. " అధిక ధరలకు సంప్రదాయేతర విద్యుచ్ఛక్తిని ఇవ్వజూపుతున్న సంస్థలతో ఎం.ఒ.యు. ను కుదుర్చుకొనుట " ను గురించి
   2. " గిరిజనులకు వారి భూములను వారికి తిరిగి అప్పగించడం, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను ఇవ్వడంతో సహా గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యల"ను గురించి
10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
    1. రాష్ట్రంలో పిల్లలకు గుండె ఆపరేషను చేయుట గురించి
    2. "నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్య పరిష్కారానికి కృష్ణా జలాలను కేటాయించుట" ను గురించి

**&&&&&&&**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

**MR SPEAKER :** To-day I have received the Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Sri T. Devender Goud garu and others regarding alleged illegal alienation of Government and private lands to private persons threatening the occupants is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding implementation of Six Point Formula in Public Sector Undertakings, Autonomous Bodies and Corporations is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the submergence of tribal lands under Polavaram Project without obtaining the consent of Union Tribal Welfare Ministry, Supreme Court and the Local Bodies is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding alienation of Government lands to private persons is disallowed.

5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding implementation of Six Point Formula in Public Sector Undertakings, Autonomous Bodies and Corporations is disallowed.

6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to extend railway line from Karimnagar to Nizamabad via Metpalli, Kamarpalli and Armoor is disallowed.

All the Members are aware of the fact that during the course of the meeting of the Business Advisory Committee, I once again reiterated the decision taken during the course of the earlier meeting regarding allocation of proportionate time to each question as also closing of the Question Hour at 10.00 a.m. Further, I would like to inform you that it was also decided that even if we are in the midst of the Question Hour, whether it is the Minister concerned replying or the Member concerned trying to raise the queries, I will close the Question Hour exactly at 10.00 a.m. Therefore, I request all the Members kindly to co-operate with the Chair so as to enable it transact the listed agenda. అన్ని ప్రశ్నలకు అవకాశం వచ్చే విధంగా ప్రతి ప్రశ్నకు ఆరేడు నిముషాల సమయాన్ని మాత్రమే కేటాయించాలని నిర్ణయించడం జరిగింది. గౌరవ సభ్యులు ప్రభుత్వం ఇచ్చే సమాధానంతో సంతృప్తి చెందకపోతే నిరసన వ్యక్తం చేసే అవకాశం వుంది. ఈవిధంగా అన్నీ తొందరగా చేసుకుంటే బాగుంటుంది. ఇచ్చినటువంటి వాయిదా తీర్మానాలన్నీ కూడా తిరస్కరించబడ్డాయి.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) ః ఈవిధంగా మీరు తిరస్కరించడం షరా మామూలే కదా సార్

.

డా. జి. విజయరామారావు(స్టేషన్ ఘనపూర్): అనేకమార్లు ఈ అంశాన్ని శాసనసభ సమావేశాలలో లేవనెత్తినా ప్రభుత్వం అమలు చేయడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పోరేషన్లలో కూడా 610 జీఓ, ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేయాలని కోరుతూ ఇచ్చిన వాయిదా తీర్మానం సార్ అది. చాలా ప్రాధాన్యత గల అంశం సార్ .

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, మీరు లేవనెత్తిన అంశం ప్రాధాన్యత గల అంశమే, కాదనడం లేదు. అయితే సభలో ప్రొసీజర్ ప్రకారం నడుచుకోవాలి కదా . మీ వాయిదా తీర్మానం తిరస్కరించినంత మాత్రాన అది ఈ హౌస్‌లో చర్చకు రాదని కాదు. మిగతా వాయిదా తీర్మానాలను కూడా తిరస్కరించాను కదా . మరొక రూల్/మోషన్ క్రింద వస్తే అనుమతించడం జరుగుతుంది. మనం డిమాండ్స్‌పై చర్చకు సంబంధించి మధ్యలో ఉన్నాం . కాబట్టి మీరు చెబుతున్న అంశాలన్నీ సభలో రెయిజ్ చేసే అవకాశాలున్నాయి. లేకపోతే మీరు మరొక రూపంలో లేదా మరొక రూల్ క్రింద ప్రస్తావించదలుచుకుంటే ఎలా చేయడం జరుగుతుంది. మీ అందరికీ అవకాశాలు వస్తాయి, వాటిని ఉపయోగించుకోండి. మిమ్మల్నందరినీ సంప్రదించిన తర్వాత మీరనుకుంటున్న ప్రాధాన్యత గల అంశాలను చర్చకు తీసుకొద్దాం .

(ఈ దశలో టిఆర్ఎస్ పార్టీ సభ్యులు – జీ.ఓ. 610 ను వెంటనే అమల చేయాలి – అన్ని వ్రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను సభలో ప్రదర్శించారు. )

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట) : ప్రభుత్వ ఆస్తులు కాపాడండి సార్.

(ఎవడబ్బ జాగీరు, సోనియా భోఫోర్స్, వై.యస్. సర్కార్ భూ 'ఫార్స్' , ఎందుకీ ' ఇష్టం ' – అని వ్రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను సభలో ప్రదర్శించారు. )

MR.SPEAKER: You please avail the various provisions which are available before you.

శ్రీ ఇ. దయాకర్‌రావు : రైతులకు మద్దతు ధరలపై స్టేట్‌మెంటు ఇప్పిస్తామన్నారు, ఇప్పించలేదు.

మిస్టర్ స్పీకర్ : నిన్న హౌస్‌లో, బిఏసి లో కూడా చెప్పాను కదా. మీకు స్టేటుమెంటు కావాలంటే రూల్–74 క్రింద నోటీసు ఇవ్వండి, I will take admit and post it.

డా. జి. విజయరామారావు : అనేక సార్లు ఈ హౌస్‌లో అనేక నిబంధనల క్రింద ఈ అంశం చర్చకు వచ్చింది సార్, ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పింది కానీ అమలుపరచడం లేదు.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, నర్సింహయ్యగారూ, నిన్న మీరే చెప్పారు కదా. ముందు క్వశ్చన్ అవర్ అన్నారు, ఖచ్చితంగా క్వశ్చన్ అవర్ పూర్తి కావాలన్నారు, అన్ని క్వశ్చన్స్ వచ్చేలా ప్రయత్నం చేయమన్నారు, అదే విధంగా పది గంటలకల్లా క్వశ్చన్ అవర్‌ను క్లోజ్ చేయాలన్నారు. నాకు పూర్తి ధైర్యాన్ని

ఇచ్చారు, పూర్తి అధికారాన్ని ఇచ్చారు, కంపల్సరీగా హౌస్‌ను నడిపించాలన్నారు. కాని ఇక్కడికి వచ్చిన తర్వాత ఇలా చేస్తున్నారు, ఇప్పటికే ఆరు నిముషాలు అయిపోంది.

డా. జి. విజయరామారావు ః రంగారెడ్డి జిల్లాలో ఆర్‌టిసిలో డ్రైవర్స్, కండక్టర్స్ నియామకాలు జరుగుతున్నాయి, అక్కడ 610 జీ.ఓ., ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేయడం లేదు సార్, దీని మీద ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాం .

MR.SPEAKER: Once again I would like to reiterate the fact that when once your Adjournment Motion has been disallowed, you cannot be permitted to speak. However, as I told you if you want to raise the matter on the Floor of the House, as per the provisions, you please give me a notice, I will examine, admit and post the same for discussion so that you can participate in the debate and the Government would reply. Please don't waste not only the time of the House but also your time.

డా. జి. విజయరామారావు ః సార్, అందుబాటులో వున్న అన్ని నిబంధనలు, ఆప్షన్స్ క్రింద ఈ అంశాన్ని చర్చించాం, కాని ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం అమలు చేయడం లేదు.

(ఈ దశలో బిజెపి సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి – విద్యాశాఖామంత్రి కార్యాలయం అవినీతిపై న్యాయ విచారణ జరిపించాలి – అని వ్రాసి వున్న పేపర్ బ్యానర్‌ను సభలో ప్రదర్శించారు. )

MR.SPEAKER: That is not correct. Without giving a prior notice to the Chair, it is not proper to level personal allegations in the House. I request all the Floor Leaders to meet me in my chambers so that we can discuss and find a solution.

డా. జి. విజయరామారావు ః అందుబాటులో వున్న అన్ని రూల్స్ క్రింద ఈ అంశం సభలో చర్చకు వచ్చింది. ప్రభుత్వం అనేకమార్లు ఇదే సభలో హామీ ఇచ్చింది, కానీ అమలుకు నోచుకోవడం లేదు. ఆరు సూత్రాల పథకం అమలుకు నోచుకోవడడం లేదు. ప్రభుత్వరంగ సంస్థల్లో, కార్పోరేషన్లలో రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు సూత్రాల పథకం విధిగా అమలు చేయవలసిన అవసరం వుంది. ఈరోజు రంగారెడ్డి జిల్లాలో ఆర్‌టిసి లో నియామకాలు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ ః నేను చెప్పిందే చెప్పడం జరుగుతోంది గాని కొత్తగా చెప్పేది ఏమీ లేదు. వాయిదా తీర్మానాలన్నీ తిరస్కరించబడ్డాయి. మీ సబ్జెక్టును చర్చించడానికి you come under different Rule. ఏఏ ప్రొవిజన్స్ ఉన్నాయో మీకు తెలుసు . If you want to raise the matter on the Floor of the House, as per the provisions, you please give me a notice, I will examine, admit and post the same for discussion so that you can participate in the debate and the Government would reply. If you want any further information, I request all the Floor Leaders kindly to meet me in my chambers.

(ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయకండి, ప్రభుత్వ భూముల పంపకంలో విధివిధానాలు నిర్ణయించాలి – అన్ని వ్రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను సిపిఐ పార్టీ సభ్యులు సభలో ప్రదర్శించారు. )
ఉ.8.40

డా.జి. విజయరామారావుః అనేకసార్లు చర్చకు వచ్చిన అంశము. ఈ ప్రభుత్వాన్ని ఆదేశించడం తప్ప ఇంకొకటి లేదు.

(ప్రతిపక్ష సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజెలౌ అయిన తరువాత దానిపై అభిప్రాయాలు చెప్పడానికి there is no provision. Now, I will initiate Question Hour.

శ్రీ ఎన్. నర్సింహయ్యః సాంప్రదాయం ఉంది.

(ప్రతిపక్ష సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః మీకు ఆ సబ్జెక్ట్‌ను మాట్లాడే స్కోప్ ఉంది. ఏవిధంగా మాట్లాడాలో తెలిపాను. మీకు తెలుసు. You please utilise those provisions. I am appealing to all the Floor Leaders to kindly cooperate with the Chair take-up the Question Hour.

جناب اسپیکر۔ پاشاہ قادری صاحب آپ میرے چیمبر میں آکر ملیئے کس طرح آپ کے مسئلہ پر Debate کرنا ہے میں آپ کو بتلاؤں گا۔ آپ مجھے ایک نوٹس دیجئے۔

جناب سیّد احمد پاشاہ قادری۔ منسٹر صاحب کو ایک بیان دینے کے لئے بولیئے۔

جناب اسپیکر۔ تحریکِ التواء کے تحت آپ جس مسئلہ پر بات کرنا چاہ رہے ہیں وہ نامنظور ہو گیا ہے۔ آپ میرے چیمبر میں آکر ملیئے اور ایک نوٹس دیجئے۔

---

(ప్రతిపక్ష సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ)ః అడ్మిట్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్యగారూ you please give me a notice, I will examine, admit and post it. మీ అంశాలు ఎజెండాలో ఉన్నాయి. మీరు ఒప్పుకున్నారు. మీరు నోటీసు ఇవ్వండని చెప్పాను. You please give me a notice, I will examine and take necessary action. Question No. 7312 is postponed at the request of the Member.

(ప్రతిపక్ష సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

విజయరామారావుగారూ even today, your issue mentioned in your Adjournment Motion, has figured in today's agenda. మీ అంశాలు ఎజెండాలో ఉన్నాయి. If you cannot cooperate with the Chair, you will be loosing your time. Yes, Second Question No. 6881 is also postponed at the request of the Member.

( టిడిపి సభ్యులు రైతు వేషం ఎందుకురా? రాష్ట్రాన్ని దోచుకుతినేందుకురా అని నినాదాలు చేయసాగారు.)

దయాకర్‌రావుగారు మీరు చెప్పిన సబ్జెక్ట్ నోటీసు పంపిస్తే I will examine and post.

(ప్రతిపక్ష సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

ఆల్‌రెడీ 15 నిమిషాలు అయిపోయింది. ఈ రోజు 5, 6 అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. How can I find a solution, when you cannot cooperate with the Chair. You have already lost fifteen minutes time.

(Interruptions)

I am sorry. I cannot help. The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 8.45 a.m. for fifteen minutes.)

**(The House reassembled at 9.00 a.m. with the Hon'ble Speaker in the Chair)**

MR. SPEAKER ; Qn. No.161(7312) has been postponed.

(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుండి అంతరాయం )

డా.జి. విజయరామారావు : అన్ని ప్రభుత్వరంగ సంస్థలలో 610 జీవోను వెంటనే అమలుచెయ్యాలి. ఈ అంశం అనేక మార్లు చర్చకు వచ్చింది. ప్రభుత్వం పదే పదే హామీలు ఇచ్చింది. ఈ సభలో ఇంకొక మార్గం లేదు. ఈ రోజు ఆర్‌టిసి.,లో డ్రైవర్స్, కండక్టర్స్ రిక్రూట్‌మెంట్ అవుతుంది. సభలో చర్చకు వచ్చే వరకూ రిక్రూట్‌మెంట్ అయిపోతుంది. మీరు హామీలు ఇచ్చారు. ఈ రోజు రిక్రూట్‌మెంట్ అయిపోతుంది.

మిస్టర్ స్పీకర్ : మీరు నాకు నోటీసు ఇవ్వండి. I will examine and allow you to discuss. విజయరామారావు గారూ, మీరు ఈ సభలో చర్చకు వచ్చినప్పుడు చెప్పండి. ఎన్నిసార్లు చర్చకు వస్తుందని అంటే దానికేమి చేస్తారు.

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుండి అంతరాయం )

డా. జి. విజయరామారావు : ఆర్‌టిసి.,లో రిక్రూట్‌మెంట్ అయిపోతుంది.

SRI K. HARISH RAO : We want implementation.

MR. SPEAKER : చర్చ తరువాత ప్రభుత్వం యొక్క రిప్లయ్ వుంటుంది.

( అంతరాయం )

Vijayarama Rao garu, you are aware of the rule position. ఇప్పుడు మీరు వినండి. Whatever you want to tell, you can. మీ చర్చ తరువాత ప్రభుత్వం రిప్లయ్ వుంటుంది. మీరు చర్చ కావాలని అంటున్నారు. మీ చర్చ తరువాత మినిష్టరు గారి రిప్లయ్ వుంటుంది. Then you will have every right to register your protest if you are not satisfied with the Government's reply. మీ చర్చలు గానీ, విమర్శలు గానీ ఇవన్నీ చర్చల ద్వారా వస్తాయి, not now. Please go back your seats.

డా.జి. విజయరామారావు : అనేక మార్లు చర్చకు వచ్చింది.

శ్రీ కె. హరీష్‌రావు(సిద్ధిపేట) : సభ విలువలు కాపాడండి. సభకు ఇచ్చిన హామీలు అమలు చేయించే బాధ్యత మీమీద వుంది.

( అన్ని ప్రభుత్వరంగ సంస్థలలో 610 జీవోను వెంటనే అమలు చెయ్యాలి.

గిర్‌గ్లానీ నివేదికను అమలుచెయ్యాలి.

రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిని కఠినంగా శిక్షించాలి. )

( ఈ దశలో తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన శాసనసభ్యులు పై విధంగా రాసిన ప్లకార్డులను చేతబట్టుకొని స్పీకరు గారి పోడియంను చుట్టుముట్టారు. )

MR. SPEAKER : I will allow you further discussion. ఆ చర్చలో మీరు మాట్లాడండి. మీరు చెప్పేది చెప్పండి. మిమ్ములను ఎలో చేస్తాను. మీరు మాట్లాడిన తరువాత గవర్నమెంట్ రిప్లయ్ వస్తుంది. I am appealing to the members to please cooperate with the Chair. నర్సింహారెడ్డి గారూ, మిమ్ములను డిబేట్‌కి ఎలౌ చేస్తాను. మీరు మాట్లాడండి, మాట్లాడిన తరువాత గవర్నమెంట్ రిప్లయ్ వస్తుంది, Now nothing more than that. సభలో చర్చించడానికి అవకాశం ఇస్తాను, గవర్నమెంట్ రిప్లయ్ వస్తుంది. మీకు మాట్లాడే అవకాశం వస్తుంది. సభలో వుంటారు చర్చించడానికి. We will allow debate. ఆ డిబేట్‌లో మీరు పాల్గొనండి.

డా.జి. విజయరామారావు : అనేక మార్లు ఈ సభలో జరిగిన చర్చలకు అర్థం వుండాలి. జరిగిన చర్చలు హామీకి నోచుకోవాలి. చర్చల ద్వారా అమలు జరగాలి. అమలుకు నోచుకోకపోతే వాటి సారాంశము ఏమిటి?

MR. SPEAKER : I am only trying to advise you that if you want to discuss the issue, you please give me a notice, I will examine and allow you to discuss.

డా.జి. విజయరామారావు : స్పీకర్ సర్, చర్చల ద్వారా అమలుకు నోచుకోకపోతే ఏమిటి? ఈ రోజు రంగారెడ్డి జిల్లాలో కండక్టర్స్ ఎంపిక జరుగుతుంది.

MR. SPEAKER : Please. మీరు నాకు నోటీసు ఇవ్వండి. I will allow you. ఇప్పుడు మీకు చర్చ అవసరం లేకపోతే ఇక్కడ అల్లరెందుకు మరి? మీరు వెళ్లి గవర్నమెంట్‌కు రిప్రజెంట్ చేయండి. ఈ సభలో జరిగేది ఏమిటి? సభలో మాట్లాడడానికి, చర్చించడానికి స్కోప్ వుంటుంది గాని, మీకు చర్చ అవసరం లేదని అనుకుంటే మీరు వెళ్లి గవర్నమెంట్‌కు రిప్రజెంట్ చేయండి. వెళ్లి కూర్చొని మీరు మాట్లాడండి. This is the lost opportunity for you. మీరు చర్చించడానికి అవకాశం ఇస్తాను. ఆ అవకాశం వచ్చిన తరువాత you can take up. మీరు చర్చించి, మాట్లాడే సమయంలో మీ అభ్యంతరాలు గాని, మీ అభిప్రాయాలు గాని తెలపండి గాని చర్చ అవసరం లేదు అంటే హౌస్ ఎలా నడుస్తుంది? You kindly understand me. ఒకసారి కాదు, నాలుగుసార్లు మాట్లాడండి.

డా.జి. విజయరామారావు : ఈ సభలో చర్చ జరగలేదా సార్? ఎన్ని సార్లు చర్చిస్తారు? ఎన్నిసార్లు చర్చలకు పెడతారు? అమలుకు నోచుకోకపోతే ఎట్లా?

MR. SPEAKER : I request you to please listen to me. నేను చెప్పిందే చెబుతున్నాను తప్ప మీరు అర్థం చేసుకోవడం లేదు. మీరు అవకాశాన్ని వాడండి. ఉపయోగించుకోండి మీరు. మీరు

చెప్పదలచుకుంది సభలో జరుగుతుంది ఏమిటి చర్చ కాదూ? చర్చల ద్వారా మీ అభిప్రాయాలు, ఇవన్నీ చెప్పాలి. మీరు అర్థం చేసుకోండి. అవకాశాన్ని మీరు ఉపయోగించుకోండి. మీరు చెప్పదలచుకుంది చర్చల ద్వారా మీ అభిప్రాయాలను చెప్పండి. You can participate in the debate. మీరు చర్చలో పార్టిసిపేట్ కండి అని చెబుతున్నాను. Vijayarama Rao garu, already you have lost 40 minutes. ఈ విధంగా రోజూ ఒక ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ పైన సమయం కోల్పోతే ...

( అంతరాయం )

You are loosing your opportunity. ఈ రోజు మీదే ఎజెండా వుంది, మీ 304నే లిస్ట్ చేశాను. Narsimha Reddy garu, please go back your seat. ఈ విధంగా రోజుకొక గంటసేపు పట్టుబడుతూ వుంటే ... ...

( అంతరాయం )

ఉ.9.10.

The House will not run like this. Please go back to your seats. I request the Hon'ble Members to kindly go back to their seats. దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లండి. I will find a way out. Please go back to your seats. చర్చ అవసరం లేదు, మీకు స్పెసిఫిక్‌గా కొన్ని ఆప్షన్స్ వున్నాయంటే సంబంధింత మంత్రి గారితో మాట్లాడండి. Vijayarama Rao garu, there are 2 options available. ఇమ్మీడియట్‌గా మీకు చర్చ కావాలంటే ఎలా చేస్తాను. రెండవదేమిటంటే చర్చ అవసరం లేదు, మాకు స్పెసిఫిక్‌గా ఒకటి, రెండు ఇస్యూలు వున్నాయని అంటే సంబంధిత మంత్రిగారిని పిలిపించి, వారితో మీరు మాట్లాడండి. ఇప్పుడు నేను ఏమి చెప్పాను. The matter is very clear. These are two options. Let us not waste further time. Either you speak to the concerned Minister or if you want to raise the matter in the House, you give me notice. I can facilitate both the options, ఈ రెండు ఆప్షన్స్‌ను మీ ముందు వుంచాను. నేను మీకు అప్పీలు చేశాను. ఈ విధంగా అల్లరి చేస్తూ పోతే ఏమీ కాదు. Let us get back to the Agenda.

(Interruptions from Sri T.Harish Rao )

I will help you either by way of debate or by arranging meeting with the concerned Minister. Beyond this, we cannot do anything. I have made it very clear. Kindly make use of this opportunity.

( Interruptions )

డా.జి. విజయరామారావు : గతంలో ఎన్నిమార్లు చర్చకు పెట్టుకున్నాము. ముఖ్యమంత్రి గారు, రోశయ్య గారు, సత్యనారాయణ గారు అనేక మంది మంత్రులు ఈ శాసనసభలో 610 జీవోను అమలుచేస్తామని హామీలు ఇచ్చిందానికి ఈ సభ సాక్ష్యం కాదా సార్?

( అంతరాయం )

శ్రీ టి. హరీష్‌రావు : మాకు ఒక్కటే ఆప్షన్ సార్, We want implementation of G.O.Ms. 610.

శ్రీ నాయని నర్సింహారెడ్డి(ముషీరాబాద్) : ప్రభుత్వరంగ సంస్థలలో 610 జీవోను అమలుచెయ్యాలి.

MR. SPEAKER : I am appealing to the Members, we will continue with the Agenda.

( Interruptions )

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, 610 జీవో ఇంప్లిమెంటేషన్ విషయంలో ఈ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి వుంది. దీనికి ఏ విధమైన కార్యక్రమాలు కావాలో అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. హౌస్ కమిటీ పర్యవేక్షణ జరిపించవలసిన అవసరముందని హౌస్ కమిటీ అపాయింట్‌మెంట్ జరిగింది. హౌస్ కమిటీ బాగా సీరియస్‌గా పర్యవేక్షణ చేస్తుంది. Almost they are sitting very frequently. అన్ని రకాలుగా పర్యవేక్షణ చేస్తూ they are monitoring very closely. అదే విధంగా ఆఫీసర్స్‌కు సంబంధించిన కమిటీ కూడా క్లోజ్‌గా మానిటర్ చేస్తుంది. క్యాబినెట్ సబ్-కమిటీ కూడా క్లోజ్‌గా మానిటరింగ్ చేస్తుంది. In fact, we went to the extent of stopping even the salaries of NGOs who have not declared their nativity as per G.O.Ms.No. 610. అన్ని రకాలుగా చేస్తున్నాము. ఇందులో ఏ మాత్రం తేడా ఏ ఒక్క చోటా వుండదు. ఇప్పటికీ మనకు తెలిసిన ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారంగా 610 violations 40 వేలు, 50 వేలు, 60 వేలని ఇంతకు ముందు కొంతమంది సభ్యులు అన్నారు. ఇందులో పదవ భాగం కూడా వున్నట్లు లేవు. It is very seriously looked into and action is being taken.

( Interruptions)

వుండండి. మొన్న ఇటువంటి పరిస్థితే ఇక్కడ వస్తే I think recruitment to the post of Additional Public Prosecutorకి సంబంధించి ఒక రోజు ఇష్యూ వచ్చింది. ఆ ఇష్యూ వచ్చిన రోజున తీరా ఎంక్వయిరీ చేస్తే అది గెజిటెడ్ ఆఫీసర్స్, దానికి 610 జీవో వర్తించదని చెప్పి అన్నారు. ఆ రోజు కుడా అసెంబ్లీ సమయం ఇదే విధంగా వృథా అయింది. మరొక రోజు కూడా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌కి సంబందించి జూనియర్ ఇంజనీర్స్ అనుకుంటాను. జూనియర్ ఇంజనీర్స్ అపాయింట్‌మెంట్ విషయంలో 610 జీవో ఇంప్లిమెంట్ కావడం లేదని అంటే ఆ రోజు కుడా హౌస్ ఎడ్జర్న్ అయింది. హౌస్ ఎడ్జర్న్ అయిన తరువాత టిఆర్‌యస్., పార్టీకి చెందిన గౌరవ సభ్యులు నా దగ్గరకు వచ్చారు. నేను వారి విషయం మాట్లాడినప్పుడు వారు ఆ విషయం చెప్పడం జరిగింది. ఇది సార్ట్‌అవుట్ అయ్యేంత వరకూ, ఇష్యూ నా దగ్గర గాని, చీఫ్ సెక్రటరీ దగ్గర గాని అపాయింట్‌మెంట్స్‌ను ఆపమని చెప్పడం జరిగింది. ఈ లోపల హౌస్ కూడా ఎడ్జర్న్ అయింది. నేను వారికి దయచేసి మనవి చేసేది ఏమిటంటే Government is very serious to implement G.O.Ms.610 in letter and spirit. Even Government Corporationలు కూడా ఎక్కడెక్కడ as per statute implement కావలసిన అవసరం లేదో, అటువంటి చోట కూడా వీలున్నంత వరకూ ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాం.

( తెలంగాణా రాష్ట్ర సమితి శాసనసభ్యుల నుండి అంతరాయం )

వుండండి, వుండండి సార్. నేను Presidential Odeŕను మార్చలేను, 610 జీవోను మార్చలేను. But still, జనరల్‌గా అధ్యక్షా, ఎవరికైనా కూడా ఆయా ప్రాంతాలకు సంబందించి, ఆయా జిల్లాలకు సంబంధించిన వాళ్లు, ఆ జిల్లాలలో ఉద్యోగస్తులుగా వస్తే బాగుంటుందని అందరూ అనుకుంటారు. దానిలో ఏ మాత్రం తేడా వుండదు. ఎవరో ఒక జిల్లా నుండి ఇంకొక జిల్లాకు ఉద్యోగరీత్యా వచ్చినా కూడా he will not feel homely. కాబట్టి ఇందులో ఏ మాత్రం తేడా వుండదు. Letter and spiritతో ఇంప్లిమెంట్ చేయడమే కాకుండా ఒకవేళ 610 జీవో పరిధి దాటి కూడా ఎక్కడెక్కడయితే ఇంప్లిమెంట్ చేయగలుగుతామో అన్నీ కూడా చేసే విషయంలో ఈ గవర్నమెంట్‌కు పూర్తి చిత్తశుద్ధి వుంది. అందులో ఇష్యూ లేనిచోట ఇష్యూ క్రియేట్ చేసుకోవడం ఎందుకు? ఈ రోజు గవర్నమెంట్ ఉద్యోగాలు అన్నీ కలిపి most of the employment is coming in private

organizations. ఇందులో గవర్నమెంట్‌కు ఏ విధమైన ఇబ్బంది లేదు. As per statute, as per rule తప్పనిసరిగా పోదాము. ఇంకా రూల్స్‌ను అధిగమించి కూడా ఎవరెవరికైతే ఇంకా ఎక్కువగా లోకల్ ఏరియాలలో రావడానికి అవకాశం వుంటే కూడా అటువంటి కార్యక్రమాలు చేయడానికి మాకు ఏ విధమైన అభ్యంతరమూ వుండదు. I request the Members to cooperate.

MR.SPEAKER: That's enough now. If you feel there is any deviation, there is Minister who is monitoring the issue you can have meeting with him and sort it out. The matter is very clear. Hon'ble Chief Minister has stated that it will be implemented in letter and spirit. Please leave it here.

(Interruptions)

డా. జి. విజయరామారావు ః రంగారెడ్డి జిల్లాలో డ్రైవర్ల, కండక్టర్స్ నియామకం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ పైన ఇంతకంటే ఎక్కువ చేసేది కుడా ఏమీ వుండదు. వినండి విజయరామారావు గారూ, మీ దగ్గర స్పెసిఫిక్ ఇన్‌స్టాన్‌సెస్ వుంటే, ఈ హౌస్‌లో చర్చ జరగాలంటే మీరు నాకు నోటీసు ఇవ్వండి. Now that's enough. No more on this Please sit down.

( Interruptions)

డా.జి. విజయరామారావు ః అధ్యక్షా, అక్కడ ఆరు సూత్రాల పథకానికి అనుకూలంగా ఎంపిక జరగడం లేదు. ఒకసారి మైకు ఇవ్వండి.

ఉ.9.20

MR.SPEAKER: Now there will be no further discussion on this matter. You wanted the Hon'ble Chief Minister to react to it. He stated that it will be implemented in letter and spirit. దీనిలో ఇంకా డీవియేషన్స్ ఉన్నాయని మీరనుకుంటే there is a House Committee handling it. There is a Minister who is handling it. If you want discussion, you can give me notice I will allow the discussion. But, if you want to stall the House, I am sorry it will not be permitted further.

డా.జి.విజయరామారావుః అధ్యక్షా, 610 జీవో పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలియజేయాలి. 610 జీవోకు విరుద్ధంగా నియామకాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి సభలో...............

MR.SPEAKER: Vijaya Rama Rao garu, why don't you just listen to what the Chair has to say. ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. He said that it will be implemented. మీరు దానిలో డిఫర్ అయితే you point out to the Minister as to where you are deviating or if you want discussion I will allow discussion. సంబంధిత మంత్రిగారితో మీరు సమావేశమయ్యేందుకు ఏర్పాట్లు చేపిస్తున్నారు. Minister garu, you have a meeting with them.

( తెరాస సభ్యులు డా. జి.విజయరామారావు నుంచి అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, ఈ సమస్యపైన ఒకసారి కాదు చాలా సార్లు సమావేశాల్లో చర్చ జరుగుతూ ఉన్నది. చర్చ జరుగుతున్నప్పటికీ ఫైనల్‌గా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దీనికి ఒక రూపం తీసుకొచ్చి జీవోను అమలు చేసే దిశలో కార్యక్రమాలు మొదలైనవి. It is not an ordinary thing. Kindly hear me. కొంచెం ఓపిక పట్టండి.

MR.SPEAKER: Minister garu, what you will do is you have a meeting..........

SRI D.SRINIVAS: Listen Sir,,,,,,,,,,,,,, they have to appreciate what the Government is also doing వారు బురద జల్లడమే తప్ప ప్రభుత్వం ఈ పని చేస్తున్నందుకు చాలా సంతోషించాలి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత శాసనసభ పక్ష నాయకులందరితో సభా సంఘం వేయడం జరిగింది. మంత్రుల సంఘం పర్యవేక్షిస్తున్నది. ఎవరూ కనీవినీ ఎరుగని రీతిలో కార్యక్రమాలు చేస్తున్నాం. గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టుల ప్రకారం ఉద్యోగుల డేటా సేకరిస్తున్నాం. ఇప్పటివరకు 75 శాతం డేటా కలెక్ట్ చేశాం. ఇంకొక వారంలో మొత్తం సమాచారం వస్తుంది. జూన్ నెల లోపల ఇంప్లిమెంట్ చేస్తామని చెబుతున్నారు. The Chief Minister was too generous to go beyond the Presidential Order. గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టు మాత్రమే కాకుండా ఎక్కడ అవకాశముంటే అక్కడ చేస్తామని ముఖ్యమంత్రిగారు కూడా చెబుతున్నారు. If there is any deviation let them represent to the group of Ministers, let them have discussion with the Committee Legislators. దీనికంతటికీ ఒక పద్ధతి ఉంటుంది గానీ రోజూ ఈ పరిస్థితి ఏమిటి?

శ్రీ నాయని నర్సింహారెడ్డిః అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి చెందిన మంత్రిగా ఉండి ఆయన ఏమి చేశారు?

MR.SPEAKER: Narasimha Reddy garu, leave it here now.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, దయచేసి తెలంగాణా గురించి మా కమిట్‌మెంట్‌ను వేరెవరూ నిర్ణయించవలసిన పని లేదు.

(తెరాస సభ్యులు శ్రీ నాయని నర్సింహారెడ్డి నుంచి అంతరాయం)

MR.SPEAKER: Narasimha Reddy garu, please sit down

శ్రీ డి.శ్రీనివాస్ః నర్సింహారెడ్డిగారూ, మీ సర్టిఫికెట్ మాకు అక్కరలేదు. మా సర్వైవల్ తెలంగాణా ఇష్యూతో లేదు. మాకు ఒక విధానం, పద్ధతి ఉంది. మా పార్టీకి ఒక పాలసీ ఉంది. తెలంగాణాపై మా కమిట్‌మెంట్ ప్రజలకు తెలుసు. We are there to protect the interest of Telangana people.

(తెరాస సభ్యులు శ్రీ నాయని నర్సింహారెడ్డి నుంచి అంతరాయం)

ఉండవయ్యా, what are you taking?

MR.SPEAKER: We will go on to the Question Hour. Only Question Hour please.

శ్రీ నాయని నర్సింహారెడ్డిః అధ్యక్షా, ఇది ఏదో ఒకటి తేలాలి.

MR.SPEAKER: Vijayarama Rao garu, If you are serious on the matter, this is not the way. I have made it very clear. You can sort out by having a meeting with the group of Ministers or సభలో చర్చ జరగాలి, ఈ రెండూ తప్పితే వేరొకటి లేదు.

(తెరాస శాసనసభ్యులు శ్రీ నాయని నర్సింహారెడ్డి, విజయరామారావు వెల్‌లోకి వచ్చారు)

మిస్టర్ స్పీకర్ః నర్సింహారెడ్డి గారూ, మీరు వినాలి. వాయిదా తీర్మానం తిరస్కరించిన తరువాత once it is disallowed it can not be taken up again. ఆ తరువాత మీకు వేరే నిబంధనకింద అనుమతిస్తాను. మీరు ముఖ్యమంత్రిగారితో మాట్లాడించమన్నారు. The Chief Minister has made it very clear. తరువాత మంత్రిగారు కూడా క్లియర్ చేశారు. If you want me to convert this into a debate you give me a notice I will permit but not more than this.

డా.జి.విజయరామారావుః అధ్యక్షా, ఆర్టీసీలో నియామకాలు జరుగుతున్నాయి.

MR.SPEAKER: I am appealing to the Hon'ble Members once again, please go back to your seats.

The House is adjourned to meet after half an hour.

(The House then adjourned at 9.26 for half an hour)

(విరామనంతరం, సభ ఉదయం 10.07 గం.లకు తిరిగి సమావేశమయింది. అధ్యక్షస్థానంలో గౌ.సభాపతి ఉన్నారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)
## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -2)

MR. SPEAKER: All the LAQs and the SNQs except the questions requested for postponement are deemed to have been answered. All the Papers are deemed to have been laid and placed on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

46th Annual Report and Accounts of the A.P.State Warehousing Corpn., for 2003-04:

"A copy of the 46th Annual Report and Accounts of the Andhra Pradesh State Warehousing
Corporation for th e year 2003-04 as required under Section 31 (11) of Warehousing Corporations Act, 1962."

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

Decisions of the Business Advisory Committee meeting held on 13th March, 2007:

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its
meeting held on 13th March, 2007."

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : సి.ఎం.గారిని ఒక మాట చెప్పమనండి.

## సభా కార్యక్రమము

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు కూడా నేను చెప్పాను. 610 జి.ఓ.ను letter and spirit లో ఇంప్లిమెంట్ చేయడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. In fact, the Government is very keen in doing it. అయితే గవర్నమెంట్ కార్పొరేషన్లో కూడా 610 జి.ఓ.ను ఇంప్లిమెంట్ చేయాలని ఆ

జి.ఓ.లో మెన్షన్ లేకపోయినప్పటికీ, in spirit చేయాలనే ఉద్దేశ్యం ఉంది. They are talking specifically about the employment. ఆర్టీసిలో ఇప్పుడు దాదాపు 11 వేల మంది కండక్టర్లు, డ్రైవర్లను కంట్రాక్టు పద్ధతిలో రిక్రూట్ చేస్తున్నారు. Sir, let me make this very categorically clear. ఈ 11 వేల మందిని across the State ఎంప్లాయ్ చేయబోతున్నారు కంట్రాక్టు పద్ధతిలో. This is just for about four to five months. నాలుగైదు నెలలు కోసం అనుకుంటా. At the most, it may get extended upto six months. కేవలం సమ్మర్ అంటే పీక్ సీజన్‌ను మీట్ కావడానికి చేస్తున్నారు. నేను మంత్రిగారికి ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. Even yesterday, we also discussed this issue. .వీలైనంత వరకు ఏ జిల్లాకు సంబంధించిన డ్రైవర్లను, కండక్టర్లను ఆ జిల్లాలోనే పెట్టే కార్యక్రమం చేపట్టమని నిన్న కూడా నేను చెప్పడం జరిగింది. ఇప్పుడు కూడా మంత్రిగారికి చెప్పాను. లోకల్‌గా దొరక్కపోతే Before filling from other districts దయచేసి మా దృష్టికి తీసుకుని రమ్మనమని చెప్పాను. So, the first phase will be filling up of those drivers and conductors on purely contract basis just for about five to six months. At the most only from the local districts చేయమని చెప్పాము. లోకల్ జిల్లాలో ఎక్కడైనా దొరక్కపోతే before doing it or before filling up with any one hailing from other districts kindly bring it to our notice అని డిపార్టుమెంట్ వాళ్లను ఆదేశించడం జరిగింది. కాబట్టి ఏ విధమైన ఇబ్బంది పడవలసిన పని లేదు. టి.ఆర్.ఎస్.సభ్యులు కాని, ఏ ఇతర సభ్యులు కాని ఈ విషయంలో ఏ కొంచెం కూడా ఇబ్బంది పడవద్దు.
ఉ.10.10

We are totally for implementation of G.O. No.610 in letter and spirit.

MR.SPEAKER: Now we will take up Zero Hour. Atchen Naidu Garu..

(Interruptions from Dr. G Vijaya Rama Rao )

In Zero Hour you can take it up Vijaya Rama Rao Garu.

All two minutes in Zero Hour and we will close it.

## జీరో అవర్

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, ఈ నెల 5వ తారీఖున పశ్చిమ గోదావరి జిల్లా, దెందులూరు సమీపంలో ముఖ్యమంత్రిగారి బావమరిది అక్రమంగా భూముల్ని స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనతో ........

MR.SPEAKER: Now you are coming out in Zero Hour. Already ల్యాండ్స్ విషయమై మీరు రిక్వెస్టు చేశారు. On the land when you wanted to speak I said I will permit you-- అనే మాట కూడా చెప్పాను. I will allow you a discussion అని చెప్పాను. అచ్చన్నాయుడుగారూ, you are a senior member.

(శ్రీ కె.అచ్చన్నాయుడు నుండి అంతరాయం)

మీరు వినండి. ఒక నిమిషం కూర్చోండి. You are aware that if you want to allege against any person who is able to defend himself in the House also there is a limitation. మీరు వినండి. I am only trying to make it very clear.

(శ్రీ డి. నరేంద్ర కుమార్ నుండి అంతరాయం)

మీరు కూర్చోండి. I want to make it very clear. నిన్న, మొన్న కూడా చెప్పాను. Zero Hour has got its own limitations. దయచేసి వాటిని మీ దృష్టిలో ఉంచుకోండి. If you want to make any allegations you can, but with a proper notice. I am only trying to make it very clear.

శ్రీ కె అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈనెల 5వ తారీఖున దెందులూరు సమీపంలో ఆర్య వైశ్య కులానికి చెందిన సత్యకృష్ణ అనే వ్యక్తి నుండి 23 ఎకరాల భూమిని దౌర్జన్యంగా తీసుకుంటే, ఆయన వ్యతిరేకించాడు. వ్యతిరేకిస్తే, ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఆ వ్యక్తి ఎవరికీ కనిపించకుండాపోయాడు. నిన్న నిడదవోలు పోలీసుస్టేషన్‌లో ప్రత్యక్షమయ్యాడు. సత్యకృష్ణ బ్రదర్ మా అన్నయ్య కనిపించడం లేదంటూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసి 15 రోజులు అయింది. నిన్నటి వరకు పోలీసులు పట్టించుకోలేదు. నాలుగైదు పర్యాయాలు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా జిల్లా ఎస్పీని కలిసి ఫలానా వ్యక్తి కనిపించడం లేదంటూ కంప్లయింటు ఇచ్చారు. పోలీసులు కూడా మేము వెతుకుతున్నాము, కనిపించడం లేదనే చెప్పారు. కాని నిన్న నిడదవోలు పోలీసు స్టేషన్‌లో ఆ సత్యకృష్ణ ప్రత్యక్షమయ్యాడు. ఇందులో పోలీసుల పాత్ర ఎక్కువుగా ఉంది. నేను ఈ ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఆనాటి నుండి ఆ వ్యక్తి ఇటువంటి రౌడీల బారిన పడకుండా తప్పించుకుంటూ తిరుగుతున్నాడు. ఆ విధంగా బాధలు పడుతున్న వ్యక్తి ఈరోజు పోలీసు స్టేషన్‌లో ప్రత్యక్షమయ్యాడు. కాని పోలీసులు సాక్ష్యాలను కూడా తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులు అంతా అతనికి ఏమవుతుందోనని భయాందోళనలతో ఉన్నారు. అతని ప్రాణాలకు రక్షణ లేదని భయపడుతున్నారు. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, సత్యకృష్ణ, అతని సోదరుడు మురళీ ప్రాణాలకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. వెంటనే కేసు పెట్టి బాధ్యుల్ని అరెస్టు చేయాలి. సత్యకృష్ణ కుటుంబానికి ఏదైనా జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది. కాబట్టి వెంటనే వారికి రక్షణ కల్పించాలి, బాధ్యుల్ని శిక్షించాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, తప్పకుండా నోట్ చేసుకుంటాను. మరొక్కసారి మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాను. వాళ్లు బయటా రాజకీయాలు చేస్తున్నారు, ఇక్కడా, అసెంబ్లీని కూడా రాజకీయాలకు వాడుకోవడానికి అవకాశం ఇవ్వవద్దని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎ.గోవింద నాయక్(ఖానాపూర్) : స్పీకర్ సార్, మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి నా ప్రజలు పడుతున్న అపారమైన కష్టాన్ని తీసుకుని వస్తున్నాను.

సరస్వతీ కెనాల్ ద్వారా, సదర్‌మట్ కెనాల్ ద్వారా, కడెం ప్రాజక్టు ద్వారా పారేనీటిని ఉపయోగించి నూటికి నూరు పాళ్లు నా నియోజకవర్గంలోని మండలాలన్నింటిలో ప్యాడీ వేస్తారు. అవన్నీ చాలా ఖరీదైన భూములు. అటువంటి భూముల్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే, 225 కి.మీ.ల దూరంలో ఉన్న అటు ఆదిలాబాద్‌కు కాని, 125 కి.మీ.ల దూరంలో ఉన్న మంచిర్యాలకు కాని, 100 కి.మీ. దూరంలో ఉన్న నిర్మల్‌కు

గాని పోయి రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంటుంది. దీనివల్ల కడెం, ఖానాపూర్, మామిడ, చెన్నారం ప్రజలు అపారమైన ఇబ్బందులు పడుతున్నారు. నిన్న కూడా దీని గురించి క్వశ్చన్ వేశాను. కాని దురదృష్టవశాత్తు అది చర్చకు రాలేదు. కాబట్టి మరో సారి మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను-- ఖానాపూర్‌లో ఒక సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును తెరవాలని. తప్పకుండా ఈ విషయమై ప్రభుత్వం స్పందించి, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గోవింద్ నాయక్‌గారు నిన్న కూడా నాతో మాట్లాడారు. వారి సమస్యను చాలా తొందరగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా మనవి చేసే అంశం ఏమిటంటే, నేత కార్మికులకు సంబంధించి, విద్యుత్ ఛార్జీల్లో 1986 నుండి సబ్సిడీ వచ్చేది. అటువంటి సబ్సిడీని ఒకేసారి నిలిపివేశారు. దీని కోసమని చెప్పేసి, ప్రత్యేకంగా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చొరవ తీసుకోవలసిన అవసరం ఉంది. నల్గొండ జిల్లాలో భువనగిరి, పోచంపల్లి, చౌటుప్పల్ నారాయణపూర్‌లతోపాటు, రాష్ట్రంలోని ఇతర అనేక చోట్ల వీవర్స్‌కు సంబంధించి విద్యుత్ ఛార్జీల్లో 1986 నుండి రాయితీ ఇచ్చేవారు. మరి ఏమయిందో ఏమో తెలియదు, ఏ రకమైన ఆదేశాలు లేవు కాని, విద్యుత్ శాఖాధికారులు సబ్సిడీ తీసివేస్తూ, అప్పటి నుండి బకాయిలు చెల్లించమని బిల్లులు పంపించారు. మేము అనేది ఏమిటంటే, వ్యవసాయ రంగం తర్వాత, ఎక్కువుగా ఆత్మహత్యలు జరుగుతున్న రంగం ఏదైనా ఉందంటే, అది చేనేత రంగమే. ఉన్న నాలుకకు మందు వేస్తే, కొండ నాలుక ఊడిపోయినట్లుగా, ఒకవైపు రంగులు, రసాయనాల ధరలు పెరిగి, మరోవైపు తయారైన వస్త్రాలు అమ్ముడుపోకుండా చస్తూ ఉంటే, ఎప్పుడో 1986 నుండి ఇస్తున్న రాయితీని తీసివేయడం ఏమిటి అధ్యక్షా? నేను ఒకటికి పదిసార్లు చెప్పాను. చేనేత వృత్తులకు సంబంధించి బాగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. అధికారులు కావాలని చేస్తున్నారా? అసలు ఈ ప్రభుత్వం స్పృహలో ఉందా? ఈ విషయం గురించి నేను ముఖ్యమంత్రిగారికి మెమోరాండం కూడా ఇచ్చాను. దానిని దయచేసి వెంటనే పరిశీలన చేసి, వాళ్లకు ఇస్తున్న సబ్సిడీని యధావిధిగా ఇవ్వండి. ఆ విధంగా ఇవ్వకపోతే, తప్పకుండా ఆత్మహత్యలు జరిగే ప్రమాదం ఉంది. విద్యుత్ అధికారులు డిస్‌కనెక్టు చేస్తున్నారు.

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నేను నోటు చేసుకున్నాను. మొన్న నేను నల్గొండ జిల్లాకు వెళ్లినపుడు కూడా నా దగ్గరకు వచ్చి చాలా మంది రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. వాటన్నింటిని తప్పకుండా ఎగ్జామిన్ చేయించమని నెను మా అధికారులకు నేను చెప్పడం జరిగింది. వారి దగ్గర నుండి రిపోర్టు రాగానే వాళ్లకు న్యాయం చేసే దానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం పులుసువంత ప్రాజక్టుకు సంబంధించినది. ముఖ్యమంత్రిగారు రాజీవ్ పల్లెబాట సందర్భంగా 31 అక్టోబరు, 2004వ తేదీన ఖమ్మం జిల్లాను పర్యటించారు. ఆ సందర్భంగా బూర్గంపహాడ్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో పులుసువంత ప్రాజక్టుకు సంబంధించి గౌ.ముఖ్యమంత్రిగారు హామి ఇచ్చారు.

ఉ.10.20

ఈ పులుసువంత ప్రాజెక్ట్ ఇక్కడ బూర్గంపహాడ్, ఇల్లందు, ములుగు ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న పెద్ద ప్రాజెక్ట్. దీని క్రింద దాదాపు 6 గిరిజన గ్రామ పంచాయితీలు, 24 గిరిజన గ్రామాలు, దాదాపు 5 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి, దీని విషయంలో ముఖ్యమంత్రిగారు ఆదేశించిన సందర్భంలో సంబంధిత ఇంజనీర్స్ సర్వే పూర్తి చేసి నివేదిక ప్రభుత్వానికి పంపించి 10 నెలలు అయింది. ఇప్పటివరకు నిధులు కేటాయించలేదు. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి గత బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. సంబంధిత శాఖామంత్రిగారు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ రోజు ఏజెన్సీ ప్రాంతంలో ఈ ప్రాజెక్ట్ క్రింద పొలాలన్నీ గిరిజనులు, పేద రైతులకు సంబంధించినవి. వీరంతా కూడా వ్యవసాయాధారంగానే పంటలు పండించి బ్రతుకుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి హామీ ఇచ్చారు. వెంటనే నిధులు కేటాయించి ఈ ప్రాజెక్ట్ పనులు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. రాజీవ్ పల్లెబాటలో ఇచ్చిన ప్రతీ హామీ కలెక్టర్‌గారి నివేదికకు పంపించారు. ప్రతీ హామీని ఇంప్లిమెంట్ చెయడం జరుగుతుంది.

جناب محمد مقتداء خان۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ میرے حلقہ کاروان میں ایک دواخانہ گورنمنٹ قلعہ گولکنڈہ ہے۔ وہاں پر مریضوں کو پینے کیلئے پانی کا کوئی انتظام نہیں ہے اور دیگر استعمال کیلئے بھی پانی مہیا نہیں کیا جارہا ہے۔ ایم۔پی۔فنڈ سے اس دواخانہ کیلئے ایک ایمبولینس فراہم کیا گیا۔ مریضوں کو لانے کے لئے ڈرائیور نہیں ہے' پٹرول نہیں ہے کہا جاتا ہے اور غریب مریضوں کا واپس کر دیا جاتا ہے۔ غریب لوگوں کے لئے یہ دواخانہ ہے لیکن وہاں پر کوئی سہولتیں موجود نہیں ہیں۔ دوسری بات یہ ہے کہ مریضوں کیلئے کوئی صحیح انتظام نہیں ہے۔ وہاں پر ڈاکٹرس نہیں ہیں اور مریضوں کے ساتھ اچھا سلوک نہیں کیا جارہا ہے۔ میرے حلقہ کاروان میں یہ دواخانہ ہے اسکے علاوہ شہر حیدرآباد کے دیگر گورنمنٹ ہاسپٹلوں کا بھی یہی حال ہے جیسے نامپلی گورنمنٹ ہاسپٹل' دواخانہ عثمانیہ وغیرہ سارے دواخانوں کی یہی حالت ہے۔ اِن دواخانوں میں مریضوں کے ساتھ ڈاکٹروں کا غلط برتاؤ ہورہا ہے اور وہاں پر لیڈی ڈاکٹرس نہیں ہیں۔ گورنمنٹ ہاسپٹل گولکنڈہ میں جب حاملہ عورتیں check up کیلئے آتی ہیں تو اُن حاملہ خواتین کا مرد ڈاکٹر معائنہ کرتے ہیں۔ اس لئے مسلم حاملہ خواتین اس دواخانہ کو جانا بند کر دیئے ہیں۔ اب یہ دواخانہ غریب لوگوں کیلئے نہیں رہا اور دوائیں فروخت کر دی جارہی ہیں۔ جب عورتیں معائنہ کیلئے آتی ہیں تو انہیں tests کروانے کیلئے باہر بھیجا جاتا ہے اور باہر ہی سے دوائیں منگوائی جاتی ہیں۔ وہاں پر اسکاننگ مشین نہیں ہے۔ میں آپ کے ذریعہ حکومت سے درخواست کرتا ہوں کہ سرکاری دواخانوں کی طرف توجہ دیں تاکہ مریضوں کے ساتھ انصاف ہوسکے۔ گولکنڈہ ہاسپٹل میں درگاہ میڈم کا مریضوں کے ساتھ اچھا سلوک نہیں ہے اس دواخانہ میں اچھے ڈاکٹروں کو رکھیں۔ سپرنٹنڈنٹ تقریباً ایک مہینے سے leave پر ہے۔ گورنمنٹ کو چاہیئے کہ کسی دوسرے سپرنٹنڈنٹ کی اس دواخانہ میں posting کریں اور اس دواخانہ میں فوری لیڈی ڈاکٹرس کی بھی posting کریں تاکہ غریب مریضوں کی مدد ہوسکے۔

---

శ్రీ కె. రోశయ్య: గౌరవ సభ్యులు మెన్షన్ చేసిన ఆసుపత్రులు మామూలుగా వైద్య విధాన పరిషత్తా లేక డైరెక్టర్ ఆఫ్ హెల్త్ క్రిందకు వస్తాయో కనుక్కొని సంబంధిత అధికారిని ప్రత్యేకంగా పరిస్థితులు స్టడీ చేసి ఈ లోపాలు సరిచేయవలసిందిగా చెబుతాను. నేను వెంటనే వారికి ఆదేశాలు అందిస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): తెలుగు అకాడమి సంస్థ ఉంది. ఆ సంస్థ 1968లో ప్రారంభమయింది. కానీ తెలుగు అకాడమి సంస్థ నష్టాల్లో ఉంది. ప్రభుత్వ పరంగా ఈసారి బడ్జట్‌లో చెప్పారు. 2006-07 ప్రణాళికేతర సిబ్బంది జీతాల కోసం సహాయ గ్రాంట్ క్రింద రు.7.18 లక్షలు ప్రతిపాదించడం జరిగింది. ఇది అతి తక్కువ ఉండడమేకాకుండా జీతాలకు సరిపోదు. సిబ్బంది జీతాలకు రు.1.40 కోట్లు కావలసి ఉంది. 2007-08 జీతాల మొత్తం రు.1.80 కోట్లకు పెరగవచ్చు. జీతాలకు కూడా సరిపోని బడ్జట్ ఇది. ఇప్పటికే ఇస్తున్న పుస్తకాలు ప్రైవేట్ వ్యక్తులకు మళ్లిస్తున్నాము. తెలుగు అకాడమి నుండి ప్రతి నెలా టెలిఫోన్ బిల్లు, కార్ బిల్లు మినిస్టర్ ఆఫీస్‌కి చేరుతున్నది. జి.ఏ.డి., తక్కువ ఇస్తున్నదా, బడ్జట్ తక్కువ ఉందా? జి.ఏ.డి బడ్జట్ పెంచుకోమనండి.ఎ తెలుగు అకాడమి నిధులు ఉన్నత విద్యాశాఖ మంత్రి కార్యాలయానికి, టి.ఏలకు ఇతర వాటికి ఎందుకు వాడుతున్నారు. నా దగ్గర సదరు బిల్సు ఉన్నాయి. 2005-06కి సంబంధించినవి ఉన్నాయి. ఈ విధంగా మంత్రిగారి కార్యాలయం నుండి తెలుగు అకాడమివి జరుగుతున్నాయి. మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లుగా ఉంది. ఈనాడు తెలుగు అకాడమీని రక్షించవలసినదిపోయి భక్షించే విధంగా ప్రభుత్వ ఆలోచన చేయడం జరుగుతోంది. తమ ద్వారా మంత్రిగారిని తెలుగు అకాడమీని రక్షించవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: వాటిని ఫార్వర్డ్ చేయండి.

( సదరు బిల్స్‌ని గౌరవ సభాపతికి పంపించడం జరిగింది )

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: గౌరవ సభ్యులు తెలుగు అకాడమి నష్టాల్లో ఉందన్నారు. కాదు, లాభాల్లో ఉంది. ప్రభుత్వం నుండి గ్రాంట్ కాకుండా, సెల్ఫ్ సఫీషియంట్ గ్రాంట్‌తో జీతాలు ఇవ్వడం జరుగుతోంది. ఆ అకాడమి నష్టాల్లో లేదు. మినిస్టర్ కార్యాలయం నుండి వాడుకున్నారని అంటున్నారు. దానికి సంబంధించి పూర్తిగా బోర్డ్ అప్రూవల్‌తో జరిగింది. సదరు వివరాలు గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది.

శ్రీ కె. సత్యనారాయణ (తాడేపల్లిగూడెం): అధ్యక్షా, మెట్ట ప్రాంతాల్లో అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫార్మర్స్ దొంగిలింపబడుతున్నాయి. ఏ విధమైన రక్షణ లేకుండా పోతోంది. గత 9 సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో కరెంటు ఎప్పుడు వస్తుందో, తెలియని పరిస్థితిలో రైతులు ఉండేవారు. వారి పొలాల్లో వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్స్ కోసం పొలాల్లో కాపలా ఉండేవారు. కాపలా ఉండేవారు కాబట్టి ట్రాన్స్‌ఫార్మర్ దొంగలింపబడేవి కావు. ఇప్పుడు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్ టైమ్ ఫిక్స్ చేయడం వల్ల రైతులకు ఏ ఇబ్బంది లేకుండా కరెంటు సరఫరా చేయడం వల్ల రైతులు పొలాల్లో పడుకునే అలవాటు పోయింది. అక్కడుండే ట్రాన్స్‌ఫార్మర్స్ దొంగలకు అనువుగా ఉంది దొంగలపాలవుతున్నాయి. కరెంటు లేని సమయంలో ట్రాన్స్‌ఫారాలలోని కాపర్, మిగతావి తెఫ్ట్‌కు గురవుతోంది. వాటి రీప్లేస్‌మెంట్‌కు ఇబ్బంది అవుతోంది. రైతులు ఇబ్బంది పడుతున్నారు. కండక్టర్ వైర్లను కట్ చేసి 11 కె.వి వైర్ కట్ చేసి పట్టుకుపోవడం, ఇతరత్రా

దుర్వినియోగం జరుగుతోంది. దీనిని కంట్రోల్ చేయడానికిగాను సంబంధిత మంత్రిగారు డిపార్ట్‌మెంట్ స్థాయిలో టెక్నికల్‌గా సొల్యూషన్‌ను ఆలచించకపోతే ఇది చాలా తీవ్రమైన సమస్యగా మారుతుంది. వ్యవస్థ నిర్వీర్యమయ్యే పరిస్థితి ఉంది. దీని మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ అలీ షబ్బీర్ మహమ్మద్ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. కొన్ని చోట్ల దొంగతనాలు అయినాయన్న మాట వాస్తవం. అప్పుడే, మా అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తక్షణం పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ చేసి ఆ విషయాలన్నీ చూస్తున్నాము. గౌరవ సభ్యులు ఒక విషయం చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2002 సంవత్సరంలో 9 గంటలూ ఇస్తూ ఉంటే, సరిగ్గా సరిగ్గా సప్లయి లేదని అన్నారు. తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసేదేమంటే, జనవరి 2003 నుండి స్పెసిఫిక్ ఆర్డర్ రిలీజ్ చేశాము. కావాలంటే ఆ కాపీ తీసుకోమనండి. 7 గంటలూ రెండు విధాలుగా సప్లయి చేయాలని ఉంది. వారి ప్రభుత్వ హయాంలో 9 గంటలు ఎప్పుడూ ఇవ్వలేదు. 2003 నుండి 7 గంటలు ఇచ్చారు. మనం 7 గంటలు ఇస్తున్నాము. క్వాలిటి కరెంటు, ఉచిత కరెంటు ఇస్తున్నామని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

**ఉ.10.30**

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు) : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారికి విన్నవించేది, విజయవాడ – హైదరాబాదు రూట్లో చిన్న యాక్సిడెంటు జరిగితే గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోయి, సుమారు 7 నుంచి 9 గంటల వరకూ ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. హైవేలో ట్రాఫిక్ పోలీసుల్ని పెట్టకపోతే, ప్రతి రోజు గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోతోంది. కాబట్టి దానిని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. ఇంకొకటి ఏమిటంటే, 4 వే రోడ్లు కావాలి. హైదరాబాదు నుంచి 40 కిలోమీటర్లు వేశారు. అలాగే విజయవాడ నుంచి 70 కిలోమీటర్లు వేశారు. మధ్యలో లేదు. అందువల్ల ప్రతి రోజు గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోతోంది. మంత్రి గారు ట్రాఫిక్ విజిలెన్సు పెట్టి, ఇమీడియెట్‌గా క్లియర్ అయ్యేలా చర్యలు చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : నోట్ చేసుకున్నాను అధ్యక్షా. ఈ మధ్య నల్గొండ ఎస్‌పి ఈ ట్రాఫిక్ ఇబ్బందుల గురించి 2 క్రేన్లు కావాలని అంటే, ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటులో ఫండ్సు నుంచి ఇవ్వడానికి ఫైలు నడుస్తోంది. సాధ్యమైనంత వరకూ వారు అడిగింది చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) -పై

## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన సెం. **XXXI** (31) - పంచాయితీరాజ్

అభ్యర్థన సెం. **XVII (17)** - పురపాలన, పట్టణాభివృద్ధి

అభ్యర్థన సెం. **XXXII (32) -** గ్రామీణాభివృద్ధి

(ప్రతిపాదించబడినవి)

SRI N RAGHUVEERA REDDY : Sir, with you permission, on behalf of the Minister for Panchayat Raj and Endowments, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.2848,59,87,000/- under Demand No.XXXI (31 **- Panchayat Raj."**

SRI KONERU RANGA RAO : Sir, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.2435,81,96,000/- under Demand No.XVII (17) - **Municipal Administration and Urban Development."**

SRI D SRINIVAS : Sir, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.1499,28,23,000/- under Demand No, XXXII (32) - **Rural Development."**

MR. SPEAKER : Demands moved.

Cut Motions Nos. 363 to 515 deemed to have been moved.

ఉ . 10 . 40

**74**వ నియమము క్రింద ప్రభుత్వము దృష్టికి తేబడిన

అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశము

**1.** " అధిక ధరలకు సంప్రదాయేతర విద్యుచ్ఛక్తిని ఇవ్వజూపుతున్న సంస్థలతో ఎం.ఓ.యు. ను కుదుర్చుకొనుట " ను గురించి

MR. SPEAKER : Now, Calling Attention to matters of urgent Public Importance will be taken up.

The first subject is related to Minister for Information and Public Relations, Energy and Coal. The Minister will first give a Statement on this.

శ్రీ పి . వెంకటరెడ్డి (మునుగోడు) :  అధ్యక్షా,  విద్యుత్ మన రాష్ట్రంలో  చాలా ప్రధానమైన  సమస్య . ఉచితవిద్యుత్ పేరుతో వినియోగం ఎక్కువ ఉన్న మాట వాస్తవం .  వినియోగానికి తగ్గట్లుగా మన రాష్ట్రంలో ఉత్పత్తిని కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది .  ఈ రోజు ముఖ్యంగా రకరకాల పద్ధతులలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నది .  రాష్ట్రప్రభుత్వం  బిడ్డింగు ద్వారా చౌకగా ఉత్పత్తి చేసేవారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది .  ఈ రోజ సంప్రదాయేతర ఇంధన వనరులన్నింటినీ మనం పరిశీలించాల్సిన అవసరం ఉంది . వాస్తవంగా రు . 3.. 50 పైసలకు  విద్యుత్ సరఫరా చేయడానికి మన రాష్ట్రంలో అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి .  ప్రభుత్వం రు 6 . 50 పైసలతో కొనుగోలు చేసే పరిస్థితి ఉంది . దీనివలన ఇంకా విద్యుత్‌శాఖకు నష్టం జరిగి, సరిగా సప్లయి కూడా చేయలేని పరిస్థితిలో వున్నారు .  వీటిని గమనించి ప్రభుత్వం చిన్న ఉత్పత్తిదారులను ప్రోత్సహించాల్సిన  అవసరం ఉంది . అట్లాగే మునిసిపల్ ఘన వ్యర్థపదార్థాలు,  పారిశ్రామిక వ్యర్థపదార్థాలు,  చిన్నతరహా హై డ్రో ప్లాంటు,  భవనాలు, సూర్యరశ్మి వీటన్నింటినీ  ప్రోత్సహించితే చౌకంగా  విద్యుత్ లభ్యం కావడానికి  అవకాశం  ఉంది .  వాళ్లు ఉత్పత్తిచేసి రు . 3 . 50 పైసలకు  ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, రాష్ట్రప్రభుత్వం రు . 6 . 50 పైసలకు ఎంవోయు ఒప్పందం చేసుకున్నట్లుగా మాకు తెలిసింది .  దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి అలాంటివారికి అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత ఉంది . ఎవరు చౌకంగా ఇస్తామని వస్తారో, వారిదగ్గర నుండి ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉండాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ పి . కేశవ్ :  స్పీకర్ సర్,  మినిస్టరుగారి స్టేట్‌మెంట్ మొత్తం  చూచాను .  మిత్రులు వారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను .  ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉంది .  నాన్ కన్వెన్షనల్ ఎనర్జీని డిస్కాం గానీ ట్రాన్స్‌కో గానీ కొనాల్సిన అవసరం ఉంది .  పక్క రాష్ట్రాలతో చూస్తే  ఆంధ్రరాష్ట్రంలో బాగా కంపెనీల డిస్క్రిమినేషన్ ఉంది .  దీనిపై  రాష్ట్రప్రభుత్వం ఒక పాలసీ డెసిషన్ తీసుకోకపోతే,  గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏదైతే  గైడ్‌లైన్స్ ఇచ్చిందో నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ  ఎంకరేజ్ చేయాలని అంటే దానికి వ్యతిరేకంగా  డిస్కాం గానీ, ట్రాన్స్‌కోగానీ  ప్రవర్తిస్తుంది .  నాన్  కన్వెన్షనల్ ఎనర్జీ ప్రాజెక్టులను కిల్‌చేసే వాధంగా  ఉంది .  ఈ పాలసీ గవర్నమెంట్ రెవ్యూ చేయాలి .  సుప్రీంకోర్టులో ఉందని కొంత ఆలోచన చేస్తున్నారు కానీ గవర్నమెంట్ కొంత ఇనీషియేట్ తీసుకుని దీనిని ఎంకరేజ్ చేయాలి .  దీనికి ఉదాహరణగా  తమిళనాడులో 5, 10 శాతం పొటెన్షియల్ ఇస్తే వాళ్లు  దానిని అధిగమించి 5000 ఎంవి జనరేట్ చేసే టార్గెట్‌కు పోతుంటే మనం 50 ఎంవి లేకపోతే 500  ఎంవిలో వున్నాము .  దీనికి ఇరుగుపొరుగు రాష్ట్రాలలో ఏముంది, దేశంలో ఏముంది, దీనికి బెస్ట్ పాలసీ ఇవ్వాల్సిన అవసరం ఉంది . నాన్ కన్వెన్షనల్ ఎనర్జీని మనం లాంగ్‌రన్‌లో అల్టిమేట్‌గా చేస్తే స్టేట్‌లో వున్న అన్ని సెక్టార్లు ఫార్మర్స్, ఇతర సెగ్మెంట్స్‌లో వున్న రైతులు బాగుపడతారు కాబట్టి ట్రాన్స్‌కో ఫ్రీ హ్యాండ్ ఇవ్వవద్దు . ఇస్తే  ఇట్లాగే జరుగుతుంది . దీనిపై గవర్నమెంట్  తగుచర్యలు తీసుకోవాలి .  మీరు అన్ని పార్టీలను ఇన్‌వాల్వ్ చేస్తారా ఎట్లా చేస్తారు,  ముఖ్యమంత్రిగారికి  అన్ని సంస్థలవారు రిప్రజెంటేషన్ ఇచ్చారు . అవన్నీ మీరు ఇనీషియేట్

చేసి బెస్ట్ పాలసీ ఇవ్వండి . లాంగ్ రన్‌లో పవర్‌కు చీపర్ సబ్‌స్టిట్యూట్‌గా ఉంటుంది కాబట్టి ఆ దిశగా అడుగు వేయాలని కోరుతున్నాను . దానిపై స్పష్టత ఇవ్వాలి .

మహ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, ప్రస్తుతం మన దగ్గర జనరేషన్ టోటల్‌గా బయో మాస్‌గానీ, కో జనరేషన్, స్మోక్ సాలిడ్ బేస్, ఇండస్ట్రీ బేస్ , స్మాల్ హైడ్రో, విండ్ అన్నీ కలిపి 627 ఎంవి ఉంది . ఇవన్నీ పిపిఎస్ గతంలో చేశామో, రేటు సమస్యపై హైకోర్టు, సుప్రీంకోర్టు మధ్యలో ఉంది . హైకోర్టు ఆదేశాల మేరకు పాత పిపి ఐ మరియు ఎపిఆర్‌సి ఇచ్చిన పిపి ఐ మధ్యలో మీరు 50 శాతం తీసుకోమని చెప్పినదానిని తీసుకుంటున్నాము . మైయిన్ కేసు సుప్రీంకోర్టులో ఉంది . కోర్టులో ఉన్నప్పటికీ కూడా ఎపిఆర్‌సి నాన్ కన్వెన్షనల్‌ను భారతప్రభుత్వం ఎంకరేజ్ చేయాలని అంటున్నారు . రాష్ట్రప్రభుత్వం కూడా ఉత్పత్తి అయినంతవరకు కూడా మేము కొనాలని నిర్ణయం తీసుకున్నాము . వారికి కూడా చెప్పి మీటింగ్ ఏర్పాటుచేస్తే 20 ఎంవి మనదగ్గర ఎక్కువ ఉందని అంటున్నారు . అదనంగా కావాలంటే దానికి సి గ్రేడ్ కోల్ కావాలని అంటున్నారు . సింగరేణి కాలరీస్ ఆ సి గ్రేడ్ కోల్ లేదని తెలియజేశారు . గవర్నమెంట్ పాలసీ కూడా నాన్ కన్వెన్షనల్ ఎంకరేజ్ చేయాలని ఉంది . తప్పకుండా గౌరవసభ్యులు చెప్పింది ఎగ్జామిన్ చేసి వాళ్లను ఏ పరిస్థితిలో ఎంతవరకు ఎక్కడ తీసుకోవాలనే దానిపై గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వారితో ఇప్పటివరకు రెండుసార్లు మీటింగ్ పెట్టారు . డిపార్ట్‌మెంట్ దృక్పథం, ఇక్కడ ఉన్నవాళ్ల సమస్యలు ఇతర రాష్ట్రాలలో, గౌరవసభ్యులు చెప్పినట్లు తమిళనాడులో చాలా ఎక్కువ రేటు ఇచ్చి విండ్‌పవర్ కొంటున్నారు . అది కూడా దృష్టిలో ఉంది . దీనిని ఎగ్జామిన్‌చేసి , ఆల్‌రడీ దీనిపై నిర్ణయం తీసుకున్నాము, మన రాష్ట్రంలో దీనిని ఎంకరేజ్ చేస్తామని హామీ ఇస్తున్నాను .

MR. SPEAKER : Now we will go on to second 74.

## 2. '' గిరిజనులకు వారి భూములను వారికి తిరిగి అప్పగించడం, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను ఇవ్వడంతో సహా గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యల''ను గురించి

శ్రీ డిఎస్ రెడ్యానాయక్ : అధ్యక్షా, కలపయేతర అటవీ ఉత్పత్తికి సంబంధించి 26 వస్తువుల వర్తకంపై గిరిజన సహకార సంస్థకు గుత్తాధిపత్యం వుంది . ప్రస్తుత సేకరణ ధరలు 2006-07కు కిలో ఒక్కింటికీ ఈ క్రిందివిధంగా వున్నాయి .

| | రు . |
|---|---|
| గమ్‌కారయ గ్రేడ్ -1 | 140 .00 |
| గమ్ కారయ గ్రేడ్-2, | 100. 00 |
| గమ్ కారయ గ్రేడ్ -3, | 75 .00 |
| గమ్ కొండగోగు గ్రేడ్ 1, | 120.00 |
| గమ్ కొండగోగు గ్రేడ్ 2, | 80.00 |
| గమ్ కొండగోగు గ్రేడ్-3, | 60.00 |
| గమ్ దికమలి | 12.00 |

| | |
|---|---|
| మైనం | 100.00 |
| తేనె | 80.00 |
| పిక్కవున్న చింతపండు | 8.00 |
| నక్సవోమిక | 16.00 |
| క్లీనింగ్ నట్స్ | 9.00 |
| గమ్ ఓలిబనుమ్ గ్రేడ్-1 | 40.00 |
| గమ్ ఓలిబనుమ్ గ్రేడ్-2 | 30.00 |
| మార్కింగ్ నట్స్ | 5.00 |
| మారేడుగడ్డలు | 40.00 |
| మొహోవా సీడ్స్ | 1.00 |
| పుంగమ్ సీడ్స్ | 10.00 |
| మొహోవా ఫ్లవర్ | 6.00 |
| కరక్కాయలు | 3.00 |
| గమ్ తిరుమన్ గ్రేడ్ 1 | 80.00 |
| గమ్ తిరుమన్ గ్రేడ్ 2 | 60.00 |
| గమ్ తిరుమన్ గ్రేడ్ 3 | 50.00 |
| ఆర్ ఎస్ రూట్స్ | 60.00 |
| నరమామిడి బార్క్ | 20.00 |
| కొండచీపుర్లు (సంఖ్య ) | 8.00 నుండి 16.00 |
| అడివి చీపుర్లు (నాణ్యత ) | 12.00 |
| షికాకాయ్ | 10.00 |
| డ్రై ఆమ్లా | 17.00 |
| పిక్కలేని చింతపండు | 15.00 |
| అడ్డా లీఫ్ | 3.50 |
| గ్రీన్ ఆమ్లా | 3.00 |
| వేప విత్తనం | 2.25 |

ఇంచుమించు ఈ వస్తువులకు గిరిజన సహకార సంస్థ చెల్లించిన రేట్లు దేశంలోనే వివిధ గిరిజన అభివృద్ధి సంస్థలకంటే అత్యధికంగా వున్నాయి . ఈ విధంగా మన రాష్ట్రంలోనే గిరిజనులు ఉత్తమమైన అవకాశ రేట్లను పొందుతున్నారు .

<u>**గిరిజనులకు భూముల పునరుద్ధరణ :**</u>

ఆయా సమయాలలో సవరించిన విధంగా 1959, ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాల భూమి బదిలీ క్రమబద్ధీకరణ (ఏపిఎస్ఏఎల్‌టిఆర్ ) నిబంధనలను అమలుపరచడం ద్వారా షెడ్యూలు ప్రాంతాలలో భూములు షెడ్యూలు తెగల స్వాధీనంలో మాత్రమే వుండేలా చూడడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టి చర్యలను తీసుకొంది .

భూమి బదిలీ క్రమబద్ధీకరణ (ఎస్‌టిఆర్ ) నిబంధనల ప్రకారం వీలునామా ద్వారా పరిష్కరింపబడినవి మినహా గిరిజనేతరుల పేరిట అన్ని భూమి లావాదేవీలు నిషేధింపబడినాయి . ఎస్‌డిసి/నిర్ణీత అధికారికి తనకు తానుగా కూడా కేసులు చేపట్టే అధికారాన్ని ఇవ్వడమయింది . నిబంధనలను అమలుపర్చడానికి ఒక ప్రత్యేక అమలు యంత్రాంగం ఉంది .

గిరిజనులకు సులభంగా న్యాయం చేయడానికి ఎల్‌టిఆర్ చట్ట శాసనం క్రింద అప్పిలేట్ అధికారాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులకు ప్రదానం చేయడమయింది .
ఉ.10.50

1959, ఎపిఎస్ఎఎల్‌టిఆర్ అమలు ( ఆయా సమయాలలో సవరించబడిన విధంగా ) ప్రారంభం అయినప్పటి నుంచి ఉల్లంఘనలను ఎస్‌డిసి (టిడబ్ల్యు) న్యాయస్థానాల దృష్టికి తీసుకొని వచ్చినపుడు, షెడ్యూలు ప్రాంతాలలో 3,27,538 ఎకరాల భూమికి వర్తింపు చేస్తూ 73,489 కేసులను నమోదు చేయడమయింది. వీటిలో 3,20,829 ఎకరాల భూమికి వర్తింపు చేస్తూ 71,882 కేసులను కోర్టులు పరిష్కరించాయి. 29,770 కేసులలో 31-1-2007 తేదీ ఆఖరు నాటికి 1,19,148 ఎకరాల భూమిని గిరిజనులకు గిరిజనేతరుల నుండి తిరిగి అప్పగించడమయింది. 1,38,500 ఎకరాల భూమికి వర్తింపు చేస్తూ ఇప్పటి వరకూ 34,411 కేసులను షెడ్యూలు తెగలకు సానుకూలంగా నిర్ణయించడమయింది.

ఐటిడిఎలలో పారా లీగల్స్‌ను నియామకం చేయడం ద్వారా '' గిరి న్యాయం '' పథకం క్రింద ఎల్‌టిఆర్ కేసులలో గిరిజనుల కోసం అవసరమైన న్యాయ సలహాను, మార్గదర్శకత్వాన్ని సమకూర్చడమైంది. అన్ని భూములను భౌతికంగా తనిఖీ చేయడానికి, గ్రామ సంస్థలు, మండల సమాఖ్యలు ప్రమేయంతో జాబితాలను తయారు చేయడానికి గ్రామ స్థాయిలో కమ్యూనిటీ రిసోర్సు పర్సన్లను నియామకం చేయడమయింది. స్థానిక న్యాయ కళాశాలల నుండి తీసుకుంటూ, జిల్లా స్థాయి న్యాయ సమన్వయాధికారులను నియామకం చేసే పని ప్రాసెస్‌లో వుంది.

సంబంధిత ఎస్‌డిసి కార్యాలయంలో భూమి రికార్డులను భద్రపరచడం ద్వారా అట్టి రికార్డులకు పారదర్శకత్వాన్ని, ప్రవేశ సౌలభ్యాన్ని నిర్వహించడమవుతున్నది. ఎల్‌టిఆర్‌పై అవసరమయిన సమాచార బ్రోచర్లు, కరపత్రాలతో ఎల్‌టిఆర్ అవగాహన శిబిరాలను నిర్వహించడమయింది. ఇటీవల పరిరక్షణ నిబంధనపై షెడ్యూల్డు ప్రాంతాలలోని గిరిజన సర్పంచ్‌లకు ధరలను నిర్ణయించే వర్క్‌షాపును నిర్వహించడమయింది.

ఆ విధంగా 2007 జనవరి ఆఖరు నాటికి గిరిజన భూమి కేటాయింపు, భూములను తిరిగి అప్పగించడంకు సంబంధించిన కేసులను కనుగొనుటలో పురోగతి వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | | | |
|---|---|---|---|
| 1. | కనుగొన్న కేసుల సంఖ్య | .... | 73,489 |
| 2. | ఈ కేసులలో వర్తింపయిన ప్రాంతం | .... | 3,27,538 ఎకరాలు |
| 3. | పరిష్కారమయిన కేసుల సంఖ్య | .... | 71,882 |
| 4. | ఈ కేసులలో వర్తింపయిన ప్రాంతం | .... | 3,20,829 ఎకరాలు |

5. గిరిజనులకు సానుకూలంగా నిర్ణయించిన కేసులు .... 34,411

6. ఈ కేసులలో వర్తింపయిన ప్రాంతం .... 1,38,500 ఎకరాలు

7. గిరిజనులకు పునరుద్ధరించిన కేసులు .... 29,720

8. ఈ కేసులలో వర్తింపయిన ప్రాంతం .... 1,19,148 ఎకరాలు

శ్రీ కె.లక్ష్మణ మూర్తి (నాగూరు) : అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన వివరణలో గిరిజన సహకార సంస్థ యొక్క రేట్ల లిస్ట్‌ను ఇచ్చారు. మన జి.సి.సి. దేశంలోనే అభివృద్ధి పథంలో వుందని చెప్పడం చాలా దారుణమైన విషయం. వారు ఇచ్చిన లిస్ట్‌లో గతంలో వున్న రేట్లను మించి ఈ సంవత్సరం వున్న రేట్లను కూడా చూపించి వుంటే ఇది ఉత్తమమని అభినందించి వుండే వారం. ఈ రోజు గిరిజన సహకార సంస్థ యొక్క పరిస్థితి చాలా దయనీయంగా వుంది. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు చాలా ఆందోళన చెందుతున్న పరిస్థితి వుంది.

మొన్న ఫిబ్రవరి రెండవ తేదీనాడు గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను కల్పించాలని జి.సి.సి. కార్యాలయాల వద్ద ధర్నా చేసిన పరిస్థితి వుంది. అదే విధంగా ఫిబ్రవరి 28 నాడురాష్ట్ర వ్యాప్తంగా ఏజన్సీ ప్రాంతాలలో బంద్ చేసిన విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్న కాక మొన్న మార్చ్ 12 నాడు ఐ.టి.డి.ఎ.ల ముట్టడిలో ఇది కూడా ఒక అంశంగా చేర్చడం జరిగింది. ఈ రేట్లను చూస్తే, గతంలో వున్న రేట్లను యధాతథంగా వుంచడం జరిగిందని తెలుస్తోంది. ఇప్పుడు పెరిగిన రేట్లకు అనుగుణంగా పెంచవలసింది పోయి, గతంలో వుండే రేట్లను వుంచి, అదే అభివృద్ధి అని చెబితే, అది ఏ విధంగా సరియైనదో ఆలోచించవలసిన అవసరం వుంది.

గిరిజన సహకార సంస్థ 32 రకాలైన అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సి వుండగా, మంత్రి గారు ఇచ్చిన లిస్ట్‌లో 25 ఉత్పత్తులు మాత్రమే వున్నాయి. మిగతా ఉత్పత్తులు డిలీట్ అయిపోయాయి. ఉత్తరాంధ్ర ప్రాంతాలైన విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోనూ, తూర్పుగోదావరి జిల్లాలోనూ లభ్యమయ్యే ప్రధానమైన అటవీ ఉత్పత్తి చింతపండు. ఈ చింతపండు సంవత్సరానికి ఒకటేసారి పండుతుంది. ఆ చింతపండు ద్వారా గిరిజనులు ఆర్థిక సహాయాన్ని, ఆర్థిక వెసులుబాటును పొందడం జరుగుతుంది. అటువంటి చింతపండుకు గిరిజన సహకార సంస్థ గత సంవత్సరం ఇచ్చిన రేటు రు.12/- కాగా, ఈ సంవత్సరం ఇచ్చిన రేటు కేవలం 6/-గా ప్రకటించడం జరిగింది. అయితే గిరిజనుల పోరాటం ద్వారా మరొక రు.2/- పెంచి ఈ సంవత్సరం 8/-గా చేయడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రు.4/- తగ్గించి ఇవ్వడం చాలా అభివృద్ధని మంత్రి గారు వర్ణించి చెప్పడం చాలా దారుణమైన విషయం.

ఈ రోజు మార్కెట్‌లో కిలో చింతపండు రు.60/- వుండగా, మొన్ననే ఈ శాసన సభలో సివిల్ సప్లయ్‌స్ ద్వారా గిరిజన సహకార సంస్థ ద్వారా రు.30/-లకు అమ్ముతున్నామని చెబుతున్నారు. మరి గిరిజన సహకార సంస్థ వారు గిరిజనుల నుంచి కిలో చింతపండు రు.8/- లకే కొనుగోలు చేస్తున్నారు. మరి ఇదెక్కడి న్యాయమని నేను ప్రశ్నిస్తున్నాను. గిరిజన సహకార సంస్థ వారికి ప్రభుత్వం ఒక్క పైసా కూడా మద్దతు ధర క్రింద ఇవ్వకపోవడం వల్ల వారు గిరిజనులకు గిట్టుబాటు ధరను ఇవ్వలేకపోతున్నామని చెబుతున్నారు. ఆ విషయాన్ని మొన్న మేము ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. అధికారులతో చర్చించి, గిట్టుబాటు ధర ఇప్పించే ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది.

మేము కనీసం చింతపండు ధర కిలోకు రు.15/– అయినా వుండాలని డిమాండ్ చేస్తే, ఒక్క పైసాను కూడా పెంచకుండా, యధాతథంగా రు.8/– లను వుంచడం జరిగింది. గిరిజన ఉత్పత్తులకు ఇప్పుడు ఇస్తున్న గిట్టుబాటు ధరలను పెంచాలనీ, గిరిజన సహకార సంస్థకు ప్రభుత్వం అదనంగా నిధులను ఇచ్చి ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గిరిజన సహకార సంస్థను మార్కెటింగ్ సొసైటీగా మార్చిన తరువాత వ్యాపార స్వభావం వచ్చింది. సహకారం పోయి, గిరిజనుల శ్రమను దోపిడీ చేసే సంస్థగా మారిపోయింది. ఈ రోజు గిరిజన సహకార సంస్థ చిల్లర వర్తకులతో కూడా పోటీ పడలేని పరిస్థితికి వచ్చిందంటే అందుకు కారణం గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలైతే, ఈ ప్రభుత్వం కూడా వాటిని కొనసాగించడం. ఇది చాలా దుర్మార్గం.

ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఆలోచించి ఈ రేట్లను సమీక్షించి, గతంలో వున్న రేట్ల కంటే ఎక్కువ రేట్లను ఇవ్వాలని, చింతపండు ప్రొక్యూర్‌మెంట్ రేటును కనీసం రు.15/– గా చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా గిరిజన భూముల ఆక్రమణ గురించి చెబుతూ, ఇందులో 1959 వ సంవత్సరపు చట్టం గురించి ప్రస్తావించారు. 1959 ఎవిఎల్‌టిఆర్ యాక్ట్‌ను సవరణ చేస్తూ 1/70 చట్టం వచ్చింది. ఆ చట్టం యొక్క ప్రస్తావన లేదు. దానిని పట్టించుకోవడం లేదా, ఆ చట్టం నేపథ్యంలో గిరిజనుల యొక్క భూ వివాదాల గురించి ప్రభుత్వం దృష్టికి రాలేదా ? ఎందుకు దీని గురించి మెన్షన్ చేయలేదని అడుగుతున్నాను. 1/70 యాక్ట్ వచ్చిన తరువాత కూడా చాలా భూములు అన్యాక్రాంతమవుతున్నాయని పేర్కొంటూ, గిర్‌గ్లానీ, డివిఎల్‌ఎన్ మూర్తి గారు సర్వే చేసిన తరువాత ఏజన్సీ ప్రాంతాలలో 40 శాతం భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, సుమారు రు.6000 కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయని రిపోర్టు ఇచ్చిన పరిస్థితి వుంది.

ఆ భూములను గిరిజనులకు అప్పజెప్పే విషయంలో ప్రభుత్వం శ్రద్ధ చూపించడం లేదు. అదే విధంగా 1/70 యాక్ట్ అమలులో వున్న ప్రాంతాలలో గిరిజనుల భూములను గిరిజనేతరులు లాక్కునే ప్రయత్నం చేసిన చోట్ల వారి మీద ఎన్ని కేసులను పెట్టారు ? పశ్చిమ గోదావరి జిల్లాలో బుట్టాయగూడెం, రంగారెడ్డి గూడెం ప్రాంతాలలో గిరిజనులు తమ భూములను కోల్పోయి ఆందోళన చేస్తూ వుంటే, వారి మీద కేసులను బనాయించిన పరిస్థితి వుంది. ఆ కేసులను మంత్రి గారు తమ వివరణలో పొందుపరచకపోవడం చాలా శోచనీయం. ఈ రోజు వరకూ గిరిజనుల మీద ఎన్ని కేసులు వున్నాయి, ఎన్ని సెటిల్ చేసారనే వివరాలను చెప్పకపోవడం కూడా చాలా అన్యాయం.

కనీసం ఇప్పటికైనా గిర్‌గ్లానీ,డివిఎల్‌ఎన్ మూర్తి గారి కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం అన్యాక్రాంతమైన భూములను గిరిజనులకు ఎప్పుడు ఇస్తారో చెప్పవలసిన అవసరం వుంది. ఈ రెండు అంశాలతోపాటు ఇంకా చాలా అంశాలను, సమస్యలను గురించి మేము కోట్ చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో అనేక సమస్యలు వున్నాయి. ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధికి 6.6 శాతం చొప్పున నిధులను కేటాయించవలసిన అవసరం వుంది. ఆ విధంగా కేటాయిస్తే, ఏజన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం వుంది. కాని ఏజన్సీ ప్రాంతాలలో 5 శాతానికి మించి ఎక్కడా కేటాయింపులు జరగడం లేదు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జలయజ్ఞం కార్యక్రమంలో నిర్మించబడుతున్న ప్రాజక్టులలో 6.6 శాతం చొప్పున లెక్కించినట్లయితే, ఏజన్సీ ప్రాంతానికి సుమారు రు.3,000 కోట్లు చెందాలి. నీటి పారుదల ప్రాజక్టుల వల్ల ఎక్కువగా గిరిజనులు

నిర్వాసితులవుతున్నారు. పోలవరం ప్రాజక్ట్‌లో కాని ఝంఝావతి ప్రాజక్ట్‌లో కాని, గిరిజనులు ఎక్కువగా నిర్వాసితులు అవుతున్న పరిస్థితి వుంది. ప్రాజక్టుల నిర్మాణంలో చూపే శ్రద్ధ, నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో ప్రభుత్వం ఎక్కువగా చూపించడం లేదు. ఇటీవలి కాలంలో గిరిజన మంత్రిత్వ శాఖకు ఇచ్చిన రిపోర్టును చూసినట్లయితే నిర్వాసితులకు ఇచ్చే ఆర్.ఆర్. ప్యాకేజ్ చాలా అసమగ్రంగా వుంది. అందుకని మేము పోలవరం ప్రాజక్ట్‌ను ఆమోదించడం లేదని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఉ. 1100

అదే విధంగా గ్రామసభలు పెట్టి పునరావాస ప్యాకేజ్‌ని అమలుచేయవలసిన అవసరం వుంది. ఆ విధంగా చేయకపోవడం వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈయస్‌పి నిధులలో భాగంగా ఈ డిపార్ట్‌మెంట్‌కు 6.6 శాతం నిధులను కేటాయించాలి. ఆ నిధులు అందే విధంగా చూడవలసిన అవసరం వుంది. ఐటిడిఎలు కేవలం ఉచిత సలహా కేంద్రాల లాగా మారాయి నిధులు లేక. తమకు ఫలానా సమస్యలు వున్నాయని, పరిష్కరించండని కోరినా నిధులు లేవని, ఏమీ చేయలేమని అధికారులు చెబుతున్నారు. అందువల్ల ఐటిడిఎలకు అధిక నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. సమస్యలను గవర్నింగ్ బాడీ ద్వారా చర్చించి పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్: అధ్యక్షా, మంత్రిగారికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజనులు కేవలం అటవీ ఉత్పత్తుల మీద బ్రతుకుతున్న విషయం వాస్తవం కాదా? ప్రభుత్వం ఒక్క గం కరాయ కు మాత్రం కిలో రేటు రు. 140 అని చెప్పారు. గత 50 సంవత్సరాల్లో ప్రభుత్వాలు గం కరాయ చెట్లు నాటి గిరిజనులు ఆ ఫలసాయం పొందడానికి ఏమయినా ప్రయత్నం చేశారా? ఒక్క విప్ప చెట్టయినా నాటారా? ఒక్క చింత చెట్టయినా నాటారా? కేవలం అటవీ ఉత్పత్తులపై బ్రతికే గిరిజనుల కోసం ఏ ప్రయత్నం చేయకుండా వుంటే వారు ఎలా బ్రతుకుతారు? ఈ అటవీ ఉత్పత్తులతోబాటు బీడీ లీఫ్ కూడా అతి ముఖ్యమైనది. బీడీ లీవ్స్ ద్వారా గిరిజనులు లబ్ధి పొందే అవకాశం కల్పిస్తారా? గిరిజనేతరులు బలవంతంగా గిరిజనుల భూములను ఆక్రమించుకొని, కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని చాలా యిబ్బందులు పెడుతున్నారు. దానికొరకు యల్‌టిఆర్, యాక్ట్ 1/70 పటిష్టంగా అమలుచేసి గిరిజనుల భూములను గిరిజనులకే అప్పగించడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి? కొమరం భీముని శిలా శాసనం, 1980 కంటే ముందు నుండి ఈ భూములను కాస్తు చేస్తున్న వారి పేరు మీద పట్టాలు యిస్తామని శిలా శాసనం వ్రాశారు. ఈ భూముల విషయంలో ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఇది చాలా బాధాకరమైన విషయం . ఏజన్సీ గ్రామాలలోని గిరిజనులను అందరినీ తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్‌లో కూర్చో పెట్టి వారిపై క్రిమినల్ కేసులు పెడుతున్నారు. రెండు రోజులకు, పది రోజులకు ఈకేసులకు హాజరు కావడం కొరకు వారు కాలినడకన వెళ్లి ఎన్నో యిబ్బందులు పడుతున్నారు. ఈయొక్క గిరిజనులను రక్షించడానికి, వారిపై మోపబడిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు లక్ష్మణమూర్తి గారు, గోవిందనాయక్ గారు మాట్లాడుతూ చాలా విషయాలు ప్రస్థావించారు. ముఖ్యంగా జిసిసి 25 రకాల ఫారెస్ట్ ప్రొడ్యూస్‌ను గిరిజనుల నుండి సేకరిస్తున్న విషయం, జిసిసి వాటికి సంబంధించి యిస్తున్న రేట్లు స్టేట్‌మెంట్ ద్వారా తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా గత సంవత్సరం ఏజన్సీ ప్రాంతాలలో చింతపండు సరిగా పండకపోవడం వల్ల, క్రాప్ ఫెయిల్ కావడం వల్ల దిగుబడి తక్కువ వచ్చింది. గతసంవత్సరం జీసిసి సేకరించిన గింజలతో కూడిన చింతపండు 40 వేల

క్వింటాల్స్. గత సంవత్సరం మార్కెట్‌లో కూడా రేటు ఎక్కువ వుండడం, పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్,ఒరిస్సాలలో కూడా పంట ఫెయిల్ కావడం వల్ల అంతకుముందున్న రేటు రు. 10 నుండి రు. 11 కి పెంచి యివ్వడం జరిగిందనేది గౌరవసభ్యులకు తెలుసు. 2003-04 లో చింతపండు సేకరణ ధర కిలోకి రు. 4 మాత్రమే వుండేది. 2004-05 సంవత్సరంలో రు. 10, 2005-06 సంవత్సరంలో రు.. 11 యివ్వడం జరిగింది. 2005-06, 2006-07 సంవత్సరంలో క్రాప్ ఫెయిల్ కావడం వల్ల చింతపండును ఎక్కువ రేటు పెట్టి కొన్న విషయం వాస్తవం . సాధారణంగా జిసిసి కొన్న తరువాత నిల్వ చేయడానికి గోడౌన్స్ లేనందున , పెట్టుబడి ఎక్కువగా అవసరమైనందున నోటిఫికేషన్ యిచ్చి, టెండర్ విధానం ద్వారా అమ్మడం జరుగుతుంది. గత సంవత్సరం రు. 11 కి కొంటే మార్కెట్ ధర వెంటనే రు. 14 .41, రెండవసారి రు. 16.50 వరకు వుంది. ఈ సంవత్సరం క్రాప్ బాగా వుంది. బ్రహ్మాండమైన దిగుబడి వచ్చింది. విజయనగరం, పార్వతీపురం డివిజన్‌లో మార్చ్ 10 వ తేదీ నాటికి 22 వేల క్వింటాల్స్ సేకరించడం జరిగింది. ఈ విధంగా పాడేరు, భద్రాచలం, రంపచోడవరం , మిగతా ప్రాంతాలన్నింటిని కలుపుతే ఈ సంవత్సరం పంట 60 వేల క్వింటాల్స్‌వరకు వస్తుందని అంచనా. అంతే కాకుండా ఒక వస్తువు ధర డిమాండ్, సప్లయ్‌ల పైన ఆధారపడి వుంటుందనేది అందరికీ తెలుసు. పంట ఎక్కువ పండుతే మార్కెట్‌లో తక్కువ ధరకు దొరుకుతుంది. ఏజన్సీ ప్రాంతాలలోని చింతపండు ధర, మన దగ్గర దొరికే చింతపండు ధర దృష్టిలో వుంచుకుంటే కుదరదు. మన పక్కనే వున్న ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలోని ధరలు కూడా దీనిమీద ప్రభావం చూపుతాయి. ట్రైబల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ , ఛత్తీస్‌ఘడ్ వారు రు. 4 చొప్పున కిలో చింతపండు కొంటున్నారు. అందుల్ల అక్కడి నుండి మన దగ్గరకు చింతపండు వచ్చే అవకాశం వుంది. ఒరిస్సాలోని ట్రైబల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌వారు రెండు నెలల నుండి కొనడం మొదలుపెట్టారు. అక్కడ కిలో రు. 6 చొప్పున కొంటున్నారు. ఇప్పటికే సేకరించిన 22 వేల క్వింటాల్స్ చింతపండును అమ్మడానికి టెండర్స్ పిలుస్తే రు. 8.73 పైసలు కోట్ అయింది. మార్కెట్‌లో చింతపండు బాగా వస్తోంది.

శ్రీ నోముల నర్సింహయ్య: మార్కెట్ రేటు ఎంత ?

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: ఒక్క రూపాయి పెంచాలన్నా మనకు వచ్చేది దృష్టిలోవుంచుకుంటే రు. 60 లక్షలు అదనంగా జిసిసి భరించవలసి వుంటుంది. అంతేకాకుండా రు. 2 కోట్ల 40 లక్షలు పెట్టుబడి కావలసివున్నది. మనం రూపాయి పెంచుతే ఛత్తీస్‌ఘడ్ మరియు ఒరిస్సా రాష్ట్రాల నుండి అక్కడ పండిన పంట, యిక్కడ రేటు ఎక్కువ కాబట్టి యిక్కడకు వచ్చే ప్రమాదం వుంది. అక్కడ దళారీలు కొన్నది మన దగ్గరకు వచ్చి జిసిసిపై భారం పడే అవకాశం వుంది. తద్వారా జిసిసి నష్టపోయే పరిస్థితి వుంది. అందువల్ల నిన్న సెక్రటరీ, కమిషనర్, యండి, జిసిసి మొదలైన అధికారులతో కూలంకషంగా ఆలోచన చేయడం జరిగింది. గిరిజనులు ఆందోళన చేస్తున్నందున ఏమయినా పెంచడానికి అవకాశం వుందేమోనన్న విషయం పరిశీలించడం జరిగింది. గత సంవత్సరం రు .11 కాగా ఈ సంవత్సరం సేకరణ ధర రు. 8 మాత్రమే వుంది. ధర అనేది డిమాండ్, సప్లయ్‌ల మీద ఆధారపడి వుంటుంది కనుక ఏమాత్రం పెంచడానికి అవకాశం లేదు. ఒక వేళ రూపాయో, అర్ధ రూపాయో పెంచితే ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాలలోని దళారులకు మేలు చేసిన వారము అవుతాము. ఈ విషయం తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌరవసభ్యులందరికీ తెలుసు ప్రభుత్వం గిరిజనుల భూములను యిప్పించడానికి చిత్తశుద్ధితో వుంది. అందుకోసమే 1959 ఎపియస్ఎయల్‌టిఆర్ నిబంధనలను అమలుపర్చడం ద్వారా షెడ్యూల్డ్ ప్రాంతాలలోని భూములు షెడ్యూల్డ్ తెగల స్వాధీనంలో మాత్రమే వుండేలా చూడడం కోసం గట్టి చర్యలు తీసుకుంది.

ఉ.11.10

ఆ యాక్టు ప్రకారం గిరిజన భూముల ఎవ్వరూ కొనరాదు, అమ్మరాదనే నిబంధను పెట్టింది. కాని గిరిజనేతరులు ఎవరైనా అమ్ముకోవచ్చనే నిబంధన అందులో లేదు. 1/70 యాక్టు 1970లో తీసుకురావడం జరిగింది. నాన్ ట్రైబల్స్ కూడా ఎవరైనా అమ్మితే, గిరిజనులకే అమ్మాలి తప్ప, మరొకరికి అమ్మడానికి వీల్లేదన్న విషయం అందరికి తెలిసిందే. రాష్ట్రంలో ఇప్పటి వరకు 73,489 కేసులు బుక్ చేస్తే , 71842 కేసులు పరిష్కారం కావడం జరిగిందని తెలియజేస్తున్నాను. మిగతా కేసులు వివిధ స్టేజస్‌లో ఉన్నాయి. కొన్ని పి.ఓ. గారి పరిధిలో, కొన్ని ప్రభుత్వం దగ్గర, మరికొన్ని హైకోర్టులో ఉన్నాయి. ఇవన్నీ సత్వరం పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇవే కాకుండా , గ్రామ లెవల్లో కూడా, అక్కడ ఉన్న మహిళా సంఘాలకు, ఇందిరమ్మ క్రాంతి పథం ద్వారా అక్కడ ఉన్న గ్రామ రిసోర్సు వారిని నియమించి, కార్యకర్తలను నియమించి అక్కడ లోకల్‌గా ఉన్న కళాశాలల పిల్లలను పంపించి, ఆ భూమిని సర్వే చేయించి, ఏ ఏ భూమి ఎవరి చేతుల్లో ఎంత ఉంది, గిరిజనుల చేతుల్లో ఎంత ఉంది, లేక నాన్ ట్రైబ్ చేతుల్లో ఎంత ఉంది, చూసి ఆవిధంగా వారిపైన కోర్టులో కేసు పెట్టడానికి కూడా, న్యాయ సలహాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వం గిరిజనుల భూములను కాపాడడానికి చిత్తశుద్ధితో ఉంది. ఆ విధంగా వారిని యాక్టివైజ్ చేయడానికి కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

టి.ఎస్.ఆర్ ఫండ్‌ని ఆరు శాతం నుండి ఆరున్నర శాతానికి పెంచాలని సభ్యులు లక్షణమూర్తి గారు కోరారు. దీని విషయంలో ముఖ్యమంత్రి గారు, పోయిన నవంబరులో ప్లానింగ్ సెక్రెటరీ, ఫైనాన్స్ సెక్రెటరీలతో సమీక్ష చేయడం జరిగింది. ఖచ్చితంగా ఎస్.సి.పి. మరియు టి.ఎస్.పి. ఫండ్స్ 2001 జనాభా ప్రకారం, ఎస్.సి. ఎస్‌టి. లకు ఖచ్చితంగా ప్రత్యేకించాలి. ఆ పద్దులో జమ చేయాలి. వారికి ఖర్చు చేసి వారి అభివృద్ధికి పాటుపడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అ విధంగా కార్యక్రమం జరుగుతుందని తెలియజేస్తున్నాను. గతంలో టి.ఎస్.పి. గానీ, ఎస్.సి.పి. గానీ చాలా తక్కువ శాతం ఖర్చైన మాట వాస్తవం. గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో ఏకీభవిస్తున్నాను. 2006-07వ సంవత్సరంలో టిఎస్.పి., ఎస్.సి.పి. పూర్తిగా వారి జనాభా ప్రాతిపదిక పర్సంటేజీ ప్రకారం, ఎస్.సి.లైతే 16.2% ఎస్.టి.లైతే 6.6%, ప్రకారం వివిధ శాఖల్లో ఖచ్చితంగా వారి అభివృద్ధికి ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. లక్షణ మూర్తి గారు గిర్‌గ్లాని రిపోర్టు గురించి చెప్పారు. ఈ రాష్ట్రంలో, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, అన్యాక్రాంతమైనవి కానీయండీ, లేకపోతే మిగులు భూములు కానీయండి, ల్యాండ్ అసైన్‌మెంట్‌కి సంబంధించిన భూములు కానీయండి, ఇవన్నీ అధ్యయనం చేసి ఏ విధంగా వాటిని పంపిణీ చేయాలి, ఎక్కడెక్కడ అన్యాక్రాంతమయ్యాయి, అదే విధంగా, ట్రైబల్ ఏరియాల్లో, నాన్ ట్రైబల్ ఏరియాల్లోగాని ఈ భూములను ఏ విధంగా పంపిణీ చేయాలని అధ్యయనం చేయడానికి, సీనియర్ మంత్రిగారైన కోనేరు రంగారావు గారి నాయకత్వంలో భూ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విషయాలన్ని గౌరవ సభ్యులకు తెలుసు. ఈ కమిటి ఏ నిర్ణయం తీసుకొందంటే, ఈ తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఏజన్సీకానీ, నాన్ ఏజన్సీ కానీ, అదే విధంగా ఆంధ్రా ప్రాంతంలో ఉన్న ఏజన్సీ, నాన్ ఏజన్సీ భూములపై అధ్యయనం చేసి, ఒక రిపోర్టు సబ్మిట్ చేయాలని గిర్‌గ్లాని గారిని నియమించడం జరిగింది. అది రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారి ఆదేశాల ప్రకారం ఇవ్వడం జరిగింది. ఆంధ్రా ప్రాంతంలోని భూములకు సంబంధించి ఎమ్.ఎల్.ఎన్. మూర్తి గారు ఒక రిపోర్టు ఇచ్చారు. గిర్‌గ్లాని గారు

కూడా ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు భూ కమిటి వారికి సబ్మిట్ చేశారు. దీనిని భూ కమిటి వారు అధ్యయనం చేసి, వారు సూచించిన సలహాలు, సూచనలను పొందుపరిచి, ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం దీనిపై అధికారులతో పూర్తిగా అధ్యయనం చేయించడం జరుగుతోంది. అదైన తరువాత క్యాబినెట్ పెట్టిన తరువాత, క్యాబినెట్ అప్రూవ్ చేసిన తరువాత, దానిపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ఎప్పుడు మాట్లాడినా, గిర్‌గ్లాని కమిటి రిపోర్టుని, ప్రభుత్వం దాచిపెడుతోందనో, అమలు చేయడం లేదనో, వాటిని బయట పెట్టడం లేదనో అనే భావన కల్పిస్తున్నారు. ఇది వాస్తవం కాదు. భూ కమిటి లో ఆ రెండు రిపోర్టుల్లో ఉన్న సలహాలు, సూచనలను, ఆ కమిటి చూసి, వారు ఇచ్చిన సలహాలను అందులో పొందుపరచి ప్రభుత్వాని సమర్పించిన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నిర్వాసితుల గురించి లక్ష్మణ మూర్తి గారు చెప్పారు. వారికి పునరావాసం కల్పించడానికి ఒక ప్రత్యేకమైన ప్యాకేజీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భారతదేశంలో ఎక్కడా లేని విధంగా స్పెషల్ ప్యాకేజీ 'పునరావాస ప్యాకేజీని' ఇవ్వడం జరిగింది. ఇది గౌరవా సభ్యుకు తెలుసు.

ఐ.టి.డి.ఎ. లకు నిధులు ఇవ్వడం లేదని లక్ష్మణ మూర్తిగారు మరో విషయం చెప్పారు. అది వాస్తవం కాదు. 2006వ సంవత్సరంలో ఐ.టిడి.ఏ.లకు ప్రత్యేకంగా, డెవలప్‌మెంట్ యాక్టివిటీల క్రింద, సుమారు రూ. 160 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇది హాస్టల్స్‌లో పిల్లలకు ఇచ్చే డైట్ ఛార్జీలు కాకుండా, పోస్టు మెట్రిక్, ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కాకుండా, కేవలం వృత్తి పరంగా ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గోవిందనాయక్ గారు మాట్లాడుతూ, విప్పపువ్వు చెట్లు ఎందుకు నాటడం లేదని చెప్పారు. ఇవి అంతరించి పోతే వారి బ్రతుకుదెరువు ఎట్లా అని అన్నారు. వారు ఏమి సేకరిస్తారు. వీటిని సేకరిస్తారా అని అడిగారు. విప్ప పువ్వు చెట్లను నాటు పెడుతున్నట్లు ఇంతకు ముందే ఫారెస్ట్ మినిస్టర్ గారుచెప్పారు. బీడీ ఆకుల గురించి చెప్పారు. గతంలో మాదిరిగా ప్రభుత్వానికి వచ్చే రాయితీలన్నీ తీసుకోకుండా, మొత్తం బి.డి. కార్మికులకే అందేట్లు ప్రభుత్వం బోనస్‌ని ప్రకటించడం జరిగిందని తెలియజేస్తున్నాను. 1/70 యాక్టుని పకడ్బందీగా అమలు చేస్తున్నాము. అందుకే చాలా కేసులు పరిష్కారమయ్యాయని కూడా తెలియజేస్తున్నాను. కాస్తు చేసుకొన్న గిరిజన రైతులకు ప్రభుత్వం పట్టా ఎందుకు ఇవ్వడం లేదని అడిగారు. ఆ విషయంలో నాకు సరైన ఐడియాలేదు. నిజంగా వారికి భూమి ఉంటే, వారు కాస్తు చేసుకొంటుంటే తప్పక పట్టా ఇవ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. పట్టాలే కాదు, పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్ కూడా ఇస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మంత్రి గారు నేను అడిగిన విషయాలకు ప్రాపర్‌గా రెస్పాండ్ కావాలని కోరుతున్నాను. 1986వ సంవత్సరంలో మన ఆంధ్ర దేశం నుండి, సుమారు 73 మండలాల నుండి 700 గ్రామాల పై చిలుకు షెడ్యూల్డ్ ఏరియాల్లో చేర్చడానికి వీలు ఉంది. షెడ్యూల్డ్ ఏరియాలుగా, ఏజన్సీలుగా గుర్తించండి, దాని వల్ల మాత్రమే గిరిజనులకు అభివృద్ధి జరుగుతుందంటే, దేశంలో అన్ని రాష్ట్రాల్లో వచ్చింది కానీ, మన రాష్ట్రంలో రాలేదు. ఇది నిజమా, కాదా.

కోనేరు రంగారావు గారి రిపోర్టుని మంత్రి వర్గం ఆమోదించాలని, ఆమోదించిన తరువాతే అది బయటకు వస్తుందని చెప్పారు. మంత్రి వర్గం ఏమైనా అమేరికాలో ఉందా, లేక బయట దేశాల్లో తరుగుతూ ఉందా. ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. ప్రతి నెలా క్యాబినెట్ సమావేశం జరుగుతోంది. మీకు మూర్తి గారి రిపోర్టు, గిర్‌గ్లాని రిపోర్టుని వారు తీసుకొన్నారు. రంగారావు గారు బయటకు చెప్పలేకపోయినా, పెద్ద మనిషి, ఒక మంత్రిగా ఉన్నారు వారు బయటకు చెప్పలేకపోయినా, వారి ఆత్మ కుమిలిపోతోంది అక్కడ.

(అంతరాయం )

సారి. వారి మనసు బాధ పడుతోంది. ఇంకా వంద సంవత్సరాలు ఉండాలి. వారి మనసు క్షోభిస్తోంది.
ఉ. 11.20

ఇప్పుడు దీనికి సంబంధించి ఇంకా ఎన్ని రోజులు పడుతుంది. మంత్రి వర్గంలో మీరు ఆమోదించడానికి మీకెన్ని రోజులు పడుతుంది? మీరింకా ఏమైనా లారీలలో ట్రాన్స్‌పోర్టు చేయాలా? ఆ రిపోర్టు వస్తుందా రాదా చెప్పండి. ఇంకొకటి, పక్కనే ఉన్నారు, నిత్యావసర వస్తువులకు రిపోర్టు ఇచ్చారు. ఇది నాది కాదు, పేజీ 4లో ఏమంటున్నారో ఒకసారి చదువుతాను. ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో చింతపండు ఉత్పత్తి తగ్గినందువల్ల చింతపండు ధర పెరిగిందని వారు ఇప్పుడే చెప్పారు. మన రికార్డు ఉంది. ఛత్తీస్‌ఘడ్, ఇతర చోట్ల చింతపండు బాగా వచ్చిందట. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న దానిని వారు కొనలేకపోతున్నారట. ఇంక కొనడం లేదు. ధర తగ్గిపోయింది అంటున్నారు. ధర రూ.15 అంటున్నారు. ఎంత బాధాకరం! నిత్యావసర ధరల మంత్రి పాపం, అక్కడ తగ్గిపోయింది అంటున్నారు. పక్కనే కూర్చున్న వారు ధర తగ్గిపోయింది, ఉత్పత్తి పెరిగింది అంటున్నారు. అంటే వారు కొన్న దగ్గర కొరివి, అమ్మేదగ్గర అడివి – ఇదెలా కరెక్టు? అందుకని, ఈ మూడు అంశాలతో బాటు నేను అడిగేది, మంత్రి గారు మీరు ఘనంగా చెబుతున్నారు, ఒకసారి మీ నివేదిక చూసుకోండి. ఏమంటే, మీరు వర్గాలకు పూర్తిగా బాధ్యత వహిస్తున్నారు. జనరల్ సీటులో గెలిచినా. కేసులు 73,489 అవునా? గిరిజనులకు అనుకూలంగా నిర్ణయించినవి 34,411 అంటున్నారా? ఇంతకంటే దగుల్బాజీ వకాల్తా ఏముంటుందండీ? నేనేమంటున్నానంటే, మీరు చెప్పిందే. సుమారు సగం కంటే తక్కువ ఉంటాయి. 3,27,538 ఎకరాల భూమి అయితే, వాళ్లకు వచ్చిన భూమి 1,38,500 ఎకరాలు మాత్రమే. అంటే ఒక వంతు మాత్రమే వచ్చింది. రెండు వంతులు రాలేదంటే, మీరు, మీ వకాల్తా ఎటువైపు వస్తున్నదో గిరిజనులకు చేస్తున్నారా? గిరిజనేతరులకు చేస్తున్నారా? దీనికి సంబంధించిన వివరాలను చెప్పమనండి. నేను అనేది, మాకేదో గిరిజనులంటేనే ప్రేమ అని కాదు. ఈ వర్గాలకు సంబంధించిన విషయాలు చెప్పమనండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : గౌరవనీయులు నర్సింహయ్య గారు 3–4 పాయింట్లు అడిగేరు. మొదట చింతపండు గురించి చెబుతాను. నేను చెప్పిందేమిటంటే, గత సంవత్సరం 2005–06లో చింతపండు పంట తక్కువ ఉంది. పంట తక్కువ ఉన్నందువల్ల రూ.11 పెంచి కొన్నాము. మార్కెట్‌లో రేటు ఎక్కువ ఉంది. గింజ ఉన్న చింతపండు మార్కెట్‌లో కూడా రూ.50, 60 అమ్మిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఏ వస్తువు రేటు అయినా డిమాండు సప్లయిలపై ఆధారపడి ఉంటుంది. చిన్నపుడు ఎకనామిక్సులో చదివాను. మా పంతులు గారు డిమాండు సప్లయిల మీద రేటు ఆధారపడి ఉంటుందని చెప్పారు. అదే విధంగా పంట తక్కువ ఉంది. కాబట్టే మార్కెట్‌లో కావలసినంత సరుకు రావడం లేదు కాబట్టి, ధర తక్కువ పలికింది. మేము ఇచ్చింది ఎక్కువ ఇచ్చాము. మేము తక్కువ ఇవ్వలేదు. కాని ఈ సంవత్సరం ఇప్పటి సంగతి చెప్పాము. జనవరి ఇవతలి సంగతి నేను చెబుతున్నాను. ఇప్పుడు పంట వస్తున్నది మార్కెట్‌లో. చింతపండు గత

సంవత్సరం ఈ రోజు మార్కెట్‌లో 15 వేల క్వింటాల్సు వస్తే, 10వ తేది మార్చి వరకూ ఒక్క పార్వతీపురం డివిజనులోనే 22,000 క్వింటాల్సు సేకరించడం జరిగింది. అదే చింతపండు అమ్మకానికి పెడితే, మేము రూ.8 కి కొంటున్నాము. రూ.8.75 కి కోట్ చేశారు కొనేవారు. నిజానికి మార్కెట్‌లో షార్టేజి ఉంటే, రేటు ఉంటుంది తప్ప రూ.10, 11, 12, 13 పెట్టేవారు కాదా? గత సంవత్సరం మార్కెట్‌లో వెంటనే పెడితే రూ.14 వరకూ కోట్ చేశారు. రూ.16.50 కూడా కోట్ చేశారు. ఈ రోజున నరసింహయ్య గారు అంటున్నారు. మూడు నాలుగు నెలల క్రితం నవంబరు, డిసెంబరు, జనవరి వరకూ చింతపండు రూ.50, 60 వరకూ అమ్మడం జరిగింది. నేను కాదు అనడం లేదు. ఆ విషయంలో విభేదించడం లేదు. ఈ రోజు మార్కెట్‌లో రూ.30 లకు దొరుకుతున్నటువంటి చింతపండు ఇంకా పోతే, రూ.25కి కూడా దొరికే అవకాశం ఉంది. ఎందుకంటే, పంట బాగా ఉంది. ఇది చింతపండు విషయం. మీరు అర్థం చేసుకోవాలి. ఈ విషయం మీకు తెలియంది కాదు.

ఏజెన్సీ ప్రాంతాలతో బాటు ఇంకా 800 గ్రామాల గురించి 1986లో కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్సు పంపించామని, దానిని గుర్తించాలని, దాని మీద చాలా సేపు చర్చ జరిగింది. వారన్నట్లు 1986లో కాదు అధ్యక్షా. 1980 వ సంవత్సరంలో అప్పుడున్నటువంటి ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి 1975-76లో ఏదైతే, టి.ఎస్.పి. గ్రామాలుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందో ఆ గ్రామాలకు 800 గ్రామాలు వీటన్నిటినీ ఏజెన్సీ గ్రామాలుగా కలపండి అని, గుర్తించండి అని అడగటం జరిగింది. వీటికి కావలసిన ఉత్తర్వులు ఇవ్వండి అని చెప్పి, కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అది 1985వ సంవత్సరం వరకూ పెండింగులో ఉంది. 1985వ సంవత్సరంలో మళ్లీ వారు రాష్ట్రాన్ని అడిగేరు. మీ వద్ద ఉన్న తాలూకాలు పోయి, మండలాలు అయ్యాయి. కాబట్టి, మళ్లీ ఒకసారి దీనిని సరి చూసుకుని పంపించండి అని చెప్పడం జరిగింది. అలా వచ్చిన తర్వాత వాటిని సరిదిద్ది 1990వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. 1990లో పంపించిన దానికి మళ్లీ వారేదో అబ్జెక్షన్ పెట్టి, మనకు పంపించడం జరిగింది. మళ్లీ 2002-03వ సంవత్సరంలో పంపించాము. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం వారు ఏమన్నారంటే, మళ్లీ ఒకసారి దీనిని సరి చూసుకుని ప్రపోజల్సు పంపించండి అని మమ్మల్ని అడగటం జరిగింది. ఈ విషయంలో ఈ ప్రభుత్వం దానిని చురుకుగా పరిశీలిస్తున్నది. సాధ్యమైనంత తొందరలో టిఎస్‌పి గ్రామాలు 800 కేంద్ర ప్రభుత్వానికి ఇప్పుడేవైతే ఉన్నాయో వాటిని ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించడానికి ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాము, ఆ విషయమై ఆలోచిస్తున్నామని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు నర్సింహయ్య గారికి నా కంటే బాగా తెలుసు. వారు లా చదివేరు.

కోనేరు రంగారావు కమిటీ విషయం. నేను కూడా అందులో ఒక సభ్యుడిని. వారు ఛైర్మన్. నేను వైస్ ఛైర్మన్. నేను పూర్తిగా కమిటీలో ఉండి, అక్కడ అధికారులతో చాలా మాట్లాడి, రిపోర్ట్సు ఇచ్చాము. ఎన్నో సూచనలు ఇచ్చాము. గిర్గ్లాని కమిషన్ రిపోర్టు, మూర్తి రిపోర్టు అన్ని కూడా అధ్యయనం చేసి, వారి సూచనలు, సలహాలు అన్నీ పొందుపరచి, అన్ని జిల్లాలూ తిరిగి అక్కడ ఉన్న వారి సలహాలు, పార్టీల నాయకుల సలహాలు తీసుకుని, ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దాని మీద తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెబుతున్నాను.

అదే విధంగా కేసుల విషయం చెప్పారు. నాన్ ట్రైబల్సు విషయంలో వాళ్ల యొక్క పక్షాన కేసులు పరిష్కారం అయ్యాయి, ఎక్కువ భూమి వారికి పోయింది అంటున్నారు. మా దృష్టికి అటువంటివి ఏమైనా వస్తే, అటువంటి వారిపై తిరిగి కేసులు పెట్టడానికి ఈ ప్రభుత్వం తయారుగా ఉంది. అటువంటివి మా దృష్టికి

వచ్చిన వాటిపై కేసులు పెడుతున్నాము. నాన్ ట్రైబల్సులకు అనుకూలమైన భూమి ఉన్న కేసుల మీద కూడా మేము తిరిగి కేసులు పెడుతున్నాము. కాబట్టి అటువంటిది ఏదైనా ఉన్నా, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఒకటే నేననేది. మాకు ఇంకా యాంపుల్ ఆపర్ట్యూనిటీ ఇచ్చారు. దీనిని చర్చకు తీసుకువచ్చారు. అందుకు నా ధన్యవాదాలు. నేను కాదు అనను. కాని సార్, నిండు సభలో అంత పచ్చి అబద్ధాలు, అసత్యాలు మాట్లాడటం మంచిదా? తప్పు కాదా? నిండు సభలో అసత్యాలు ఎందుకు మాట్లాడుతున్నారు? నేను చెబుతున్నాను, వారు అసత్యాలు మాట్లాడేరు. మంత్రి గారు చెప్పారు, రఘువీరా రెడ్డి గారు, అయ్యా, కొత్త చింతపండు మార్కెట్‌లోకి వచ్చింది. మార్కెట్‌లో అమ్ముతూనే ఉన్నారు అని. ఆ మాటలు ఉన్నాయో లేవో ఒకసారి రికార్డులు చూడండి. మార్కెట్‌లో కొత్త చింతపండు వచ్చింది. అక్కడ ఉత్పత్తి తగ్గిందని వీరు చెబుతున్నారు. ఇప్పుడు వచ్చింది గత సంవత్సరం అని వీరు చెబుతున్నారు. నేను అనేది ఎందుకంటే, ప్రభుత్వ యంత్రాంగం ఎలా వుంది? నేను తమరికి ముందే చెప్పాను. దున్నపోతు ఈనిందంటే, దొడ్లో కట్టేస్తారా సార్? గేదె ఈనుతుంది గాని, దున్నపోతు ఈనుతుందా? ఆ ఆలోచన ఉందా? చింతపండు ధర పెంచడానికి వీలుంది. ముఖ్యమంత్రి గారు దయచేసి ఆ విషయం ఆలోచిస్తే గిరిజనులకు కొంత లాభం అవుతుంది. మీరు అనేక విషయాలు చెబుతున్నారు. ఒక మంత్రి గారు చెబితే అయ్యే పని కాదు. గత సంవత్సరం రూ.12 రేటు అయినా ఇవ్వండి. నాదన్నా నాకివ్వండి, రాజన్నది ఏది అని అడుగుతున్నారు వాళ్లు. మొత్తం ఐటిడిఎలను వారు ముట్టడించారు. గత సంవత్సరం రేటు రూ.15 అయినా ఇస్తారా లేదా? ఒక మాట చెప్పమనండి. పోనీ వీటికి సంబంధించిన కేసులు ఎప్పటి వరకూ డిస్‌పోజ్ చేస్తారో చెప్పమనండి. రూ.12 రేటు ఇవ్వండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, నిండు సభలో నేను అంతా నిజమే చెప్పాను. ఒక్క సత్యదూరమైన మాట ఒక్కటి కూడా చెప్పలేదు. దయచేసి అర్థం చేసుకోవాలి. చింతపండు ధర చెప్పాను. ఇది కూడా జిసిసి ఒకవేళ గిరిజనులను దృష్టిలో పెట్టుకుని తెచ్చినా, ఛత్తీస్‌ఘడ్‌లో ఉన్న దళారీలకు, ఒరిస్సాలోని దళారీలకు మేలు చేయడమే తప్ప మరొకటి కాదు. తద్వారా జిసిసి లకు కొన్ని కోట్ల రూపాయల భారం పెరుగుతుంది తప్ప, గిరిజనులకు ఉపయోగం లేదు. దయచేసి గౌరవ సభ్యులు దీనిని అర్థం చేసుకోవాలి. గిరిజనుల పట్ల ప్రభుత్వానికి చాలా చిత్తశుద్ధి ఉంది. ప్రేమ, అభిమానం ఉంది.
ఉ.11.30

గిరిజనులంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నది, ప్రేమ ఉన్నది, అభిమానం ఉన్నది. కాని పరిస్థితిని చెబుతున్నాను. ఈ సంవత్సరం జి.సి.సి.కి ప్రభుత్వం రూ.9 కోట్లు ఇచ్చి కావలసిన మద్దతును ఇవ్వటం జరిగింది. పర్చేజెస్ విషయంలోగాని, నిత్యావసర వస్తువుల విషయంలోగాని కావలసిన ఫండ్ రూ.9 కోట్లు ప్రభుత్వం ఇవ్వటం జరిగింది. దయచేసి అర్థంచేసుకోవాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: సర్, బయట ఐ.టి.డి.ఎ.ల ముట్టడి చేసినా, ఇక్కడ ఆందోళన చేసినా చింతపండు రేటు పెంచమంటున్నారు. గత సంవత్సరం జి.సి.సి.వారు ఇంటర్‌ఫేర్ అయినప్పుడు ఇచ్చినంత ఇవ్వమన్నాము. దానికి కూడా ప్రభుత్వం వెనుకాడుతోంది. కేసుల విషయం కూడా ఆలోచించటంలేదు. భూములు కమిటి నివేదిక ఇప్పటికి బయట పెట్టటంలేదు. తమరిద్వారా అనేక విషయాలు కోరినప్పటికీ

ప్రభుత్వానికి ఏమాత్రం ఆలోచన లేకపోతే మేమేమి చేయగలం? మీరు దయతో చర్చకు అంగీకరించినా ప్రభుత్వం గిరిజనుల యెడల మొండి వైఖరితో వ్యవహరిస్తోంది. ఇది అత్యంత బాధాకరం. చింతపండు మద్దతు ధర విషయంలోగాని, భూముల రిపోర్ట్ బయటపెట్టే విషయంలోగాని మొండిగా వ్యవహరిస్తోంది. ఇది ఇందిరమ్మ రాజ్యమా? మీరు గుడ్డిగా నడుస్తున్నారు. మేము గుడ్డివారం కాదని అన్నప్పటికీ మీ నడకబట్టి మీరు గుడ్డివారో, కాదో అర్థమౌతుంది. గుడ్డి ప్రభుత్వ నడవడిని మేము సి.పి.ఐ. (ఎమ్) పార్టీ తరఫున వ్యతిరేకిస్తు వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. (ఎమ్) పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## 1. రాష్ట్రంలో పిల్లలకు గుండె ఆపరేషను చేయుట గురించి

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, ప్రజలు ఇచ్చిన అధికారాలను పవిత్రంగా భావిస్తూ మానవీయ కోణంలో సమస్యలను పరిష్కరిస్తున్న రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్‌పార్టీ ప్రారంభించిన ఒక మహత్తరమైన కార్యక్రమంపై ప్రసంగించటానికి అవకాశం కల్పించినందుకు మీకు నా ధన్యవాదాలు. ఆగస్ట్ నెల 2004 సంవత్సరం 7వ తేదీన ఈ హైదరాబాద్ మహాపట్టణంలో 1000 మంది జబ్బుపడిన చిన్నపిల్లలతో ఒక ర్యాలీ జరిగింది. గుండెజబ్బుగల ఆ పిల్లలతో ర్యాలీ జరపడంవలన వారిలో ఇద్దరు, ముగ్గురు పిల్లలు తీవ్రంగా అస్వస్థతకు లోనయ్యారు. యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్నీ ఆలోచింపచేసిన సంఘటన ఇది. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించి మానవీయ కోణంలో వీలైన ఎక్కువ మేలు చేయాలని రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి భేషజాలకుపోకుండా వెంటనే స్పందించి మొత్తం పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పటల్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. మొత్తం 954 మందికి పరీక్షలు నిర్వహించారు. వెంటనే ఈ ప్రభుత్వం 419 మంది పిల్లలను వివిధ ప్రైవేటు హాస్పటల్స్‌లో అడ్మిట్ చేయించటం జరిగింది. ఇక్కడ కొన్ని విషయాలు మాట్లాడుకోవాలి. అధికారంలో ఉన్నవారు ఎటువంటి భేషజాలకుపోకుండా ఒక సమస్య వచ్చినప్పుడు మానవీయకోణంలో ఆ విషయాన్ని పరిశీలించి దాని పరిష్కారానికై నడుంకట్టిన సందర్భాలు ఈ నవీన రాజకీయ చరిత్రలో ఎక్కడా కనపడదు. అది ఒక్క రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలోనే మనకు కనపడుతుంది.

గతంలో చాలా మూవ్‌మెంట్స్ జరిగాయి. చాలా ర్యాలీలు జరిగాయి. ఆ ర్యాలీలు, మూవ్‌మెంట్స్ అన్నింటినీ కర్కశంగా అణచివేసిన చరిత్ర ఇప్పటికీ శిలాస్థాపాలుగా హైదరాబాద్ మహా పట్టణంలో మనకు కనపడుతుంది. కంటి తుడుపు చర్యగా ఆ రోజు రెస్పాన్స్ ఉండేది. కాని ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పనిని నిజాయితీగా, నిష్కర్షగా స్వాగతించింది. ఏ అంశాన్నైతే అంత్యంత వేగంగా టేకిల్ చేయాలని అనుకున్నామో, ఏ బాధనైతే పిల్లలకు తీసివేయాలని అనుకున్నామో ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుంకట్టింది. అదే నెలలో మొత్తం అనేక జిల్లాల్లో విస్తృతస్థాయిలో ప్రచారం సాగించి పెద్దయెత్తున వైద్య శిబిరాలను ఏర్పాటుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య శిబిరాలకు వచ్చిన 7,553 మంది బాలలలో 6,308 మందికి వైద్యం అవసరం అవుతుందని చెబితే వారందరికీ వైద్యం చేయించే బాధ్యతను రాష్ట్రప్రభుత్వం తన భుజస్కంధాలపై వేసుకోవటం జరిగింది. నాకు తెలిసినంతవరకు బహుశా ఈ భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ, ఏ పార్టీ పరిపాలనలో కూడా ఇటువంటి ఒక మహత్తరమైన కార్యాన్ని, ఒక రోగాన్ని నయంచేయటానికి భుజాలపైన

ఎత్తుకున్న ఘనత రాజశేఖరరెడ్డిగారికి, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని మనం గుర్తుంచుకోవాలి. మేఖియవెల్లి ఒక మాట అంటారు. వాగ్దానాలు చేసినా, చేయకపోయినా పాలకులు మంచి పనులు చేస్తునే పోవాలని చెప్పారు. చేసిన వాగ్దానాలు నెరవేర్చటమే కాదు, ఎప్పుడైనా తక్షణ సమస్య వచ్చినప్పుడు మానవీయ కోణంలో ప్రజలవైపునుండి ఆలోచించి పాలకులు పరిష్కరించాలని నిష్కర్షగా చెప్పారు. బహుశా ఆ రాతలను వంటబట్టించుకున్న కాంగ్రెస్‌పార్టీ, దాని నాయకుడు వచ్చిన సమస్యను మానవీయ కోణంలో చూసి ప్రజలవైపునుండి ఆలోచించి పరిష్కారానికి నడుం కట్టారని చెప్పటానికి నేను ఎటువంటి జంకుపడటంలేదు. ప్రదర్శన తరువాత కూడా ఈ ఆపరేషన్ల కొనసాగింపుగా 2006వ సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో జిల్లాల్లో భారీగా వైద్య శిబిరాలను ప్రత్యేకంగా గుండెజబ్బుల పిల్లలకోసం ఏర్పాటుచేసి మరొక్కసారి రోగులను గుర్తించటం జరిగింది. ఈసారి 6,210 మంది రోగులను గుర్తించటం జరిగింది. గుర్తించటమే కాదు, రోగ నిర్ధారణ చేయటమే కాదు ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

కళ్ల ఎదురుగా నిరంతరం బాధపడుతున్న పిల్లలను చూసి చేతగాని పేద తల్లిదండ్రులు మధనపడుతుంటే వారి వేదనను తీర్చటానికి ప్రభుత్వం వివిధ ప్రైవేటు కార్పొరేట్ హాస్పటల్స్‌తో 27-08-2004 నాడు మరియు 21-09-2004 నాడు సమాలోచనలు జరిపింది. వివిధ ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్స్‌లో పరీక్షల కోసం గుండె జబ్బుతో బాధపడుతున్న పిల్లలను నగరానికి తెప్పించటం జరిగింది. ఇక్కడ ప్రధానంగా రోశయ్యగారిని చెప్పుకోవాలి. మన ఆర్థికమంత్రి చాలా పిసినారిగా కనపడతారు. 'మంచం ఎంత ఉంటే అంతవరకే నేను కాళ్లు చాపుకుని పండుకుంటాను' అని వారు చాలాసార్లు చెప్పారు. అవసరమైతే ఉదారంగా ఉండటం కూడా విత్తమంత్రికి ఉండవలసిన ఒక లక్షణంగా చెప్పబడింది. నాటి పరిస్థితులను హేతుబద్ధంగా అర్ధంచేసుకున్న ఆర్థికశాఖామాత్యులు తన కష్టాలు తాను పడి, తన బాధలు తాను పడి రూ.20 కోట్లు చిన్న పిల్లల ఆపరేషన్స్‌కు రిలీజ్ చేయటం జరిగింది. మానవీయ కోణంలో ఆలోచించిన మానవతామూర్తి రోశయ్యగారని చెప్పకతప్పదు. చాలాసార్లు పెద్దలు వివిధ మాటలు మాట్లాడుతున్నారు. సమస్యలనుండి బయటకు తీసుకురావటానికి ప్రయత్నం చేయకుండా ఆ సమస్యలగురించి తాము బాధపడుతున్నామని చెప్పటం పెద్ద సమస్య కాదు. దుఃఖానికి కారణం ఏమిటని ఒక్కసారి ఆలోచిస్తే గౌతముడు రాజ్యాన్ని వదిలిపెట్టి బయటకు వెళ్లి దానికి నివారణా మార్గం కనిపెట్టటం మనందరికి తెలుసు. కోటానుకోట్లమంది ఉన్న కార్మికవర్గం పెట్టుబడిదారి వర్గంక్రింద నలిగిపోతున్నప్పుడు లాభాలలో భాగం ఏవిధంగా వస్తుంది, రాజ్యాధికారం ఏవిధంగా వస్తుందో తెలియచెప్పిన మార్క్స్ మహనీయుని చూశాము. కోటానుకోట్లమంది దళితులు హైందవ సమాజంలో నాశనం కాబడుతుంటే ఏమాత్రం ఆర్థిక సమానతలేని ఒకే ఒక అంబేద్కర్ సామాజిక విప్లవకారుడుగా ఏవిధంగా ముందుకుపోయారో ఆ చరిత్రను కూడా మనం చూశాము. అధికారంలో ఉన్నవారు రెస్పాండ్ కావటం, దానికోసం ముందుకెళ్లటం అనే పరిస్థితిని ఇంకా ఈ దేశంలో రాజశేఖరరెడ్డి నాయకత్వంలోనే మనం చూస్తున్నాము. ఇక్కడ మూడు విషయాలను మనం స్పెసిఫిక్‌గా చెప్పుకోవాలి. మంత్రిగారు అనేక సందర్భాలలో మాట్లాడుతూ వీటిని స్ట్రెంగ్థెన్ చేయటంకోసం రాష్ట్రవ్యాప్తంగా కార్డియాక్ సెల్స్ పెట్టామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వంయొక్క చిత్తశుద్ధిని, ప్రభుత్వ ఏర్పాట్లను శ్లాఘించకుండా ఉండలేకపోతున్నాను. చాలా చూశాము, చాలా మాటలు విన్నాము. అవన్నీ ఒట్టి మాటలుగానే మిగిలిపోయిన రోజులలో, అనేక వాగ్దానాలు ఎన్నికలు అయిపోయిన తరువాత కనీసం కనపడకుండా పోయిన సందర్భంలో, చేసిన వాగ్దానాలను నెరవేర్చటమేకాకుండా సమస్యలను అధిగమిస్తూ ముందుకువచ్చి మానవతా దృక్పథంతో పరిపాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని శ్లాఘిస్తూనే కొన్ని సలహాలు కూడా చెప్పదలచుకున్నాను. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.25 కోట్లు కేటాయించిన రాష్ట్రప్రభుత్వానికి ప్రజల తరఫున ధన్యవాదాలు. ఒక మాట చెప్పాలి. ఒక మనిషి అనుకున్న మంచి లక్ష్యాలు, పెద్దపెద్ద కార్యాలను సాధించిన సంఘటనలు చాలా అరుదు. దానికి

రాజకీయ చర్యలు కలిసినప్పుడే, రాజకీయ నిర్ణయం జరిగినప్పుడే ఆ ఫలితాలు సాధించబడతాయని గడచిన చరిత్ర చెబుతోంది. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే దాదాపు 35 ప్రైవేట్ హాస్పటల్స్‌ను ఈ కార్యక్రమం కోసం ఎంపికచేస్తే చాలా హాస్పటల్స్ నామమాత్రంగానే ఆపరేషన్స్ చేసిన విషయం మనం ఇక్కడ గుర్తుంచుకోవాలి. టారిఫ్ నిమ్స్‌కంటే 20% తక్కువ ఇచ్చినప్పటికీ ఈమధ్యన జరిగిన మీటింగ్స్ లో నూటికి నూరు శాతం ఇస్తామని ఆరోగ్యశాఖామాత్యులు ఒప్పుకున్నట్లు నాకు తెలిసింది. ఇటువంటి సమయంలో రాజ్యం తన అధికారాన్ని, రాజ్యం తన దండనీతిని ప్రదర్శించాలి. ఎవరు ఏమి అనుకోకపోతే ఒక మాట చెబుతాను. కార్పొరేట్ హాస్పటల్స్ ఏవిధంగా వ్యాపారం చేస్తున్నాయో మనందరికీ తెలియంది కాదు.

(శ్రీ యు. పురుషోత్తమరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఉ.11.40

నిజానికి ఇలాంటి కేసులు రెఫర్ చేసిన వారికి పది శాతం డబ్బు చెల్లించడమనేది బహిరంగ రహస్యమే తప్ప మరేమీ కాదు. ఇది డబ్బుల సమస్య కాదు. బహుశా మరింత లాభాల కోసం ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చే ఏర్పాటని అనుకుంటున్నాను. కాబట్టి ప్రైవేట్ ఆసుపత్రులపైన అవసరమయితే స్టేట్ యొక్క పవర్‌ను ఉపయోగించి వాటిని వంచి ఆపరేషన్స్ చేయించాల్సిన అవసరముంది. డిపార్ట్‌మెంట్‌వైజ్ వరకు వస్తే ఈ మాగ్నిట్యూడ్ అన్నది కనిపించేంత చిన్నది మాత్రం కాదు. దాదాపు ప్రతి వెయ్యిమంది చిన్నపిల్లలు పడితే ఒక్కరికి పుట్టుకతో వచ్చే గుండె జబ్బులుంటాయి. ఒక వైద్యునిగా రఫ్‌గా పరిశీలించి చూసినప్పుడు 0.8 శాతం వరకు గుండె జబ్బులుండే అవకాశముంది. అంటే ఇప్పుడు పెట్టిన స్క్రీనింగ్ క్యాంపుల్లో వచ్చిన కేసులకంటే ఇంకా వేలాది కేసులు ఉండే అవకాశం ఉంది. మండల స్థాయిలో ఉన్న మెడికల్ సిస్టమ్‌ను సెన్సిటైజ్ చేసి ఈ స్క్రీనింగ్ క్యాంప్‌లు ఇంకా ఎక్కువ సంఖ్యలోపెట్టి వారిని హాస్పటల్స్‌కు పంపవలసిన అవసరం ఉన్నది. అంతేకాకుండా ఒక మహా టాస్క్‌ను ఎదుర్కోవటం కోసం రాష్ట్రస్థాయిలోఒక ప్రత్యేకమైన అధికారిని పెట్టవలసిన బాధ్యత కూడా రాష్ట్రప్రభుత్వంపై ఉంది. ఈ సందర్భంగా ఒక అన్యాయాన్ని మీ ముందుకు తీసుకురాకపోతే నాకు నేను అన్యాయం చేసుకున్న వాడిని అవుతాను. ఈ హాస్పటల్స్ అన్నీ పరిశీలించాను. బహుశా ఈ హౌస్‌లో మాట్లాడితే చాలాసార్లు ఆ ప్రాంతం, ఈ ప్రాంతం అని మాట్లాడతారు. నిజానికినిజామ్స్ కాలం నుంచి ఇప్పటికి కూడా తినడానికి తిండి కూడా లేని పేద వారు ఛార్జీలకు ఇవ్వమని లేకుంటే పిల్లలకు టిఫిన్‌కు డబ్బులు ఇవ్వమని మావద్దకు మా ప్రాంతంవారు వస్తున్నారు. ఇంత పెద్ద ఆపరేషన్లు చేయించుకోవటానికి మావద్ద ఉన్న హాస్పటల్స్‌గురించి బహుశా పెద్దలు గమనించారో లేదో నాకు తెలియదు. నెల్లూరు కూడా మా ప్రాంతందే అనుకుంటే, నెల్లూరు కూడా రాయలసీమ ప్రాంతంక్రింద వేసుకుంటే, ఇక ప్రకాశంవారు కూడా అడుగుతున్నారు. ఆ ప్రాంతాలన్నీ కలుపుకున్నప్పటికీ మావద్ద మూడు, నాలుగు హాస్పటల్స్ తప్ప ఏమీ లేవు. చివరకు లెక్కలకు మాత్రం అనంతపురం వైద్యశాల, కడప వైద్యశాల, కర్నూలు వైద్యశాల అని ఉన్నాయి. కడప, అనంతపురం వైద్యశాలలు ఏపాటివో మీకు తెలుసు, నాకు తెలుసు. కాని హైదరాబాద్ చుట్టుప్రక్కల దాదాపు 20, 24 హాస్పటల్స్, కోస్తా ఆంధ్రప్రాంతంలో 10, 15 హాస్పటల్స్ ఉన్న నేపథ్యంలో నిజానికి అవసరమైనంత దిక్కు, దివానం లేని, తినడానికి కూడా తిండిలేని మా ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికన ఒక మంచి కార్డియో థొరాసిక్ సెంటర్ నెలకొల్పాలని, దాదాపు రూ.3 కోట్లు పైచిలుకు ఖర్చుపెట్టి క్యాథ్‌ల్యాబ్స్ కూడా పెట్టి ఏర్పాటుచేసినా ఇంతవరకు అది ప్రారంభించబడలేదు. హైదరాబాద్ మరియు కోస్తా ప్రాంతాలు అభివృద్ధి చెందినట్లుగా మా ప్రాంతం అభివృద్ధి చెందలేదు. కనుక ఈ ప్రభుత్వాన్ని మేము కోరేది ఒక్కటే. ఒక వెల్ ఎక్విప్డ్, అందరికీయాక్సెసిబుల్‌గా ఉన్న ఒక కార్డియో థొరాసిక్ సెంటర్‌ను రాయలసీమ ప్రాంతంలో స్థాపించి తీరాల్సిందే అని మిమ్మల్ని కోరుకుంటూ సమస్త శాసనసభ్యులకు మరియు ప్రజానీకానికి మీద్వారా ఒక విన్నపం

చేస్తున్నాను. అదేమంటే ఒక మంచి పని చేయటానికి ఒక ముందడుగు వేసినప్పుడు ఆ కాలు కందకుండా పూలుపరచవలసిన పనిలేదు. కాని గోతులు తీసి ముళ్లు పరచి దారి మళ్లించే ప్రయత్నం మాత్రం చేయకండి. ఒక మానవీయ కోణంలో రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో నడుస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించమని, అభినందించమని మీద్వారా కోరుకుంటూ శెలవుతీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ కె. రోశయ్య: సర్, నేను సభకు సమర్పించిన నోట్‌లోనే సంపూర్ణంగా వివరాలు ఇవ్వటానికి ప్రయత్నం చేశాను. డాక్టర్ శైలజానాథ్‌గారు చాలా వివరంగా మాట్లాడారు. చాలా విషయాలు కూడా కవర్ అయ్యాయి. వారు చెప్పిన అంకెలకు, నేను సభకు సమర్పించిన అంకెలకు కూడా తేడాలేదు. 2004 సంవత్సరం ఆగస్ట్ 7న ప్రారంభమైన ఒక ర్యాలి ప్రభుత్వం దృష్టికి రావటం, తగు చర్యలు తీసుకోవటం వంటివన్నీ వివరించారు. ఇప్పటివరకు సుమారుగా రూ.12 కోట్లు పైచిలుకు బిల్లులు కూడా చెల్లించటం జరిగింది. ఇప్పటివరకు మరొక రూ.7 కోట్లు చెల్లించవలసిన అవసరం ఉన్నది. అది కూడా చెల్లించటానికి ప్రయత్నం చేస్తున్నాము. వచ్చే సంవత్సరానికి సంబంధించి, అంటే 2007-08కి 04-07-2004లో ప్రారంభమై ఇప్పటివరకు జరిగిన ఆపరేషన్స్, వాటికి అయిన ఖర్చు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అత్యధికమైన ప్రాధాన్యత ఇవ్వాలనే భావనతో రూ.25 కోట్లు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో పెట్టాము. డైరెక్ట్‌గా ప్రొవిజనేకాకుండా హాస్పటల్స్‌లో కూడా డాక్టర్ శైలజానాథ్‌గారు చెప్పిన తరహాలోనే మన గవర్నమెంట్ హాస్పటల్స్ ఉన్నాయి. ఎక్విప్‌మెంట్ ఒక్కటే ఇస్తే చాలదు. క్వాలిఫైడ్ డాక్టర్స్ కూడా కావాలి. ఎక్విప్‌మెంట్ మెయింటెయిన్ చేయటానికి క్వాలిఫైడ్ టెక్నీషియన్స్ కూడా కావాలి. వాటన్నింటినీ సవరించటానికై ప్రయత్నం చేస్తున్నాము. ఫస్ట్ స్క్రీనింగ్ క్యాంప్‌లో 5,500 మందిని స్క్రీన్ చేయటం జరిగింది. రెండవ స్క్రీనింగ్ క్యాంప్ 2006 సంవత్సరంలో జరిగింది. అందులో 6,210 మంది, మొత్తం కలిపితే total children requiring surgeries or interventions after two major Screening Camps are 11,710.
ఉ.11.50

సార్, 31.1.2007 నాటికి వున్న లేటెస్ట్ ఫిగర్ నాదగ్గర వుంది. 4431 మందికి సర్జరీస్ చేయడం జరిగింది. అలాగే 1595 మందికి ఇంటర్‌వెన్షన్స్ వైద్యం చేయడం జరిగింది. Total cases performed 6026. ఇదే గాకుండా స్క్రీనింగ్ అన్నది దీంతోటే ఆగిపోయేది కాదు. ప్రతి సంవత్సరమూ కూడా స్క్రీనింగ్ పెట్టి 12 సంవత్సరాల లోపు వున్న హృద్రోగ పీడిత బాల బాలికలను గుర్తించి, వారికి మన రాష్ట్రంలో వున్న హాస్పిటల్స్ నుంచే గాకుండా చెన్నై, బెంగుళూరులో వుండే హృదయాలయ హాస్పిటల్ వంటి వాటిని గుర్తించి ఆ దగ్గర వున్న వారిని పంపడానికి, కొన్ని స్పెసిఫిక్ ట్రీట్‌మెంట్స్ చేయవలసి వస్తే, మన దగ్గర ఆ విధానం లేకుంటే, నిన్ననే మన మిత్రులు ఒక కేసు చెబితే వేరే రాష్ట్రానికి రెఫర్ చేయడం జరిగింది. ప్రైవేటు హాస్పిటల్స్‌ను కూడా ఎన్‌రోల్ చేసి వారికి చెప్పడం, ఇదివరలో నిమ్స్ ఇచ్చే టారిఫ్‌లో 20 శాతం తగ్గించి మీరు సహాయం చేయాలని అడిగితే తగ్గించారు. దానికి వారు అంగీకరించారు గానీ, వారు చాలా కాలంగా గవర్నమెంటు ముందుకు వచ్చి, ఇది మాకు గిట్టుబాటు కాకుండా వుంది, మేము లాభాపేక్ష కాదు గానీ, కనీసం ఈ సర్జరీస్‌కు, ఇంటర్‌వెన్షన్స్‌కు అయ్యే యాక్చువల్ ఎక్స్‌పెండిచరైనా మాకు ఇవ్వాలని అడుగుతూ వస్తే, ఇటీవల ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఒక సమావేశం జరిగి తగ్గించిన 20 శాతాన్ని ఇకనుంచీ తగ్గింపు లేకుండా చేద్దామనే నిర్ణయం తీసుకున్నాం . గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని 2007-08 లో రూ. 20 కోట్లు పెట్టడం జరిగింది.

సార్,     మన మిత్రుల నుంచీగాని, లేకపోతే ఇతర పెద్దల నుంచి గాని తరచుగా వస్తున్న మాట ఏమిటంటే – సరే, ఇవన్నీ కూడా  బాగున్నాయి, కానీ కేసులు వెళితే  వెంటనే  అడ్మిట్ చేసుకుని ఆపరేట్ చేయకుండా కొంచెం ఆలస్యం చేస్తున్నారు, మరలా రండి, మరలా రండని అంటున్నారు, దీని వల్ల కొంచెం ఇబ్బందికరంగా వుంది, ఎక్కువ కాలం తిప్పుతున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.   వీటిని దృష్టిలో పెట్టుకుని అసలు ఎందుకిలా మరలా మరలా రమ్మంటున్నారని కనుక్కుంటే,  అనేక వైద్యపరమైన కారణాలు వాళ్లు వెల్లడించారు.   వీటిలో మామూలుగా  పిల్లలకు ఉండవలసిన స్ట్రెంగ్త్ లేకుండా వుంటే పౌష్టికాహారం తీసుకుని  ఆపరేషన్‌కు ఫిట్‌నెస్ ఏర్పడే పరిస్థితి రావాలి.   దాని వల్ల కొంత ఆలస్యం అవుతోంది.  పిల్లల గుండె శస్త్ర చికిత్సలు  మొత్తం పది కేటగిరీస్ అయితే ఇవి  రకరకాలైన కారణాలతో డిలే అవుతున్న పరిస్థితి వుంది. ఈ రకమైన డిలే లేకుండా చేయాలని మేము ప్రయత్నం చేస్తున్నాం .

పౌష్టికాహారం లోపంతోబాటు  ఈ పథకంలో చేరిన కొన్ని కార్డియాక్ కేంద్రాలలో అనుభవం గల పిల్లల వైద్యులు, శిశువులలో  జన్మతా వచ్చే క్లిష్టమైన గుండె జబ్బులకు శస్త్ర చికిత్స చేయగలుగు ప్రసవానంతర సి.టి. సర్జన్లు లేరు.    కొన్ని హాస్పిటల్స్ అంగీకరించినా ఈ కేటగిరీ క్రిందకు వచ్చేసరికి లేరు.    బాలుడు శ్వాస క్రియకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతూ ఉండడం లేదా అతను అండర్ లైయింగ్ గుండె జబ్బు అంటే ఉదాహరణకు హార్ట్ ఫెయిలర్, అరిహితమియా వంటి సమస్యలతో ఆరోగ్యం నిలకడగా లేకపోయినట్లయితే, అతని ఆరోగ్యం నిలకడగా వుండే వరకు బాలుడికి తక్షణమే శస్త్ర చికిత్సను నిర్వహించడం జరుగదు.  ఏఎస్‌డి, వివిఎస్‌డి, మిట్రల్ వాల్వ్‌లర్ వ్యాధులు , పిడిఏ వంటి కొనిన గుండె జబ్బులకు తక్షణమే శస్త్ర చికిత్స అవసరం ఉండదు.  వారికి శస్త్ర చికిత్సలకు నియతకాలికంగా  నిర్వహించవచ్చును.   రోగికి తగిన సమయంలో  లేదా వయస్సులో శస్త్ర చికిత్స/చికిత్సను యోచించడమవుతుంది.  ఈ కేసులలో కొన్నిటికి మొత్తంగా శస్త్ర చికిత్స అవసరం కాకపోవచ్చును . గుండెలో గల రంధ్రాన్ని స్వాభావికంగా మూసివేయవచ్చును.   గుండె జబ్బులకు సంబంధించి బాలలకు శస్త్ర చికిత్స ప్రమాదకరమైనదిగా వున్న తీవ్రమైన, క్లిష్టమైన కేసులలో సి.టి. సర్జన్ శస్త్ర చికిత్సను నిర్వహించకుండా మందుల చికిత్స ద్వారా తగ్గించే అంశాన్ని పరిశీలించడమవుతుంది.     ఈ నాలుగైదు కారణాల మూలంగా కొంత ఆలస్యం జరుగుతోంది.   వీటిలో నివారించదగ్గ ఆలస్యమేమైనా వుంటే నివారించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.  కేవలం డిఎంఇ, ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలోనే గాకుండా, ముఖ్యమంత్రిగారు కూడా డాక్టరే కాబట్టి, వీటిల్లో వుండే లొసుగులు, మంచిచెడ్డలు వారికి తెలుసు కాబట్టి, వారి నేతృత్వంలో సమావేశం జరిపి ఈ డేటా అంతా పరిశీలించి, వారు ఇటీవల జరిగిన సమావేశంలో  తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

మనకు తెలిసినంత వరకు ఇటువంటి కార్యక్రమాన్ని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా  ఇంతవరకు మొదలు పెట్టలేదు.  మనం మొదలు పెట్టి రెండు సంవత్సరాలైనా  మరొక రాష్ట్రం  ఏదీ కూడా అనుసరించడానికి ప్రయత్నం చేయడం లేదు.  కొన్ని రాష్ట్రాల నుంచి ఎంక్వైరీస్ వస్తున్నాయి, మీరెలా చేస్తున్నారని వచ్చి చూచి వెళుతున్నారు.   అందువల్ల  నూతనమైన ఈ కార్యక్రమాన్ని, మన అవసరాలను గుర్తించి ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని  సక్సెస్‌ఫుల్‌గా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం .

అధ్యక్షా,  ముఖ్యమంత్రిగారికి మరొక ఆలోచన కూడా వుంది.   నిమ్స్‌ను  ఇక్కడ వున్నటువంటి ఏరియాలోనే డెవలప్ చేయడమే గాకుండా,  గుండె జబ్బులున్న చిన్నపిల్లల కేసులకు సంబంధించి  మాగ్జిమమ్ నెంబర్ ప్రైవేటు హాస్పిటల్స్‌కు రెఫర్ చేయవలసిన అవసరం లేకుండా  నిమ్స్ గానీ, గాంధీ, ఉస్మానియా, వైజాగ్

హాస్పిటల్స్ గానీ, కాకినాడలో గాని మనమే తగినటువంటి స్కిల్స్ కలిగిన వారిని తయారుచేసుకుని లేకపోతే నియమించుకుని, నిమ్స్‌కు సంబంధించినంత వరకు నూతనంగా ఒక స్పెషాలిటీ వార్డ్‌గా డెవలప్ చేసి అక్కడ చేయాలనే ఆలోచన కూడా చేస్తున్నాం . బీబీనగర్ దగ్గర రంగాపూర్‌లో 150 ఎకరాల స్థలాన్ని నిమ్స్‌కు కేటాయించడం జరిగింది. కేవలం దీని కోసమే కాదు, నిమ్స్‌ను ఎక్స్‌ప్యాండ్ చేసి ఇప్పటికే దానికి వున్న ప్రెస్టేజీ వల్ల ఇంకా ప్రత్యేకంగా చిన్నపిల్లల హార్ట్ కేసులను ట్రీట్ చేయడానికి కావలసిన ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తోంది. మిత్రులు శైలజానాథ్‌గారు ఇచ్చిన సలహాలను కూడా మేము పరిశీలిస్తున్నాం . ఇంకా ఎవరివైనా సలహాలుంటే వాటిని తీసుకుని తప్పకుండా ఈ మంచి కార్యక్రమం జయప్రదంగా కొనసాగడానికి కావలసిన ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్.వంశీకృష్ణ (అచ్చంపేట): అధ్యక్షా, ఈరాష్ట్ర ముఖ్యమంత్రి డా. వైయస్. రాజశేఖర్‌రెడ్డిగారు స్వయంగా వైద్యులు కావడం వల్ల, ఈ రాష్ట్రంలోని ప్రజలకు, ముఖ్యంగా పసితనంలోనే మొగ్గలుగా రాలిపోతున్న పిల్లలకు, 12 సంవత్సరాల లోపు బాలబాలికలందరికీ వారు పెద్ద మనసుతో ఇప్పటి వరకూ దాదాపుగా రూ. 12.97 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో యన్‌హెచ్‌పి క్రింద రూ. 15 కోట్లు, అదే విధంగా మ్యాచింగ్ గ్రాంటు క్రింద రూ. 10 కేటాయించి, గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిగా ఈ రాష్ట్రానికి ఆపద్బంధువుగా నిలిచిన ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈరోజు స్వజలాంధ్రప్రదేశ్ ద్వారా హరితాంధ్రప్రదేశ్ వస్తుంది, హరితాంధ్రప్రదేశ్ ద్వారా ఈరోజు ఆరోగ్యాంధ్రప్రదేశ్ వస్తుంది. చిన్న పిల్లల ఆపరేషన్ల విషయంలో గానీ, ఆరోగ్య శ్రీ బీమా పథకం గానీ, సిఎంఆర్ఎఫ్ గానీ , ఈ మూడు పథకాల ద్వారా ఈ రాష్ట్రంలో వున్న పేద, బడుగుబలహీన వర్గాలకు చెందిన చిన్నపిల్లల గుండె జబ్బుల ఆపరేషన్లకు, పెద్ద వారికి సిఎంఆర్ఎఫ్ ఇస్తూ, ఏ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంటు తీసుకున్నప్పటికీ వారికి తన వంతుగా రూ. 132 కోట్లు ఇంతవరకు కేటాయించిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికే దక్కిందని మనవి చేస్తున్నాను.

మ.12.00

అదే విధంగా నాకు ఒక సుమతీ శతకం గుర్తుకు వ స్తుంది . అది

అప్పు ఇచ్చువాడు, వైద్యుడు
ఎప్పుడు ఎడతెగక పారు ఏరున్, ద్విజుడున్
చొప్పడిన ఊరనుండుము
చొప్పడకున్నట్టి ఊరు చొరకుము సుమతీ!

ఆ విధంగా అప్పు ఇచ్చువాడు గౌరవనీయులు ఆర్థికశాఖా మంత్రి రోశయ్యగారు, డబ్బులు కేటాయించేవారు. ముఖ్యమంత్రిగారు డాక్టరుగా ఎంతో కాలం వైద్య సేవలు చే శారు. ఆ అనుభవంతో రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రులు తమ కొడుకులకు, కూతుర్లకు ఆపరేషన్ చేయించే పరిస్థితి లేక చనిపోయే పరిస్థితి ఉండగా చూసి వారి కోసం 2004 సంవత్సరం ఆగస్టు నుండి ఇప్పటివరకు రు.20 కోట్లు కేటాయింపులు చేయడం జరిగింది. ఆర్థిక శాఖామాత్యులు చెప్పినట్లుగా రు.1290 కోట్లు కేటాయించడం జరిగింది. నవంబర్ , 2006 నుండి బడ్జెట్ కేటాయింపులు చేయవలసిన అవసరం ఉంది. డబ్బులు రావటేదని అంటున్నారు. బడ్జెట్ త్వరగా రిలీజ్ చేయాలి. మన రాష్ట్రంలోనే కాక బెంగుళూరు, చెన్నై

లలో డాక్టర్లు, ఎక్విప్‌మెంట్ లేక ఆపరేషన్సు చేయలేకపోతే ఇతర ప్రాంతాలలో ఆపరేషన్ చేయించిన ఘనత ముఖ్యమంత్రిగారికి, ఆర్థికశాఖామంత్రిగారికే దక్కుతుంది. మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల ప్రజల తరపున ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆ మూడు జిల్లాలోని బడుగు బలహీన వర్గాలలోని చిన్న పిల్లలకే కాకుండా పెద్ద వారికి కూడా తెల్ల రేషన్ కార్డ్సు ఉన్న వారందరికీ ఆపరేషన్ చేయించే కార్యక్రమం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఎవరూ కనీవినీ ఎరుగని రీతిగా మన ముఖ్యమంత్రిగారు ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకున్నారు. ఆయన ధన్వంతరి వారసులుగా వచ్చారు. వారికి ఈ రాష్ట్ర ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు) : స్పీకర్ సర్, ఈ పిల్లలకు వచ్చే గుండె జబ్బుల విషయంలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు . ఇది చాలా చాలా మంచి ప్రాజెక్టు. మా పార్టీనుండి వారిని అప్రిషియేట్ చేస్తాము. రాజశేఖర్ రెడ్డిగారు గుండెజబ్బులున్న పిల్లలను చూసి వెంటనే స్పందించి ఈ కార్యక్రమం చేపట్టినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఇప్పటి వరకు నాలుగువేల ఆపరేషన్సు చేయడం జరిగింది. వాటి గురించి కొన్ని విషయాలు తెలుపుతాను. చిన్న పిల్లలకు చాలా సేఫ్టీ కండిషన్సులో గుండె ఆపరేషన్సు చేయాలి. మన రాష్ట్రంలో 5, 6 హాస్పిటల్సు కంటే ఎక్కువ లేవు. తతిమా హాస్పిటల్సులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచవలసిన అవసరం ఉంది. మన హైదరాబాదులోనే కాక వైజాక్, కాకినాడ, గుంటూరు మొదలైన చోట్ల కార్డియాక్ హాస్పిటల్సు పెడితే బాగుంటుంది. 11 వేల మందికి గుండెజబ్బులున్నాయని అన్నారు. కాని మొత్తం చెక్ చేస్తే 50 వేల మంది పిల్లలు పైనే ఈ జబ్బుతో బాధపడుతున్నారు. వారందరికీ చేయవలసిన అవసరం ఉంది. పిల్లలను చాలాసార్లు తిప్పుతున్నారని రోశయ్యగారు చెప్పారు. అది నిజంగా జరుగుతుంది. ఆపరేషన్ ఫిట్ కాకుంటే , టెక్నికల్‌గా తేడా ఉంటే వారికి కరెక్ట్‌గా గైడెన్సు ఇవ్వకపోతే పది పదిహేను సార్లు తిరిగి విసిగిపోతుంటారు. ప్రతి జిల్లాలో 1, 2 కార్డియాక్ సెంటర్సు ఏర్పాటు చేసి వారికి చూపించాలని చెబితే , స్టేట్‌కు డిస్ట్రిక్ట్స్‌కు రాంపర్ట్ బాగుంటుంది. మా వెస్ట్ గోదావరి జిల్లాలో ఏలూరులో చూపిస్తే కాకినాడలో చూపించమంటారు. కాకినాడలో చూపిస్తే హైదరాబాదుకు వెళ్లమని అంటున్నారు. పిల్లలను ఇన్నిసార్లు తిప్పాలంటే కష్టం అవుతుంది. మరల మరల వారు డబ్బు సమకూర్చుకోవాలంటే చాలా కష్టమవుతుంది. స్ట్రీమ్‌లైన్ పెట్టి చేస్తే బాగుంటుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చరే కాక డాక్టర్లు, నర్సులు, టెక్నిషియన్సును వీటిలో స్పెషల్ ట్రెయినింగ్ పంపిస్తే బాగుంటుంది. కార్డియాక్ ఆపరేషన్సు పెద్ద వారి కంటే చిన్న వారికే చాలా రిస్కుతో కూడుకున్న పని. ప్రతిచోట చేయించడం మంచిది కాదు. కొంతమంది యంగ్ కార్డియక్ సర్జన్స్‌ను సెలెక్ట్ చేసుకొని వారిని స్పెషల్ ట్రెయినింగ్‌కు పంపిస్తే డెఫినెట్‌గా ఎక్కువగా చేయడానికి అవకాశం ఉంటుంది. మొన్నటి వరకు చిన్నపిల్లలకు చేయాలంటే బొంబే, మద్రాసుకు చాలా మంచిపేరు ఉండేది. ఈ విధంగా కంటిన్యూ అయితే మన హైదరాబాదు కూడా వన్ ఆఫ్ ది బెస్ట్ కార్డియక్ సెంటర్‌గా పేరు తెచ్చుకుంటుంది. స్పీకర్ ద్వారా రోశయ్యగారికి మనవి చేసేది ఏమిటంటే, సి.ఎమ్. రిలీఫ్ ఫండ్‌లాగే, కార్డియాక్ రిలీఫ్ ఫండ్ పెట్టినట్లయితే ఇంటర్నేషనల్ ఏజన్సీలు, బయట దేశాలలోని వారు డబ్బు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేస్తే ఎక్కువ మందికి ఆపరేషన్ చేయడానికి అవకాశం ఉంటుంది.

డా.జి. విజయరామారావు: అధ్యక్షా, మారుమూల ప్రాంతాలలోని గ్రామాలలోని పిల్లలకు ఎక్కువగా గుండెజబ్బులు వస్తున్నాయి. ఇప్పటివరకు 12 వేల మందికి గుండెజబ్బులున్నట్టు గుర్తు పట్టారు. ఇంకా ఈ జబ్బు ఎక్కువ మందికే ఉంది. ఆరువేల మందికి మాత్రమే సర్జరీ చేయగలిగారు. శైలజానాథ్‌గారు ఈ జబ్బు

ఒక శాతం  మించి లేదని అన్నారు.  అనేక గ్రామాలలో 2, 3, 4, 5 మంది పిల్లలు ఈ జబ్బున పడుతున్నారు. దీని గురించి ఇంకా సర్వే చేయవలసిన అవసరం ఉంది.  కొన్ని జబ్బులు రాకుండా ముందుగానే వాక్సినేషన్ వేసే పద్ధతి ఉంది.  దీనిని మాత్రం ఎర్లీ స్టేజిలో నిరోధించవలసిన అవసరం ఉంది.  ప్రభుత్వపరంగా ప్రివెంటివ్ మెజర్సు ఏమేమి ఉన్నాయో వాటిని అడాప్ట్ చేసుకోవలసిన అవసరం ఉంది.  లో సోషియో ఎకానమీ స్టేట్‌లో దారిద్ర్య రేఖకు దిగువన బ్రతుకుతున్న వారి పిల్లలు ఈ వ్యాధితో బాధపడుతున్న సందర్భాలు ఎక్కువ.  కాబట్టి 2 నుండి 5 సంవత్సరాల మధ్య కాలంలో గొంతు వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు ఇన్‌ఫెక్షన్సు వచ్చి, వాటి ద్వారా గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంది.

మ. 12.10

కాబట్టి ఆ స్థాయిలో రెండు సంవత్సరాల నుండి అయిదు సంవత్సరాల మధ్య ఏ పిల్లలకైతే శ్వాస కోశకు సంబంధించిన గొంతుకు సంబంధించిన జబ్బులతో బాధ పడుతున్న పిల్లలందరికీ తక్షణమే వైద్యం అందిస్తే కొంతవరకూ  నిరోధించగలిగే అవకాశం ఉంటుంది.  ఆ మార్గాలను  వైద్య శాఖ అధికార యంత్రాంగం పరిశోధించాలని, వాటిని అడాప్ట్ చెయ్యాలని  ఈ వ్యాధిని నిరోధించగలిగిన మార్గాలను ఎంపికచేసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.  ఇదే కాకుండా కంజెనిటల్ హార్ట్ డిసీసెస్ వస్తున్నాయి. దీనికి వైద్య శాస్త్రంలో అనేక కారణాలను మనం కనుకున్నాము.  వైద్య శాస్త్రంలో కన్‌జెనిటల్ హార్ట్ డిసీజెస్‌కు సంబంధించిన కారణాలను నిరోధించే మార్గాలను మనం అడాప్ట్ చేసుకోవలసిన అవసరం ఉంది.  తల్లి గర్భంలో ఉన్నప్పుడే శిశువుకి కావలసిన పౌష్టికాహారం ఇవ్వాలి. ఇన్‌ఫెక్షన్స్‌ను నిరోధించగలిగితే కొంతవరకూ ఈ డిసీజెస్‌ను మనం నిరోధించగలిగే అవకాశం ఉంది.  ఇంకా దీనికి సంబంధించిన నిరోధించగలిగిన మార్గాలు ఏమున్నాయో  వైద్య, ఆరోగ్య శాఖ ఆచరణలోకి తీసుకోవాలి. వాటిని అడాప్ట్ చేసుకుంటే భవిష్యత్‌లో వీటి శాతాన్ని తగ్గించిన వాళ్లమవుతామని మనవిచేస్తున్నాను.

మంత్రి గారు దీనికి సంబంధించి 25 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపు జరిగింది, గతంలో కోట్లాది రూపాయలు చెల్లించడం జరిగిందని చెప్పారు. ఇంకా కొంత మంది పిల్లలున్నారు. చాలా మంది పిల్లలు, వైద్యశాలల చుట్టూ, దవాఖానాల చుట్టూ తిరిగి తిరిగి బేజారై ప్రభుత్వం,అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే అపవాదు అందరు శాసనసభ్యులు వారి వారి నియోజక వర్గాలలో ఎదుర్కొంటున్నారు. ఒక అంశం గుర్తించవలసిన అవసరం ఉంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు నిన్న గాక మొన్న ఇదే శాసనసభలో సమాధానం చెబుతూ వైద్య సిబ్బందిని రిక్రూట్‌మెంట్ చేసుకునే అవకాశాలు లేవని చెప్పారు.  దవాఖానాలలో బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ చేసే అవకాశాలు లేవని వారు ఖచ్చితంగా చెప్పారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో వారు, ప్రవేశపెట్టిన విధానాన్ని కొనసాగుస్తున్నారు. ఈ ఆపరేషన్లు చెయ్యడానికి  కార్డియాలజీకి సంబంధించిన ప్రత్యేకమైన టెక్నీషియన్లు ఉంటారు.  ఏ దవాఖానాలలో వీరు లేరు. గాంధిలో, ఉస్మానియాలో, కాకినాడలో, వైజాగ్‌లో ఎక్కడా లేరు.  గతంలో ఉండేవారు.  వారు రిటైర్డ్ అయ్యారు.  మన వైద్య ఆరోగ్య  మంత్రి గారు కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకోమని అధికారులకు ఆర్డర్స్ ఇచ్చారు. కాంట్రాక్ట్ బేసిస్ మీద శ్రద్ధతో ఎవరు చేస్తారు.  లిస్ట్‌లోనే పన్నెండు వేల మంది ఉన్నారు.  ఇంకా ఆరు వేల మందికి వైద్యాన్ని అందించాలి. గుండెజబ్బులతో ఉన్న పిల్లలు చాలా మంది ఉన్నారు.

వీరికి సరైన వైద్యం అందించాలి. ఈ టీచింగ్ హాస్పిటల్స్‌లో ప్రత్యేకంగా కార్డియో థొరాసిక్ వార్డుకు సంబంధించిన టెక్నీషియన్స్, నర్సింగ్ స్టాఫ్, డాక్టర్లను తక్షణమే రిక్రూట్ చెయ్యకపోతే వైద్యం ఎట్లా అందిస్తారు? నర్సులను, టెక్నీషియన్లను డాక్టర్లను రిక్రూట్ చెయ్యలేదు. పి.జి ఉన్న డాక్టర్లైన న్యూరోసర్జన్ మొదలగు వారికి మంథ్లీ కాంట్రాక్ట్ బేసిస్ మీద రిక్రూట్ చేసుకుంటే ఎట్లా? వారు ఎట్లా ఉంటారు? దాదాపు 15 సంవత్సరాలు వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్లకు నెలల వారీగా, రోజుల వారీగా కూలీల వారీగా వారి సేవలను తీసుకుంటామని ప్రభుత్వం ఆలోచిస్తే వైద్య శాఖలో ఏ డాక్టర్లు పనిచేస్తారు? దీనికి శాశ్వతమైన పరిష్కారాన్ని కనుక్కోవాలి. కార్డియో థొరాసిక్ సర్జన్స్ చాలా తక్కువ మంది ఉన్నారు. అందరూ ప్రైవేట్ సెక్టార్ వైపు, కార్పొరేట్ హాస్పిటల్స్ వైపు పరుగెత్తుతున్నారు. కారణం ఏమిటంటే, మనం ఇచ్చే జీతభత్యాలు వారికి సరిపోవడం లేదు. సమస్యను అధిగమించాలంటే కొత్త మార్గాలను కనుగొనవలసిన అవసరం ఉంది. కార్డియో థొరాసిక్‌లో గాని కార్డియాలజీ డిపార్ట్‌మెంట్‌లో కాని సరైన నిపుణులు, సరైన సంఖ్యలో అందుబాటులో ఉండాలంటే కేసు వారీగా కొంత ఇన్‌సెంటీవ్ ఇవ్వాలి. కార్పొరేట్ దవాఖానాలలో అత్యధికంగా జీతాలు ఇస్తున్నారు. మీరు నెలకిచ్చే జీతం వారికి ఒక్క రోజులో కార్పొరేట్ హాస్పటల్‌లో ఒక సర్జరీ చేస్తే వస్తుంది. కాబట్టి కేసు వారీగా ఈ జీతాలకు అదనంగా కొంత ఇన్సెంటీవ్స్ ఇచ్చే అవకాశం ఉంటే తప్ప ప్రభుత్వరంగంలో అనేక డిపార్ట్‌మెంట్స్‌లలో నిపుణులైన డాక్టర్లను కొనసాగించే మార్గం లేదు. ఈ మధ్య యు.జి.సి గ్రాంట్స్‌కి అనుకూలంగా జీతభత్యాలు పెంచామని చెప్పారు. డాక్టర్లు అలాగైనా రావడం లేదు. యు.జి.సి స్కేల్స్‌కు అనుకూలంగా వారి జీతాలను సవరించినా వారికి సరిపోయే అవకాశం లేదు. యు.జి.సి స్కేల్స్‌కు అనుకూలంగా జీతాలిచ్చినా, కొత్తగా జాయిన్ అయిన వారి సంఖ్య తక్కువగా ఉంది కాబట్టి ఇన్‌సెంటీవ్స్ ఇచ్చి ఎక్కువ మంది డాక్టర్లను తక్షణమే రిక్రూట్ చెయ్యాలని కోరుతున్నాను. అట్లాగే నర్సింగ్ స్టాఫ్ మీద ప్రైవేట్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతి అని ఏవైతే నిబంధనలు ఉన్నాయో వాటికి స్వస్తి పలకాలి. కార్డియాలజీ లేక ఇతర శాఖలలో నర్సింగ్ స్టాఫ్‌ను, టెక్నీషియన్లను ప్రభుత్వం తరపున రిక్రూట్ చెయ్యాలి. వారిని రిక్రూట్ చేస్తే తప్ప రాష్ట్రంలో గుర్తించినటువంటి పన్నెండు వేల మందికి వైద్యం అందదని మనవి చేస్తున్నాను. మీ దృష్టిని ఆకర్షించిన పిల్లల సంఖ్య గ్రామీణ ప్రాంతాలలో విపరీతంగా ఉంది కాబట్టి వారికి వైద్యం అందించేందుకు ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారికి, రోశయ్య గారికి హృదయపూర్వకంగా మనవిచేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు. మంత్రి గారు సమాధానాన్ని చాలా ఎలాబరేట్‌గా ఇచ్చారు. చాలా సంతోషం. వారు తీసుకున్న నిర్ణయాలు, వారు చెప్పినవి చాలా ఉపయోగకరంగా ఉన్నాయి.

మ. 12.20

6వ పేజీలో రు. 3.45 కోట్ల అంచనా వ్యయంతో ఉస్మానియా, గాంధి, కాకినాడలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలలో గల కార్డియాక్ శస్త్ర చికిత్సల కోసం సౌకర్యాలను మెరుగుపర్చడం. ఇలా చాలా ఉన్నాయి. టైం లేదు కాబట్టి అవన్నీ చదవను. రోశయ్య గారికి తమ ద్వారా నా విజ్ఞప్తి ఏమిటంటే, ఈ స్టేట్‌మెంట్‌లో చేసినటువంటి వాటికి సంబంధించి మీరు గుర్తించినటువంటి చిన్న పిల్లల వైద్యానికి సంబంధించి ఆపరేషన్స్‌కు సంబంధించి కేర్ హాస్పిటల్‌కు, యశోధ హాస్పటల్‌కు లేదా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ఏమైనా రిఫర్ చేశారా అని అడుగుతున్నాను. ఇంత కాలంగా ఎన్ని కేసులకు ఆపరేషన్లు చేశారు, ఎన్ని చెయ్యలేకపోయారో ఆ వివరాలు ఉన్నాయా? నిమ్స్‌కు సంబంధించి చాలా వివరంగా పత్రికలలో వచ్చింది. "2006 అక్టోబరు నుండి నేటివరకూ

410 మంది బాలల పేర్లు ఇక్కడ నమోద కాగా కేవలం 90 మందికి శస్త్రచికిత్సలు జరిగాయి. మిగిలిన వారిలో కొంత మందికి తీవ్రతను బట్టి మందులతో తగ్గించవచ్చు, కొంత మంది ఇతర రుగ్మతులతో ఉండడం వల్ల కాలాతీతం అయ్యాయి. ప్రస్తుతం ముప్పై మంది చిన్నారులకు ఆపరేషన్లు అత్యవసరం. వైద్యులు తగిన సంఖ్యలో లేకపోవడం బాలల పాలిట శాపం అయ్యింది " అని వచ్చింది.

సార్, ఇంకొకటి. చాలా మంది చిన్నారులు, రెండు నెలల నుండి శస్త్ర చికిత్స కోసం హాస్పిటల్ చట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు, స్వయాన ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉన్న ఈ హాస్పిటల్ హృద్రోగ బాలల పథకం, ఇలా నత్తనడకన సాగడం వల్ల పలు విమర్శలకు తావు ఇస్తుంది అని మరొక పత్రికలో వచ్చింది. మనం నిమ్స్‌ను నిందించి లాభం లేదు. వాళ్లకు అడిషనల్ స్టాఫ్ మనం ఇవ్వలేదు. అడిషనల్ స్టాఫ్‌తోబాటు డబ్బు రిలీజ్ కాలేదని చెబుతున్నారు. ప్రసాదరావు గారి గురించి ఇక్కడ నుండి మాట్లాడితే మాకు అవమానం అని మాట్లాడడం లేదు. వదిలేసాము. నిమ్స్‌లో చేయించరు, బయట చేయించరు. ఏ రకంగా చేద్దామని అనుకుంటున్నారో చెప్పండి. ఇప్పుడున్న పరిస్థితులలో తమ ద్వారా ఒక కొత్త విజ్ఞప్తి చెయ్యదలచుకున్నాను. పన్నెండు సంవత్సరాల లోపు కేన్సర్, న్యూరో ఇతర ప్రాణాంతక జబ్బులకు సంబంధించి, ఉచిత వైద్యానికి సంబంధించిన ప్యాకేజ్ పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది. బావి భారత పౌరులుగా ఎదగవలసిన వాళ్లు చచ్చిపోతున్నారు. దీని గురించి ఆలోచించండి. అదే రకంగా, గుర్తించిన గుండె జబ్బులకు సంబంధించిన పిల్లలకు సకాలంలో వైద్యం అందకపోవడం వల్ల చాలా మంది చనిపోతున్నారు. నా నోముల గ్రామానికి సంబంధించి ఒకటికి పదిసార్లు చెప్పినా, వైద్యం అందకపోవడం వల్ల ఒకడు చనిపోయాడు. అద చూస్తుంటే కళ్ల నుండి నీళ్లు వస్తున్నాయి. ఎట్లా రెవ్యూ చేస్తారు? కార్యక్రమం పెట్టినందుకు ధన్యవాదాలు. రెవ్యూ చేసి, వీటికి సంబంధించిన అర్జెన్సీని గుర్తించడంలో విఫలం అవుతున్నట్లు కనబడుతుంది. విజయరామారావు గారు కొన్ని విషయాలు చెప్పారు. అనుభవం ద్వారా ఆయనకు తెలుసు. గుండె జబ్బులు రాకుండా ఉండడానికి, పేరా మెడికల్ స్టాఫ్‌తో చేయించడానికి వీలుంది. హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌కి చే స్తున్నట్లు ఒక కార్యక్రమం పెట్టండి. పేదల పిల్లలకు మాత్రమే ఇది వస్తుంది. పెద్దలు అంతో ఇంతో చదువుకుంటారు కాబట్టి వాళ్లకు అక్వైంటెన్స్ ఉంటుంది కాబట్టి వాళ్లు చూసుకుంటున్నారు. ఫలానా పనులు గర్బవతులుగా ఉన్నప్పుడు చెయ్యడం వల్ల గుండె జబ్బులు రావడానికి వీలుంది. పుట్టిన తరువాత ఒక నెల వరకూ రకరకాల నొప్పులు ఉండడంవల్ల రావడానికి వీలుంది. ఆ రకమైన రోగానికి చెయ్యవలసిన ఆలోచన ఏమైనా ఉందా? గుండెజబ్బుతో పిల్లలు పుడుతున్నారు. పుడుతున్నప్పుడు ఎంత మందికి వైద్యం చేస్తున్నామంటే మన పరిస్థితి అందరికీ తెలిసిందే. ఉస్మానియా హాస్పిటలే మనకు అద్దం పడుతుంది. అందుకని ఆ రకమైన చర్యలు తీసుకుంటారా లేదా? రోశయ్య గారు మమ్మల్ని పిలిచి మీటింగ్ పెట్టారు. మేము దాంట్లో కూడా చెప్పాము. డి.యం, కార్డియాలజీ అయిన తరువాత అక్కడ ఉన్న వాళ్ల ప్రొఫెసర్స్ కంటే పది రెట్ల జీతం వాళ్లకు బయట వస్తుంది. వాళ్లకు విడిగా ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌తో మాట్లాడండి. విడిగా రెండు సంవత్సరాలు అదే హాస్పిటల్‌లో పనిచయ్యడానికి వాళ్లకు నిబంధనలు పెట్టమని చెప్పాము. ఎం.డి లకు సంబంధించి కూడా అన్ని రకాల వాళ్లు ప్రైవెట్ హాస్పటల్స్‌కి పోయి సేవలు అందిస్తున్నారు. మన డబ్బు ఖర్చు అవుతుంది. వాళ్లకు విడిగా తగిన డబ్బు ఇచ్చి రెండు సంవత్సరాల వరకు సేవలు తీసుకోడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. ఇప్పటికే మూడు సంవత్సరాలు అయ్యింది.

చివరిగా తమరికి మనవిచేసేది ఏమిటంటే, సి.యం.ఆర్.ఎఫ్ బాగానే ఇస్తున్నారు. 24 గంటలలో మనకు మెసేజ్ వస్తుంది. గతంలో సి.ఎం పేషి నుండి రకరకాల వదంతులు వచ్చాయి. ఇప్పుడు అక్కడ

కిరణ్‌కుమార్ రెడ్డి ఓ.ఎస్.డిగా ఉన్నారు. ఆయనకు అభినందనలు చెబుతున్నాను. ఎవరు ఏమనుకున్నా మైక్ ద్వారా వారికి అభినందనలు చెబుతున్నాను. ఎందుకంటే, 24 గంటలలో మనకు మెసేజ్ వస్తుంది. డబ్బు రావడం లేదని వైద్యం సాగడం లేదు. దాని గురించి రోశయ్య గారు ఫైనాన్స్ విభాగం నుండి చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇచ్చే డబ్బు విడుదల కాకపోవడం వల్ల నష్టం వస్తుంది. అది ఒకసారి చూడాలి. వైద్య మంత్రి, ఆరోగ్య మంత్రి రెండూ ఆయనే కాబట్టి ఈ రెండిటినీ క్వార్డినేట్ చెయ్యడం వల్ల ప్రయోజనం జరుగుతుంది. నేను కేర్ హాస్పిటల్‌కు వెళ్లాను. మా దగ్గర పడకలు లేవు, ఇప్పుడు చెయ్యము అని చెబుతున్నారు. వాడు చావుబతుకుల్లో ఉన్నాడు. ప్రైవేట్ హాస్పిటల్స్‌కు సంబంధించి మనం ఒక బిల్లును ఇక్కడ నుండి పాస్ చేసాము. వాళ్లను మానిటరింగ్ చెయ్యడానికి, తగిన విధంగా రెగ్యులేట్ చెయ్యడానికి ఏదైనా చేస్తారా లేదా? అట్లాగే మన జిల్లా ఉంది. మన జిల్లాకు సంబంధించి ప్రాథమికంగా గుండెకు సంబంధించి వైద్యం చెయ్యడానికి, వివిధ జిల్లాలలో కూడా డాక్టర్లను ప్రైవేట్‌గా గవర్నమెంట్ హాస్పిటల్స్ నుండి సేవలు అందించడం వల్ల సెంట్రలైజ్ కాదు, ఎక్కువ రద్దీ పెరగదు. అటువంటిది ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం ఏమైనా సిద్ధంగా ఉందా? గుండె జబ్బులకు సంబంధించి ఆభరణం లాగ, ప్రచారం లాగ కాకుండా తగిన విధంగా చెయ్యవలసిన అవసరం ఉందని తమరి ద్వారా కోరుతూ తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం చిన్నపిల్లలకు సంబంధించిన గుండె ఆపరేషన్లు చేయించడానికి తీసుకున్న ఈ నిర్ణయానికి మా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇప్పటివరకూ గుండె జబ్బుతో బాధపడుతున్న పిల్లలను దాదాపు పన్నెండు వేల మందిని గుర్తించామని ఇందులో ఆరు వేల మందికి శస్త్రి చికిత్స ద్వారా మందుల ద్వారా నయం అయ్యేటట్లు ట్రీట్‌మెంట్ ఇప్పించామని ప్రభుత్వ స్టేట్‌మెంట్‌లో చెప్పడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేద వాళ్లకు శస్త్ర చికిత్స గురించి తెలియయడం లేదు. ఎక్కడకు వెళ్లాలో, ఎక్కడ నమోదు చేసుకోవాలో, ఎక్కడ వైద్య పరీక్షలు చేయించుకోవాలో తెలియక గ్రామీణ ప్రాంతాలలోని వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ నోట్‌లో ఏమి చెప్పారు. సమీపంలోని రీజనల్ కార్డియాక్ సెల్‌కి టెస్టులకు వెళ్లాలని చెప్పారు. వాస్తవానికి గ్రామీణ ప్రాంతాలోని పేద వాళ్లకు ఎక్కడికి వెళ్లి శస్త్రచికిత్స చేయించుకోవాలో తెలియక వెనుదిరిగిపోతున్నారు. చాలా మంది వైద్య పరీక్షలు చేయించుకున్న తరువాత, నమోదు చేయించుకున్న తరువాత అనేక హాస్పటల్స్ తిప్పుతున్నారు. నిమ్స్ హాస్పిటల్‌కి వెళ్తే గాంధి హాస్పిటల్‌కు వెళ్లమంటున్నారు, గాంధి హాస్పిటల్‌కి వెళ్తే ఉస్మానియాకు వెళ్లమని చెబుతున్నారు. ఈ జబ్బుతో బాధపడుతున్న బాలబాలికలను విపరీతంగా తిప్పుకోవడం వల్ల అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. పరీక్షలు నిర్వహించిన తరువాత గుండె జబ్బుతో బాధపడుతున్న బాలబాలికలను గుర్తించిన తరువాత వైద్యులు గాని ప్రభుత్వం గాని వెంటనే శస్త్రచికిత్సలు చెయ్యడానికి ఆలోచించాలి. మా దగ్గరకు అనేక మంది బాలబాలికలు వస్తున్నారు, జబ్బుతో బాధపడుతూ తిరుగుతున్నారు. ఎక్కువ రోజులు తిరిగితే బ్రతకలేరు, తొందరగా ఆపరేషన్ చెయ్యాలని వైద్యులు ఒక పక్క చెబుతున్నారు. బెడ్స్ ఖాళీగా లేవని, మా టార్గెట్ అయిపోయిందని వైద్యులు అనేక మంది వాళ్లను అడ్మిట్ చేసుకోకుండా ఇబ్బందులు పెట్టిన సందర్భాలున్నాయి. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం గత సంవత్సరం పన్నెండు కోట్ల తొంభై ఏడు లక్షల రూపాయలు కేటాయించారు. ఈసారి రెండితలు పెంచారు. 25 కోట్లు చేశారు. చాలా మంచి పరిణామం. అయితే, దీంట్లో ఉన్న లోటుపాట్లను గుర్తించాలి. జబ్బులు గుర్తించిన వారు ఎవరైతే ఉన్నారో, వారికి తొందరగా ట్రీట్‌మెంట్ చేసే విధంగా ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను.

ఎక్విప్‌మెంట్స్, సిబ్బంది కొరత  ఉంటుందని చాలా మంది వైద్యులు చెబుతున్నారు. ఎక్విప్‌మెంట్‌తోబాటు సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. ఎవరైతే గుండెజబ్బుతో బాధపడుతున్న బాలబాలికలున్నారో వాళ్లకు వెంటనే వైద్య సహాయం అందించాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అనేక మంది పేద పిల్లలు గుండె జబ్బులతో చిన్న చిన్న హాస్పిటల్స్‌కి వెళ్తున్నారు. వాళ్లకు సరైన పరీక్షలు నిర్వహించడం లేదు. జబ్బు ఏమిటో తెలియడం లేదు. ఒక వేళ ఆ జబ్బు తెలిసినా ఎక్కడికి వెళ్లి నమోదు చేసుకోవాలో తెలియడం లేదు. ఎక్కడ ఉచిత గుండె ఆపరేషన్లు చేయిస్తున్నారో అర్థం కాకఇబ్బంది పడుతున్నారు. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలకు, ప్రచారం చేయించాలని కోరుతున్నాను. పి.హెచ్.సిలలో ప్రభుత్వ డాక్టర్ల ద్వారా ప్రచారం చేయించడం ద్వారా, నమోదు చేసుకోడానికి వీలున్న ప్రాంతాలను గుర్తించడం ద్వారా ఎక్కువ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో దీనికి నమోదు చేసుకునే విధంగా ప్రయత్నం చెయ్యాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.30

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, చిన్న పిల్లల గుండె జబ్బులకు సంబంధించిన ఉద్యమంలో ముందుగా టీవీ9, ఆ తరువాత ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీ మంద కృష్ణ మాదిగతోబాటు నేను కూడా ఆ ఉద్యమంలో ప్రారంభం నుంచి ఇన్‌వాల్వ్ అయిన విషయాన్ని మీద్వారా సభకు తెలియజేసుకుంటూ 2004వ సంవత్సరం ఆగస్టు 7,8 తేదీలలో ఈ ఉద్యమం జరిగిన తరువాత ప్రభుత్వం చాలా సానుకూలంగా ముందుకు వచ్చి చిన్న పిల్లలకు హృద్రోగ చికిత్సకు సంబంధించిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావడం నిజంగా అభినందించవలసిన విషయం . అప్పుడు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్రభుత్వానికి ఇచ్చిన ఒరిజినల్ కాపీ కూడా నా దగ్గర ఉంది. ఆ నివేదికను చూస్తే జనాభాలో సుమారు 8 శాతం పిల్లలు ఈ రకమైన గుండె జబ్బులతో జన్మిస్తున్నారని చెప్పడం జరిగింది. అందువలన ఆపరేషన్ చేయాల్సిన వారు చాలా మంది ఉన్నారని ప్రభుత్వం చెప్పింది. ఆ తరువాత రెండు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగారు కూడా పత్రికా ప్రకటనల్లో చెప్పారు. ఆ ప్రకటనల్లో గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలు సుమారు రెండు లక్షల మంది ఉన్నారని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

ఇప్పుడు వీరికి అందిస్తున్న చికిత్స విషయానికి వస్తే బాల బాలికల్లో పన్నెండు సంవత్సరాల వయస్సు వరకే చికిత్స అందిస్తున్నారు. ఈ వయోపరిమితిని పదహారు సంవత్సరాలకు పొడిగిస్తే బాగుంటుందని నా అభిప్రాయం . ఎందుకంటే ఉద్యమంద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చినప్పుడు బాల బాలికల వయస్సు పన్నెండు సంవత్సరాలున్నా కూడా వారు ఇప్పుడు పద్నాలుగు, పదిహేను సంవత్సరాల వయస్సుకు వచ్చి ఉంటారు. వారిలో చాలా మంది బాల బాలికలకు ఇంతవరకు చికిత్స అందలేదు కావున ఈ వయోపరిమితిని పెంచితే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానకి తెలియజేస్తున్నాను. చాలా మంది ఈ విషయమై నావద్దకు వస్తున్నందువలన ఈ విషయం తెలుస్తున్నది. బాలబాలికల హృద్రోగ చికిత్సల గురించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొంత మొత్తం ఇస్తున్నారు గానీ ఆ మొత్తం సరిపోక కొంతమంది పిల్లలు ఆపరేషన్ చేయించుకోలేకపోతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. ఉదాహరణకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొంత మొత్తం ఇచ్చినప్పటికీ ఆపరేషన్ చేయించుకోలేనివారు చాలా మంది ఉన్నారు. 2004లో మంద కృష్ణ మాదిగ ఈ ఉద్యమం నిర్వహించినప్పుడు కరీంనగర్ జిల్లాకు చెందిన శోభన్ అనే బాలుడు సరైన సమయంలో చికిత్స అందకపోవడంతో చనిపోయాడు. కానీ అతనికి అప్పటికే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి యాభై వేల రూపాయలు చికిత్సకోసం మంజూరైనది. అతని తల్లిదండ్రుల వద్ద ఆ బాలుని చికిత్సకు

అవసరమైన డబ్బులు సరిపడినంత మొత్తంలో లేకపోవడంతో ఆ బాలుడు బలైన విషయాన్ని మీద్వారా వైద్య, ఆరోగ్య శాఖమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఆ విధంగా చాలా మంది పిల్లలు బాధపడుతున్నారనే విషయం ప్రభుత్వం ఆలోచించాలి.

గత సంవత్సరం అసెంబ్లీ సమావేశాలలో అనగా 31.8.2006న నేను ఈ ప్రస్తావన తెచ్చినప్పుడు గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలందరికీ ఆపరేషన్లు నిర్వహించడంకోసం ప్రభుత్వ బోధనాసుపత్రులను అప్‌గ్రేడ్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున ఆ హామీని ఎప్పటిలోగా అమలుపరుస్తారని నేను ఆ రోజున ప్రశ్నిస్తే వైద్య, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ రోశయ్యగారు సుమారు ఆరు నెలల్లో అమలుచేస్తామని చెప్పారు. 2006లో చెప్పారు, ఇప్పుడు మనం 2007 వ సంవత్సరంలో ఉన్నాం . వారు చెప్పిన ప్రకారం ఇప్పటికే ఆరు నెలలు పూర్తి అయింది. మన రాష్ట్రంలో బోధనాసుపత్రులు సుమారు పదకొండు ఉన్నాయి కావున ప్రభుత్వం హామీ మేరకు ఈ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ ఉద్యమం జరిగినప్పుడు ఒక్కొక్క బోధనాసుపత్రికి రెండు కోట్ల రూపాయలు చొప్పున సుమారు ఇరవై కోట్లు కేటాయించినచో వాటిని అప్‌గ్రేడ్ చేయడానికి అవకాశముంటుందని చెప్పడం జరిగింది. కనీసం కొన్ని ఆసుపత్రులైనా అప్‌గ్రేడ్ చేయమని మీ ద్వారా కోరుతున్నాను.

( బెల్)

అధ్యక్షా, రెండు, మూడు సూచనలున్నాయి కావున కొంత సమయం కేటాయించమని కోరుతున్నాను. ఈ బోధనాసుపత్రుల్లో ఆపరేషన్స్ నిర్వహించడంకోసం వాటిని ఇఅప్‌గ్రేడ్ చేయాలి. అదే విధంగా శస్త్రచికిత్సలు నిర్వహించడానికి అవసరమైన సూపర్ స్పెషలైజేషన్ కోర్సులను అన్ని బోధనా ఆసుపత్రులలో పెట్టాలని కోరుతున్నాను. ఈ ఉద్యమంతో నాకు ఉన్న అనుబంధం దృష్ట్యా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను. చిన్నారులకు హృద్రోగ చికిత్సలు నిర్వహించే ఆసుపత్రులలో ప్రభుత్వ డాక్టర్లు, ఇతర సాంకేతిక సిబ్బందికి శస్త్ర చికిత్సలు నిర్వహించడంలో వారికి ట్రైనింగ్ కోసం ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆపరేషన్స్ నిర్వహించడంకోసం బయట ప్రాంతాల నుంచి అనగా ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు నుంచి డాక్టర్లు రావడానికి సిద్ధంగా ఉన్నారు. అలా ఆసక్తి ఉన్నవారి సేవలను కూడా ఉపయోగించుకోమని మంత్రిగారికి గతంలో చెప్పడం జరిగింది. ఆ విషయంలో ప్రభుత్వాసుపత్రులలో ఏ రకంగా చేయవచ్చో ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి సహాయ నిధికి చాలా పెద్ద మొత్తంలో విరాళాలు వస్తున్నాయి. విరాళాలకోసం ప్రకటనలివ్వడంతో చాలా పెద్దమొత్తంలో వచ్చిన విరాళాలను ప్రత్యేక అకౌంట్‌లో పెట్టాలి. ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇచ్చిన డబ్బును దానిలో కలుపుతున్నారు. చిన్నపిల్లల హృద్రోగ చికిత్సకు వచ్చిన మొత్తం ఎంతో తెలియడంలేదు. అలా వచ్చిన మొత్తాన్ని ప్రత్యేక అకౌంట్ తెరచి అందులో జమచేయాలి. బ్రూవరీస్ కార్పోరేషన్ పన్నులో నుంచి కూడా ఒక శాతం వస్తుంది, ఆ డబ్బును కూడా ప్రత్యేక ఖాతాలో జమచేయాలి. ఈ విధంగా సుహరు పదిహేను, ఇరవై కోట్ల రూపాయల మొత్తం వస్తుంది.

(బెల్)

అధ్యక్షా, ప్రభుత్వానికి అవసరమైన విషయాలే మాట్లాడుతున్నాను. ఆపరేషన్ నిర్వహించిన తరువాత ప్రైవేట్ ఆసుపత్రులు చిన్న పిల్లలను మరలా పరీక్షించడంలేదు. వారిని అలా వదలివేస్తున్నారు. ఆపరేషన్ తర్వాత కూడా వారికి రెండు, మూడు సార్లు ట్రీట్‌మెంట్ అవసరముంటుంది. ప్రైవేట్ ఆసుపత్రులు ఆపరేషన్లవరకే నిర్వహించి తదనంతర చికిత్సతో మాకు సంబంధం లేదని ఆ పేషెంట్స్‌కు చెబుతున్నారు. ఆపరేషన్ల తరువాత కూడా డాక్టరును సంప్రదించడం అవసరమవుతుంది. కావున ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఆ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను.

(బెల్)

కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా ఆర్థిక సహాయం ఇస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని తెచ్చుకొనే విషయంలో ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఆపరేషన్ల అనంతరం చికిత్సను అందించని ఆసుపత్రులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సిందిగా నేను కోరుతున్నాను.

డా.బి.కృష్ణార్జున చౌదరి (ఆలమూరు)ః అధ్యక్షా, బాలలకు హృద్రోగ చికిత్స అందించడానికి ముందుకు వచ్చిన ప్రైవేట్ ఆసుపత్రులు కాంప్లికేటెడ్ కేసులను టేకప్ చేయడంలేదని నా దృష్టికి వచ్చిన విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ASD, VSD లాంటి సింపుల్ కేసులు అలాగే ఇంట్రా కార్డ్ రిపేర్‌లో సేఫ్ కేసులు మాత్రమే టేకప్ చేస్తూ వారికి ఆర్థిక భారం లేని, చాలా తక్కువ వ్యయం అయ్యే కేసులను మాత్రమే వారు చేపడుతూ మిగతా కాంప్లికేటెడ్ కేసులను రెజెక్ట్ చేయడంగానీ, అడ్మిషన్ ఇవ్వకపోవడంగానీ జరుగుతున్నది. కానీ, ఒకటి, రెండు ఆసుపత్రులు మాత్రం చిత్తశుద్ధితో ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. నిమ్స్ ఆసుపత్రిలో కూడా ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా కాంప్లికేటెడ్ కేసులు అనగా Fallatis Tetralogy, Cynotic Heart Diseases, Intra Cardiac Procedures ఇవన్నీ కూడా ఇండికేట్ చేస్తున్నారు. నిమ్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ డెవలప్ చేసే పరిస్థితి ఉందా? లేదా? ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారు క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. అట్లాగే స్క్రీనింగ్ కోసం కార్డియాలజీ క్యాంప్స్ కండక్ట్ చేస్తున్నారు. it is a usual process. శస్త్రచికిత్సలకోసం పెండింగ్‌లో ఉన్న కేసులు పన్నెండు వేలే కాదు, ఇంకా చాలా ఉన్నాయి. గౌరవసభ్యులు చెప్పినట్లు ఈ కేసులను ఐడెంటిఫై చేయడంకోసం కార్డియాలజీ క్యాంప్స్ కండక్ట్ చేసి స్క్రీనింగ్ చేసి దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలలోని హృద్రోగులను గుర్తించి వారినందరినీ మొబిలైజ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే భారతదేశంలో కాదు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డిగారు ఒక మంచి కార్యక్రమం మొదలుపెట్టారు. It is absolutely God's gift. దేవుడే ఆయన మనసులో ప్రవేశించి ఈ కార్యక్రమం చేపట్టే విధంగా చేశారు. దానికి తగినట్లుగా ఈ కార్యక్రమం దేని గురించి ప్లాన్ చేశారో దానిగురించే ఈ కార్యక్రమం అమలుపరుస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ విషయం మొదట నా దృష్టికి వచ్చినప్పుడు ఈ కార్యక్రమం కష్టమవుతుంది అన్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా కడపలో కండక్ట్ చేసి నాలుగు వందల కేసులు సమర్థంగా నిర్వహించినపుడు సుమారు మూడు, నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేద్దాం, It is not a burden for us, it gives good results అని ముఖ్యమంత్రిగారు అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ముఖ్యమంత్రిగారు భావించి ఏవిధమైన చిత్తశుద్ధితో అమలుచేస్తున్నారో దానికి తగినట్లుగా కార్పోరేట్ ఆసుపత్రులు కూడా ప్రభుత్వం నుంచి బెనిఫిట్స్ పొందుతున్నందున సింపుల్ కేసులు మాత్రమే కాకుండా కాంప్లికేటెడ్ కేసులు కూడా చేస్తూ వారు మొత్తం ఎన్ని కేసులు చేస్తున్నారనే డేటా ప్రభుత్వానికి రావాలి.

ను 12.40

డెఫినెట్‌గా ఆ డేటా మనకు రావాలి. అలాగే నాకు తెలిసి కార్డియాక్ సర్జరీస్ గురించి నిమ్స్‌లో రెండు మూడు నెలలు పడిగాపులు కాస్తున్నట్లు నా దృష్టికి రావడం జరిగింది. మా ప్రాంతం నుంచి వస్తారు. వారిని చూడడానికి వెళుతుంటాము. రెండు నెలలైనా ఇంకా చేయడం లేదు అంటున్నారు. ఎందుకు నిమ్స్‌లోఆ విధంగా డిలే అవుతున్నదో కూడా ఒకసారి పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. ఇది ఒక పెద్ద కార్యక్రమం. ఈ మంచి కార్యక్రమాన్ని మానిటర్ చేయడానికి ఒక కమిటీ వేసి ఎక్కడెక్కడ లాప్సెస్ ఉన్నాయో అని గౌరవ మంత్రి గారు దృష్టి పెట్టి చేయవలసిందిగా కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ జేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ చాలా మంచి సలహాలు ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అందరు కూడా ఇది ఒక మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది అనే మాట కూడా చెప్పడం వారికి నేను కృతజ్ఞత చెబుతున్నాను. కొంత డిలే ఉంది. టూ ఇయర్స్ అయింది. త్రీ ఇయర్స్ అయింది ఇంకా ఎప్పుడు అనే మాట కూడా వినపడింది. సర్ తమరికి గుర్తు చేస్తున్నాను. 7, 8 తేదీలలో ఆగస్టు 2004 న హైదరాబాదులో ఉద్యమం జరిగింది. తమరు గుర్తు పెట్టుకోవాలి. 7, 8 ఆగస్టులోనే ఉద్యమం జరిగితే 24 స్క్రీనింగ్ క్యాంపులను ఆగస్టు మాసంలోనే వివిధ జిల్లాల్లో నిర్వహించడం జరిగింది. 11-8, 14-8, 16-8, 22-8, 23-8 మొత్తం కూడా ఆగస్టు ఎండింగ్ లోపల అంటే ఈ ర్యాలీ జరిగి గవర్నమెంట్ దీనికి ఒక డెసిషన్ తీసుకుని without wasting any time ఇంత క్విక్‌గా గవర్నమెంట్ యాక్ట్ చేసిన ప్రోగ్రామ్ హెల్త్ ప్రోగ్రామే కాదు మరి ఏ ప్రోగ్రామ్ ఉన్నదీ అని చెప్పే సాహసం నాకు లేదు. అంత ఇమీడియట్‌గా యాక్ట్ చేయడం మొత్తం మీద 7553 మందిని స్క్రీన్ చేయడం 6308 మందిని ఐడెంటిఫై చేయడం జరిగింది. మామూలుగా అందులో 5500 మంది they required surgery or intervention అని తేలింది. రెండవ మేజర్ క్యాంప్ కూడా స్క్రీనింగ్ క్యాంప్ 44 సెంటర్స్‌లో 2006, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో జరిగింది. దీనిలో కూడా 6210 మంది పిల్లలను చూచారు. కార్డియాక్ డిసీజెస్ తో ఉన్నారని డిటెక్ట్ చేశారు. ఇది అక్టోబరు 2006 నుంచీ ఇవ్వాళ్టి వరకు వీరిలో 957 మంది ఇంటర్‌వెన్షన్స్ అంటే సెకండ్ క్యాంప్‌లో వచ్చిన వారు. నేను మనవి చేసేది చాలా పెద్ద ప్రోగ్రామ్, కొత్త ప్రోగ్రామ్ చాలా క్రిటికల్‌గా ఉన్న ప్రోగ్రామ్. పెద్ద వారికి గుండె ఆపరేషన్ చేయడం కూడా కొంచెం సులభం అయింది. చిన్న పిల్లలు, 12 సంవత్సరాల లోపు పిల్లలకు చేయడం ఎంత సంక్లిష్టంగా ఉంటుందో గౌరవ మిత్రులందరికీ కూడా తెలుసు. అంతే కాకుండా ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఎన్ని జరిగాయి అన్నారు. హాస్పిటల్‌వైజ్‌గా నా దగ్గర లిస్టు ఉన్నా కూడా లాస్ట్ ఇయర్ ఎంత చేశాము? ఈ ఇయర్ ఎంత చేశాము, బిల్లులు పేమెంట్ ఇవన్నీ కూడా చాలా వివరాలు ఉన్నాయి. కానీ ఓవరాల్‌గా 3869 మందికి ప్రైవేట్ హాస్పిటల్స్‌లో సర్జరీ కానీ ఇంటర్‌వెన్షన్ కానీ చేయడం జరిగింది. గవర్నమెంట్ హాస్పిటల్‌లో 2318 మందికి అయ్యాయి. ఇంకా కొనసాగుతోంది. దీనిలో అందరూ చెప్పిన ఒక మేజర్ మాట ఉంది. ముఖ్యంగా విజయరామారావు గారు చెప్పినటువంటిది డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ లేదు అని చెప్పాను అన్నారు. అది నేను ఏ సందర్భంలో కూడా చెప్పలేదు. పదే పదే ఈ వేదిక నుంచీ ఎన్నడూ లేనంత విధంగా ఉదాహరణకు డెంటల్ డాక్టర్స్ 13 సంవత్సరాల తరువాత రెగ్యులర్ పే స్కేల్ మీద ఇటీవల మాత్రమే నియామకాలు జరిగాయి కానీ అంతకు ముందు 13 సంవత్సరాలుగా ఎప్పుడూ జరగలేదు. కనుక జరగలేదు అని నేను ఎక్కడా చెప్పలేదు. బహుశా వారు ఇన్‌ఫర్మేషన్ ఏది బేస్ చేసుకుని చెప్పారో తెలియదు. చేస్తున్నాము. అయితే ఒక మాట వాస్తవం. మనం ఇస్తున్నటువంటి సాలరీస్ వారికి సంతృప్తికరంగా లేవు. యు.జి.సి స్కేల్స్ ఇవ్వడంలో ప్రధాన ఉద్దేశ్యం ఆకర్షణీ

యంగా వారు అడిగినంత ఇవ్వలేకపోయినా కొంతయినా పెంచితే కొంతమందైనా చేరతారు. లేదా ఇక్కడున్న టువంటి వారయినా బయటకు వెళ్లకుండా ఉంటారు అని ఒక ప్రయత్నం చేశాము. ఆ ప్రయత్నం సత్ఫలితా లను ఇస్తున్నది అన్న మాట సంతోషంగా ఈ శాసన సభకు పెద్దలు నర్సింహయ్య గారికి మిగిలిన వారికి అందరికీ మనవి చేస్తున్నాను. సర్ నాతో ఒకరిద్దరు ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ వారు చెప్పారు. మామూలుగా మీ స్కేల్ ఇస్తున్నంతవరకూ కూడా మీ దగ్గర నుంచీ ఆరుగురు వచ్చారు. యు.జి.సి స్కేల్స్ ఎప్పుడైతే ఎనౌన్స్ చేశారో మా దగ్గర నుంచీ నలుగురు వెళ్లిపోయారండీ అని ఒకాయన, ఇంకొకాయన మా దగ్గరకు ఇద్దరు వచ్చారు, ఇద్దరూ మొన్ననే మీ దగ్గరకు వచ్చారండి అని చెప్పారు. ఇలాంటి అనుభవాలు కూడా ఉన్నాయి. కనుక యు.జి.సి స్కేల్ ఇవ్వడం అన్నది ఈ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వనిది మనం ఇస్తున్నాము. ఇవన్నీ కూడా over night న అసలు కొరత అంటూ లేకుండా పోదు. డాక్టర్లు సర్జరీ చేస్తారు. తరువాత పోస్ట్ ఆపరే టివ్ కేర్ ప్రధానంగా స్టాఫ్ నర్స్, నర్సులపైన ఆధారపడి ఉంటుంది. వారు కూడా క్వాలిఫైడ్ పీపుల్ కావాలి. రెగ్యులర్ పే స్కేల్ మీద వారిని కూడా చాలా మందిని అపాయింట్ చేస్తున్నాము. వారిలో మరి కొంత మందిని పి.హెచ్.సి లలో కానీ అక్కడ కానీ పని చేయడానికి కొంత కాంట్రాక్ట్ బేసిస్ మీద చేస్తున్న మాట వాస్తవం. సో, డాక్టర్ల రిక్రూట్‌మెంట్ కానీ, టెక్నీషియన్స్ రిక్రూట్‌మెంట్ కానీ, పారా మెడికల్ స్టాఫ్ కానీ అన్నీ కూడా నిరంతరం ప్రయతనం చేస్తూ ఉన్నాము. ఒక మంచి మాట నర్సింహయ్య గారు కానీ విజయరామారావు గారు కానీ అసలు ఈ డిసీజ్ రాకుండా ప్రివెంట్ చేయడానికి ఏమైనా మార్గాలు ఉన్నాయా అని అడిగారు. బహుశా నాకు తెలిసి నంతవరకూ దాని మీద పరిశోధనలు జరుగుతున్నట్లు విన్నాను కానీ ఇంతవరకు ఈ వ్యాధి సోకకుండా నిరో ధించడానికి వ్యాక్సిన్ కానీ మరొకటి కానీ కనుక్కున్నట్లు లేదు. ఉదాహరణకు పోలియో ఉంది. పోలియో డ్రాప్స్ వేస్తే పిల్లలకు పోలియో రాకుండా నివారించుకోగలుగుతున్నాము. సక్సెస్‌ఫుల్ ప్రోగ్రామ్. అలాగే హార్ట్ డిసీ జెస్ రాకుండా ఇంతవరకు ఏ వ్యాక్సిన్ ఉన్నట్లుగా ప్రపంచంలో నేను ఎక్కడా వినలేదు. అయినా కూడా ఏమైనా అవకాశం ఉందా అని సంపన్న దేశాలు ప్రయత్నం చేస్తున్నాయి. ఆ ప్రయోగ ఫలితాలు తెలిసిన తరువాత మనం కూడా ఏదైనా చేయవచ్చు. బహుశా నేను అనుకుంటున్నాను అధ్యక్షా, డాక్టర్ గారు కాబట్టి విజయరామారావు గారు చెప్పాలి. మన ల్యాబ్స్‌లో కానీ, హాస్పిటల్స్‌లో కానీ అలాంటి వ్యాక్సిన్ కోసం ప్రయత్నం చేయడం ఎంతవ రకూ సాధ్యమో నాకు తెలియదు.

డా. బి. కృష్ణార్జున చౌదరి:- రుమాటిక్ హార్ట్ డిసీజెస్.

శ్రీ కె. రోశయ్య:- విజయరామారావు గారు, కృష్ణార్జున చౌదరి గారు ఇద్దరూ కూడా డాక్టర్లు. ఇది మీకు ఉన్న అనుభవంలో సాధ్యం అవుతుంది అని మీకు ఉంటే దయచేసి in writing ఇవ్వండి. నేను కన్సర్న్డ్ ఆఫీసర్స్‌తో కూర్చుని ఎగ్జామిన్ చేయమని కోరతాను. అవకాశం ఉంటే ఆ అవకాశం వదిలిపెట్టే ప్రశ్న లేదు. లేని అవకాశం ఇక్కడ కల్పిస్తాను అని మాట తప్పడం, తెలియకుండా చెప్పడం సవ్యం కాదు. In writing ఇవ్వండి. ఇది సాధ్యం ఈ రకంగా ప్రివెంట్ చేయవచ్చు, ఆ మెడిసిన్ ఎలా చేయవచ్చో ఆ ఇద్దరూ డాక్టర్లు ఉన్నారు. వారే కాదు ఇక్కడ ఇంకా చాలా మంది ఉన్నారు. మీ సలహాలు ఇవ్వండి అని కోరుతున్నాను. మొత్తం మీద ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించినంత వరకు సి. ఎమ్ రిలీఫ్ ఫండ్ కూడా మెన్షన్ చేశారు. సి.ఎమ్ రిలీఫ్ ఫండ్ ఈ రాష్ట్రంలో నాకు తెలిసినంతవంకు 50 సంవత్సరాలుగా ఒక కార్యకర్తగా చూస్తున్నాను. ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో సి.ఎమ్స్ రిలీఫ్ ఫండ్ ఇంత పెద్ద ఎత్తున, ఇంత ఉదారంగా ఇదివరలో ఎక్కడా కూడా ఇచ్చి ఎరు గరు. బహుశా భవిష్యత్తులో కూడా అంత ధైర్యం చేసి ఇవ్వడం సాధ్యం అయ్యే మాట కాదు.

కిషన్ రెడ్డి గారు ఒక మాట చెప్పారు. చిల్డ్రన్ హార్ట్ డిసీజెస్ ప్రత్యేకంగా డొనేషన్స్ కొన్ని వస్తున్నాయి. వాటిని ఒక సపరేట్ అకౌంట్ పెట్టాలి. సర్. సి.ఎమ్స్ రిలీఫ్ ఫండ్ ఎకౌంట్ అన్నది actually Finance Department Management క్రింద రాదు. అది ఒక సపరేట్ హెడ్‌లో వస్తుంది. అది సపరేట్‌గా డిస్ట్రిబ్యూట్ అవుతుంది. ఈ posibility చిల్డ్రన్స్ హార్ట్ డిసీజెస్ పేరుతో ఎక్కడి నుం చి అయినా డొనేషన్స్ వస్తే వచ్చేదానికి ఆస్కారం ఉంటే ప్రయత్నం కూడా చేసి సపరేట్ అకౌంట్ పెట్టడానికి ఏమైనా వీలు ఉంటే అది కూడా ప్రయత్నం చేద్దాము.

అందుకని అట్లా సాధ్యం అవుతుంది అని విచారణ చేయకుండా నేను చెప్పలేను. Financial constraint కానే కాదు. యాక్చ్యుయల్‌గా స్క్రీన్ చేసి ఇంటర్‌వెన్షన్ కానీ, సర్జరీ కానీ చేయవలసిన చోట బిల్స్ సెటిల్‌మెంట్ కొంచెం ఆలస్యం కావడమే తప్ప యాక్చ్యుయల్‌గా లాస్టియర్ ప్రొవిజన్ రు.8.00 కోట్లు ఉంటే ఇప్ప టివరకు రు.12.97 కోట్లో ఎంతో ఇచ్చాము. ఇంకో రు.7.00 కోట్లకు బిల్స్ పెండింగ్ ఉన్నాయి. They will be paid. కంపైలేషన్, సెటిల్‌మెంట్ తప్ప there is no death of money for this particular cause. 2007-2008 లో ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని రు.25 కోట్లు ప్రొవైడ్ చేయడం జరిగింది. అధ్యక్షా, దీనిలో నాలెడ్జ్ ఉన్న సర్జన్స్ కావాలి. నేను నూటికి నూరు పాళ్లు అంగీకరిస్తున్నాను. క్వాలిఫైడ్ సర్జన్స్ కొరత చాలా పెద్ద ఎత్తున ఉంది. వారి గురించి నేను ఒక రోజు మార్కెట్లో వెళ్లి సంపాదించుకోగలిగిన డాక్టర్లు ఉన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వస్తారని ఎవరో మిత్రులు చెప్పారు. వస్తే We welcome them. I will go to Airport with a bunch of flowers. నేను వెల్‌కమ్ చేయడానికి నాకు అభ్యంతరం లేదు. లేదూ మన రాష్ట్రంలో ఎవైల బుల్‌గా ఉన్నటువంటి వారిని – సర్ ఇప్పుడు ఉన్న పే స్కేల్స్, ఆ పే బిల్స్ ఆ గోలలోకి వెళితే ఆ సబ్జెక్ట్ డీవియేట్ అవుతుంది. ఒక్క డాక్టర్స్ కమ్యూనిటీకి పే స్కేల్స్ రైజ్ చేయడం సాధ్యం అవుతుందా? విజయరామారావు గారు డాక్టరు. నేను వారిని అడుగుతున్నాను. ఇప్పుడిస్తున్న స్కేల్స్ చాలడం లేదు అంటున్నారు. ఒక డాక్టర్‌ని తయారు చేసుకోవడానికి ఇవ్వాళ ఉదయం ప్రశ్నకు జవాబు చెప్పి ఉంటే చాలా వివరంగా జవాబు చెప్పేవాడిని. ఏ రాష్ట్రంలో ఎంత అంచనా వేస్తున్నారు? సుప్రీంకోర్టు జడ్జిమెంట్స్ ఎంత అంచనా వేసి చెప్పాయి? కమిటీస్ స్టడీ చేసి ఒక ఎమ్.బి.బి.ఎస్ కోర్సు పూర్తి చేసి డాక్టర్‌ను తయారు చేయడానికి 5 సంవత్సరాలు ఎంత ఖర్చు పెట్టవలసి వస్తుంది? అలాగే పి. జి కి ఎంత ఖర్చు పెట్టవలసి వస్తుంది? ఇదివరకు పి.జి పూర్తి చేసిన తరువాత వారు ఇక్కడ విధిగా గవర్నమెంట్ సర్వీస్ చేయాలని కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉన్నాయి. ఏదో నామినల్‌గా రు.2.00 లక్షలు పెట్టారు. అనేక రాష్ట్రాలలో in service candidates P.G పూర్తి చేసిన తరువాత 5 సంవ త్సరాలైనా గవర్నమెంట్ సర్వీస్ చేయాలి. అలా చేయకపోతే రు. 20 లక్షలైనా, 30 లక్షలైనా పెనాల్టీ కట్టాలని పక్క రాష్ట్రాలలో ఉంది.

మ. 1250

సమ్‌హౌ మన రాష్ట్రంలో అటువంటి విధానం ఆలోచించలేదు. 2006లో ఈ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి యిన్ సర్వీస్ క్యాండిడేట్‌గా పిజి ఎంట్రన్స్ యివ్వడానికి అతనికి 8 సంవత్సరాల సర్వీస్ వుండాలని, పిజి 3 సంవత్సరాలు పోను 5 సంవత్సరాల గవర్నమెంట్ సర్వీస్ వుండాలని నిబంధన పెట్టడం జరిగింది. ఆవిధంగా చేయకుండా వెళ్లిపోయే పక్షంలో రు. 20 లక్షల పెనాల్టీ మరియు యిన్ సర్వీస్ క్యాండిడేట్‌గా మనం చెల్లించిన జీతాలు అన్నీ అతను కట్టి వెళ్లిపోవాలి. మధ్యలో కోర్స్ వదులుకున్నా, పిజి చేసిన తరువాత లండనో, అమెరికానో వెళ్లిపోతానన్నా ఈ కండిషన్ పెట్టండి నెంబర్ పెరగడానికి. ఇది గ్రాడ్యుయల్‌గా పెరుగుతుంది అని 2006 లో పెట్టాము. పిజి కోర్స్ పూర్తి కావాలంటే రెండు సంవత్సరాలు పడుతుంది. మెల్లిమెలిగా చేసుకోగలుగుతాము. 58 సంవత్సరాలకు గవర్నమెంట్ డాక్టర్స్ సర్వీస్ నుండి రిటైర్ అవుతారు. మెడికల్

కౌన్సిల్ ఆఫ్ ఇండియా 65 సంవత్సరాల వరకు వారి సర్వీసెస్ ఉపయోగించుకోవచ్చునని పేర్కొంది. దాన్ని ఆసరాగా తీసుకొని రెడీమేడ్‌గా దొరకకపోతే క్వాలిఫైడ్ డాక్టర్స్ హార్ట్ సర్జరీలో, మిగతా స్పెషాలి టీస్‌లో ఎవైలబుల్‌గా వుంటే కేస్ టు కేస్ నెగోషియేట్ చేసి , వారి పెన్షన్ వారు తీసుకోవడమే కాకుండా యింకా రు. 40 వేలు గవర్నమెంట్‌కు సర్వీస్ చేస్తే యిస్తాము అని చెప్పడం జరిగింది. గవర్నమెంట్ చదువు చదవడం ద్వారా నువ్వు డాక్టర్‌వు అయినావు. అందువల్ల ప్రభుత్వానికి, సమాజానికి రుణం తీర్చుకునే ప్రయత్నం చేయండి అని అడుగుతున్నాము. మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించి 2005-06 కంటే 2006-07 లో రు. 243 కోట్లు ప్లాన్ అండ్ నాన్‌ప్లాన్ క్రింద అదనంగా యివ్వడం జరిగింది. 2007- 08 సంవత్సరంలో రు. 643 కోట్లు అధికంగా ఆర్థిక తోడ్పాటును ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ క్రింద యిస్తున్నాము. డాక్టర్స్ సర్వీస్‌ను ఎట్రాక్టివ్‌గా చేసి వారిని రిటెయిన్ చేయడంలో ఎక్కడా అలసత్వం లేకుండా చేస్తున్నాము. స్పెషల్ ఫండ్ క్రియేషన్ గురించి చెప్పాను. రిక్రూట్‌మెంట్ లేదని విజయరామారావు గారు చెప్పింది కరెక్ట్ కాదు. రిక్రూట్ చేస్తున్నాము. కొన్ని కేటగిరీస్‌కు సంబంధించి యిదివరలో కాంట్రాక్ట్ బేసిస్ మీద వున్న ప్రొసీజర్‌ను కంటిన్యూ చేస్తున్నాము. పర్మనెంట్ పే స్కేల్స్ మీద పెద్ద సంఖ్యలో డాక్టర్స్‌ను రిక్రూట్ చేశాము. డెంటల్ డాక్టర్స్ 220 మందిని 13 సంవత్సరాల గ్యాప్ తరువాత తొలిసారిగా రెగ్యులర్ పే స్కేల్స్‌తో రిక్రూట్ చేసుకున్నాము. అవన్నీ చేస్తున్నాము. మీ అందరి సలహాలను దృష్టిలో పెట్టుకొని ఈ స్కీమును యింప్రూవ్ చేయడానికి , పర్‌ఫెక్ట్‌గా చేయడానికి, ప్రయోజనకరంగా మార్చడానికి చేస్తాము. చిన్న పిల్లల స్క్రీనింగ్ క్యాంప్ పెట్టినప్పుడు క్యాంపుకు వచ్చినవారిని పరిశీలించాము. వీరు కాకుండా యింకా వున్నారు. ముఖ్యమంత్రి గారి ప్రకటనలో 2 లక్షలమంది దాకా వున్నట్లుగా పేర్కొనడం జరిగిందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఇవి అంచనాలు. వున్నారేమో, వుంటే వారందరిని స్క్రీనింగ్ క్యాంపులకు రమ్మనాలి. లేనటువంటి వారికి జబ్బు వున్నట్లుగా చూపించి చేయడం సాధ్యం కాదు. ఈప్రోగ్రామ్ కంటిన్యూ చేస్తాము. ఇంకా పర్‌ఫెక్షన్ తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. ప్రైవేట్ హాస్పిటల్స్ కూడా తగిన ఎక్విప్‌మెంట్ , డాక్టర్స్ వున్నట్లయితే రెవ్యూ చేస్తూ, కంటిన్యుయస్‌గా మానిటర్ చేద్దాము. అందరి సలహాలు, సహాయంతో We will stand as an example in this country with regard to children's heart diseases.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పూర్తిగా చిన్న పిల్లలకు ఆపరేషన్ చేస్తున్నటువంటి సిస్టం రెవ్యూ కోసం గాంధీ హాస్పి టల్, ఉస్మానియా హాస్పిటల్ సూపరింటెండెంట్స్‌తోబాబు హెచ్‌వోడిలు, నిమ్స్‌కు సంబంధంచిన హెచ్‌వోడిని, యింకా వీలుంటే ప్రైవేటు వారిని పిలిచి రెవ్యూ చేద్దాము. ప్రాక్టికల్ డిఫెక్ట్స్‌ను వారినుండి తెలుసుకుంటే మరింత సులువైన పద్ధతుల్లో చేయవచ్చుననేది మా అభిప్రాయం .ప్రభుత్వానికి కొంత సెసులుబాటు అవుతుంది. గమునించండి. అంతే కాకుండా సాధ్యమైనంత త్వరలో ఆల్‌ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య: తమ సలహాలకు ధన్యవాదాలు. తప్పకుండా మరొకసారి కన్వీనియెన్స్ చూసుకొని ప్రైవేట్ మేజర్ హాస్పిటల్స్‌లో యింటర్‌వెన్షన్స్, సర్జరీస్ చేసిన వారిని, యాజమాన్య ప్రతినిధులను, మనకుండే గవర్నమెంట్ హాస్పిటల్స్ అంటే ప్రత్యేకంగా నిమ్స్, ఉస్మానియా , గాంధీ హాస్పిటల్స్ రిప్రెజెంటేటివ్స్‌ను, మీ అందరిని కూర్చోబెట్టి , మీలో వున్న డాక్టర్స్ సలహాలు తీసుకొని, డాక్టర్లు కాకపోయినా రోగుల బాధలు తెలిసిన మీ లాంటి ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకొని సిస్టం యింప్రూవ్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు.

CHAIRMAN: I think we will move on now. The Hon'ble Minister has made a very elaborate and open offer. He is going to discuss the matter with all of you. I think we will leave it here.

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా, మంత్రిగారు డెంటల్ డాక్టర్స్‌ను రిక్రూట్ చేశామని చెప్పారు, చాలా సంతోషం . డెంటల్ డాక్టర్స్‌ను రిక్రూట్ చేసినంతమాత్రాన ప్రయోజనం లేదు. కార్డియాలజీ వార్డులలో కాంట్రాక్ట్ బేసిస్ మీద వున్నారు. కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేసే డాక్టర్స్‌ను రిక్రూట్ చేసుకున్నట్లు కాదు. కాంట్రాక్ట్ డాక్టర్లు ఏ రోజైనా వెళ్లిపోవచ్చు. అందువల్ల రెగ్యులర్ గవర్నమెంట్ సర్వీస్‌లో డాక్టర్లను రిక్రూట్ చేయండి. కార్డియో థిరాసిక్ వార్డ్, పెర్ఫ్యూజనిస్ట్, బాగా ట్రెయిన్ అయిన నర్సింగ్ స్టాఫ్ , వీరందరిని రెగ్యులర్‌గా రిక్రూట్ చేసుకోకుండా కాంట్రాక్ట్ బేసిస్ మీద, ఔట్‌సోర్సింగ్‌కి యిస్తే ఎలా? కాంట్రాక్ట్ బేసిస్ మీద యిచ్చి రిక్రూట్ చేశాము అనడం భావ్యం కాదు. కావలసిన మెడికల్ స్టాఫ్, టెక్నీషియన్స్, డాక్టర్స్, వీరందరిని రిక్రూట్ చేస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లేదు.

శ్రీ కె. రోశయ్య: డాక్టర్ విజయరామారావు పెర్ఫ్యూజనిస్ట్ గురించి చెప్పారు. డిపార్ట్‌మెంట్‌ను ఎగ్జామిన్ చేయమన్నాను. ఇప్పుడు కూడా మీకున్న ఆలోచనలను నోట్ లాగా యిస్తే ఎగ్జామిన్ చేయడానికి అభ్యంతరం లేదు. కార్డియాలజీ డిపార్ట్‌మెంట్‌లో రిక్రూట్‌మెంట్ లేదు అనేది కరెక్ట్ కాదు. కార్డియాలజీ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్ట్ బేసిస్ మీద ఎవరైనా వుంటే వారిని ఒక సిస్టం ద్వారా రెగ్యులరైజ్ చేయడానికి అభ్యంతరం లేదు. దయచేసి మీరు ఇలాంటివి తెలిసినవి చెప్పండి. కేస్ టు కేస్ ఎగ్జామిన్ చేసి I will examine case by case and come back to you for your suggestions. కాంట్రాక్ట్ బేసిస్ మీద వున్న వారిని రెగ్యులరైజ్ చేయడానికి తరచు అడ్వర్‌టైజ్ చేస్తున్నాము. అడ్వర్‌టైజ్ చేసినప్పుడు కాంట్రాక్ట్ బేసిస్ మీద వున్న వారికి 45 శాతం మార్క్స్ కాంట్రాక్ట్ పీరియడ్‌కు ప్రత్యేకంగా యిస్తున్నాము so that they can join in permanant service. ఇంకా వుంటే చెప్పండి. We will enquire.

శ్రీ కె. కళా వెంకటరావు(ఉణుకూరు) : అధ్యక్షా, మంత్రిగారు మీటింగ్ పెడతామన్నారు. రు. 12 కోట్లు రిలీజ్ చేశామని అన్నారు. రు. 7 కోట్లు పే చేయవలసి వున్నదని అన్నారు. రు. 7 కోట్లు ఆపరేషన్స్ చేసిన హాస్పిటల్స్‌కు బకాయిలు వున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. అపోజిషన్ పార్టీస్ వారిని మీటింగ్‌కు పిలిచేంతవరకు ఆగకుండా ఈ ఎమవుంట్‌ను పంపించండి. పేషెంట్స్ కాకినాడకు వెడితే ఏలూరు వెళ్లమని, ఏలూరు వెడితే వైజాగ్ వెళ్లమని అనడానికి కారణం బకాయిలు పెరిగి హాస్పిటల్స్ వారికి యిన్వెస్ట్ చేసే కెపాసిటీ లేకపోవడం . అందువల్ల బకాయిలు రు. 7 కోట్లు ముందు పే చేస్తారా?

శ్రీ కె. రోశయ్య: బిల్స్ సార్టవుంట్ , సెటిల్‌మెంట్ స్టేజ్‌లో వున్నాయి. బిల్స్ ఎంత క్లెయిమ్ చేస్తే అంత స్ట్రెయిట్ ఎవే యాక్సెప్ట్ చేయరు. సిస్టం మీకు తెలుసు కదా.
మ. 100

బిల్స్ స్క్రూటినీ చేసి సెటిల్‌మెంట్ చేసి పేమెంట్ చేస్తాము. ఇటీవల జరిగిన ఒక మీటింగ్‌లో డిలే లేకుండా పేమెంట్స్ చేయవలసిందిగా చెప్పాము. మొట్టమొదట ముఖ్యమంత్రిగారు 20 శాతం తక్కువకు చేయవలసిందిగా చెప్పగా వారు ఉదారంగా తబప్పుకున్నారు. తరువాత ఆ విధంగా చేస్తే తమకు గిట్టుబాటు కావడంలేదని అన్నారు. ఒకె, 20 శాతంట కన్సెషన్ తీసివేసి ఆన్ పార్ విత్ నిమ్స్ చేయండి అన్నాము. ప్రైవేట్

హాస్పిటల్స్ యాజమాన్యాన్ని డబ్బు పే చేయడానికి మరొక రకంగా యిబ్బంది పెట్టడం కాదు. ఒక సిస్టం వుండాలి. క్లెయిమ్ చేసిన బిల్‌కు సంబంధించి మీరు డియంఇతో కూర్చోండి అని చెప్పాము. వారు వచ్చారా అని డియంఇని అడిగితే బిల్ పంపించారు కాని వారు రాలేదు అని చెప్పారు. ఇది మ్యాటర్ ఆఫ్ సెటిల్‌మెంట్ తప్ప There would not be any delay.

CHAIRMAN: We will go on to second 304.

## ''నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్య పరిష్కారానికి కృష్ణా జలాలను కేటాయించుట'' ను గురించి

SRI PONNALA LAKSHMAIAH: Sir, my statement is already there.

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా, నల్గొండ జిల్లా కృష్ణానది పరివాహక ప్రాంతంలో వున్న జిల్లా సర్. ఈ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య విపరీతంగా వుంది . ఈ మధ్య కాలంలో నిరంతరంగా కరువు వుండడం వల్ల ఆ ప్రాంత రైతాంగం, ప్రజలందరు కూడా భూగర్భ జలాలను సాగునీటి కొరకు, త్రాగునీటి కొరకు వాడుతున్నారు. రాష్ట్రంలోని నల్గొండ, ప్రకాశం, వరంగల్ ప్రాంతాలలో భూగర్భ పొరలలో ఫ్లోరైడ్ అత్యధికంగా , ప్రమాణాలను మించి ఎక్కువగా వుంది. దానివల్ల ఆజిల్లా ప్రజానీకం అంతా ఫ్లోరోసిస్ బాధితులుగా మారుతున్నారు. భూగర్భ జలాలను సాగునీటికొరకు వాడుతున్న సందర్భంగా భూమి పొరలలో వున్న ఫ్లోరైడ్ గొట్టపుబావుల ద్వారా పైకి లాగబడి, భూగర్భంలో దాగివున్న ఫ్లోరైడ్ అంతా భూమి పై పొరలలో నిక్షిప్తం కాబడి , భూమి ఉపరితలంలో రెండు అడుగుల దాకా జమ అయినట్లు అధ్యయనం చేసిన డాక్టర్స్ బృందాలు తేల్చిచెప్పడం జరిగింది. దానివల్ల నల్గొండ జిల్లాలో పండించే అన్ని పంటలలో, పండ్లలో, గింజలలో, దినుసులలో, కూరగాయలలో ఫ్లోరైడ్ కంటెంట్ విపరీతంగా వుంది. వాటిని సేవించిన లేదా ఉపయోగించిన ప్రజానీకం ఫ్లోరైడ్ బాధితులుగా మారుతున్నారు. దీన్ని శాశ్వతంగా నివారించాలంటే , నల్గొండ జిల్లాకు ఆనుకొని కృష్ణానది ప్రవహిస్తూ వున్నందున ఆ నీటిని ఉపయోగించుకోవలసి వుంటుంది. కృష్ణా నది ద్వారా కొంత వరద నీరు, కొంత మిగులు జలాలు నల్గొండ జిల్లాను దాటి బయటకు వెళ్లి సముద్రం పాలవుతున్న సందర్భంగా కృష్ణా నదిలో లభ్యం అయ్యే నీటిని నల్గొండ జిల్లా సాగునీటి, త్రాగు నీటి అవసరాలను తీర్చడం కోసం 200 టియంసి నీటిని తక్షణమే శ్రీశైలం జలాశయం ద్వారా తరలించి , నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్య లేకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని టిఆర్‌యస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే యిది విషం . అక్కడి ప్రజలు తమ అజ్ఞానం వల్ల, నిరక్షరాశ్యత వల్ల, అమాయకత్వం వల్ల ఫ్లోరైడ్ నీటిని చిన్న పిల్లలకు త్రాగించడం వల్ల , పండిన పంటను ఉపయోగించడం వల్ల వారంతా ఫ్లోరోసిస్ బాధితులు అవుతున్నారు. ఈ సమస్యను గురించి ఈమధ్య కాలంలో ఒక ఫేమస్ డాక్టర్, నిమ్స్ మాజీ డైరెక్టర్, సీనియర్ సర్జన్ రాజిరెడ్డి అధ్యయనం చేసి తెలియజెప్పింది ఏమంటే యిక్కడ పండిన పంటలో, యిక్కడి ప్రతి దినుసులో ఫ్లోరైడ్ కంటెంట్ అత్యధికంగా వుందనేది. త్రాగునీటిలోనే కాకుండా పండిన పంటలోకూడా ఫ్లోరైడ్ కంటెంట్ వుంది కాబట్టి మనం దీన్ని నివారించాలంటే కృష్ణానది నీటిని సాగునీటి అవసరాలకు, త్రాగునీటి అవసరాలకు ఉపయోగించడం ద్వారా మాత్రమే సాధ్యమని . రాజిరెడ్డిగారు, కొందరు సైంటిస్టులతో కలిసి అధ్యయనం చేసి ఒక నివేదిక యివ్వడం కూడా జరిగింది. అందువల్ల నల్గొండ జిల్లాకు తక్షణమే కృష్ణానదీ జలాలు తరలించవలసిన అవసరం వుంది.

200 టియంసి  కృష్ణ నీటిని శ్రీశైలం రిజర్వాయర్ ద్వారా ఈ జిల్లాకు కేటాయించి ఈ సమస్య శాశ్వత పరిష్కారం కొరకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నేను ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. రాబోయే భావితరం, మన సమాజం  ఆరోగ్యవంతమైన సమాజంగా, పటిష్టమైన సమాజంగా వుంటేనే ఆరోగ్య పరిపుష్టిని అందుకోగలుగుతాము.

మ.1.10

మరి అక్కడ రాబోయే తరాల వాళ్లు ఆరోగ్యవంతంగా ఉండకపోతే, వాళ్లు అన్ని రంగాల్లో వెనుకబడి పోయే అవకాశం ఉంది.  ఇప్పటికే జిల్లాలో  వేలాది మంది వికలాంగులు  అయ్యారు.  భవిష్యత్తులో ఈ సమస్య పరిష్కారం కావాలంటే  కృష్ణా నదీ జలాల్ని నల్గొండ జిల్లాకు సాగు మరియు  తాగునీటి అవసరాలకు సరిపోయేంత  200 టిఎంసిల నీటిని కేటాయించి,  తరలించాలని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) : సార్, నల్గొండ జిల్లాలో దాదాపు 3300 గ్రామాలుంటే, కేంద్ర ప్రభుత్వ జల మండలి నివేదిక ప్రకారం, అందులో మూడవ వంతు గ్రామాలు ఫ్లోరోసిస్ బారిన పడ్డాయని మంత్రిగారి స్టేట్‌మెంట్‌లోనే  ఉంది.    ఈ సమస్య మీద జరిగిన  చాలా ఉద్యమాలు మనం చూశాం. హైదరాబాద్ దాకా వచ్చారు.  ఫ్లోరోసిస్ బాధితుల పరిస్థితుల్ని మనం చూసినపుడు, అవి  నిజంగా మన హృదయాల్ని కదిలించి వేస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు.    నాగార్జునసాగర్ ద్వారా దాదాపు 200 టిఎంసిల తాగునీరు కావాలని గౌరవ సభ్యులు ఇప్పుడే అడగటం జరిగింది.  మంత్రిగారి సమాధానం చూస్తే, మరి ఈనాడు ఉన్న ఇబ్బందుల పరంగా మనం చూసినపుడు, తక్షణమే అక్కడ ఉన్న ప్రజల యొక్క అవసరాలు తీరే విధంగా  లేవు అనేది స్పష్టమవుతున్నది.  సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు లేనట్లుగా మంత్రిగారి సమాధానాన్ని బట్టి తెలుస్తోంది.   ఎందుకంటే,  నాగార్జునసాగర్‌లో 92 టిఎంసిల నీటిని నల్గొండ జిల్లా సాగునీరు మరియు తాగునీరు అవసరాల కోసం కేటాయించామని చెప్పారు.  ఏ.ఎమ్.ఆర్. ప్రాజక్టు తీసుకున్నామని చెప్పారు.  అయితే దాని కింద ఎన్ని టిఎమ్‌సిల నీళ్లు మీరు తాగునీటి కోసం కేటాయించారో  స్పష్టంగా మీరు చెప్పలేదు.  ఎస్.ఎల్.బి.సి. గురించి మీరు ఏమి చెపుతున్నారంటే, 5 సంవత్సరాల్లో ఈ పథకాన్ని, అంటే మీరు 2005 లో ఇస్తే, 2010 నాటికి గాని ఈ పథకం  పూర్తయ్యే పరిస్థితి కావడం లేదు.  2010 లో అవుతుందా, ఆ తర్వాత అవుతుందా అనేది తరువాత చూడాలి.  అలాగే కృష్ణా ఫేజ్ 1 పథకం కింద  దారిలో ఉన్న 172 ఆవాసాలకు ఇచ్చామని చెపుతున్నారు.  అంటే 1122  ఫ్లోరోసిస్ ఆవాసాలు గ్రామాలుంటే, ఇప్పటికీ కూడా  మనకు  అందుబాటులో ఉన్న ప్రాజక్టుల ద్వారా కేవలం 200 గ్రామాలకు కూడా తాగునీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది.    అందువల్ల మిగతా గ్రామాల్లోని ప్రజానీకం, వారి పిల్లలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.   తాగునీటి సరఫరా కోసం ప్రభుత్వం గతంలో ఒక  ప్రత్యేక పథకాన్ని ప్రకటించినట్లుగా గుర్తు.  ఈ సమస్య వెంటనే పరిష్కరించవలసిన సమస్య.    ఎప్పుడో ప్రాజక్టులు పూర్తయి, వాటి ద్వారా లభ్యమయ్యే నీళ్లు  గురించి కాకుండా, నల్గొండ జిల్లాలోని 900 ఫ్లోరోసిస్ బాధిత గ్రామాలకు తాగునీటిని తక్షణమే సరఫరా చేసేందుకు ఒక ప్రత్యేక పథకాన్ని రూపకల్పన చేసే విధంగా ప్రభుత్వం ఏదైనా ఆలోచనతో ఉందా తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఫ్లోరిసిస్ సమస్యకు సంబంధించి మంత్రిగారి స్టేట్‌మెంట్ చూసినపుడు, సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్యలు ఏవయితే తీసుకోవాలో , వాటిని తీసుకుంటున్నట్లుగా అగుపడటం లేదు. ఇంకొకటి సార్, నాబార్డుకు సంబంధించి external aids projects కు సంబంధించిన అమౌంట్స్‌తో మీరు ప్రాజక్టులు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా నల్గొండ జిల్లాకు సంబంధించి ఫ్లోరోసిస్ నివారణ కోసం చురుకైన పనులు సాగుతున్నాయి. నేను ఒకటికి నాలుగుసార్లు చెప్పాను. మా జిల్లా మంత్రి ఇప్పుడు సభలో లేరు. ఇన్‌ఛార్జ్ మంత్రిగారు ఉన్నారు. మీరు ఏర్పాటు చేసినటువంటి, మీరు రిలీజ్ చేసినటువంటి డబ్బులు ఖర్చు కావడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో ఇచ్చి పోయినవి అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీనికి ప్రధానమైన కారణం, సమీక్ష చేసేటప్పుడు కనీసం నెలవారీగా సమీక్ష చేయండి, సంబంధిత ఎమ్.ఎల్.ఏ.లను, ఎం.పి..ని పిలవండి, ఎవరి వైపు నుండి తప్పు ఉన్నా, ఆ తప్పుకు, ఆ ఆలస్యానికి సంబంధించి కారణాలు బయటకు వస్తాయని చెప్పాము. ఎన్నిసార్లు చెప్పినా, అది డిడిఆర్‌సి మీటింగ్‌తో అటే పోతున్నది. మళ్ళీ రావడం లేదు. నల్గొండ జిల్లాకు సంబంధించి ఫ్లోరిన్ పీడ విరుగుడు కోసం ఏర్పాటు చేసిన ప్రాజక్టులు పూర్తి అవడం లేదు. చర్యల్ని పూర్తిగా సమీక్షించి, వాటిని చురుకుగా ఏర్పాటు చేసుకోలేకపోవడం, పరిపాలనా సంబంధమైన లోపము, అన్ని రకాలుగా వైఫల్యంగా ఉంది. రెండవ అంశం ఏమిటంటే, మంత్రిగారు చెపుతున్నారు--నల్గొండ జిల్లా, ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో లీటరు ఒక్కింటికి 3 నుండి 16 ఎం.జి. శ్రేణి వరకు చాలా అత్యధిక ఫ్లోరైడు స్థాయిలు ఉన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన అధ్యయనం ప్రకారం, నదులు, చెరువులు, కాలువల వంటి ఉపరితల జలవనరుల నుండి త్రాగునీటిని సరఫరా చేయడమే ప్రత్యామ్నాయం మినహా, నీటిలోని అత్యధిక ప్రకృతి సిద్ధమైన ఫ్లోరైడును తగ్గించడం చాలా కష్టమైనది అని స్టేట్‌మెంట్‌లో చెప్పారు. నేను ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన అంశాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకుని రాదలచింది ఏమిటంటే, మీరు ధైర్యం చేశారు. ఏ.ఎమ్.ఆర్. ప్రాజక్టులో అంతర్భాగమైన సొరంగ మార్గం ద్వారా నీళ్లు ఇస్తామని చెప్పారు. సొరంగానికి సంబంధించి రూ. 2800 కోట్లు కేటాయించారు. నల్గొండ జిల్లాలో 1100 కోట్ల రూ.ల పై చిలుకు కోట్లు కేటాయిస్తే, మొన్నటి వరకు ఖర్చయింది కేవలం 400,500 కోట్ల రూ.లు వరకే. నేను అనేది కాదు, మీరు ఒకసారి మీ కేటాయింపులే చూసుకోండి. మీరేమన్నారు--సొరంగానికి సంబంధించి ఖచ్చితంగా డిసెంబరులో పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. పోనీ మార్చి అన్నారు. అది ఇప్పుడు మే నెలకు పోయింది. అసలు మే మాసంలో అయినా అవుతుందా లేదా అనే అనుమానాలు వస్తున్నాయి. దీనికి సంబంధించినంతవరకు ఫ్లోరిన్ సమస్యతో అల్లాడుతున్న ప్రజలకు సంబంధించినంతవరకు బాగా కమిట్‌మెంట్‌తో, తగిన విధమైన చర్యలు లేకపోవడం అత్యంత బాధాకరంగా ఉందని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొకటి ఏమిటంటే సార్, మా నకిరేకల్‌లో వాటర్ సప్లయ్ స్కీమ్ పెద్దలు రాజశేఖర్‌రెడ్డిగారు వచ్చిన తర్వాత మంజూరు చేశారు. వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎల్ అండ్ టి కంపెనీ వారికి ఇచ్చిన తర్వాత పూర్తి చేయలేదు. నిన్న మోటార్లు రన్ చేద్దామనుకుంటే, నీళ్లు లేవని ఫోన్ వచ్చింది. మీరు రిపోర్టు పంపించండి, నేను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లతానని చెప్పాను. మీకు ఒక విజన్ కావాలి. ఏ ట్యాంకుల నుండి గ్రామాలకు నీళ్లు సరఫరా చేస్తామనుకుంటారో, ఆ ట్యాంకుల్లో సరిపడ నీటిని ముందుగానే స్టోరేజ్ చేసుకోవాలనే ఆలోచన మీకు రావాలి. అటువంటి ప్రయత్నం మీరు చేయకపోవడం వల్ల ఎన్ని పూర్తి చేసినా, నీళ్లు లేని పరిస్థితి వస్తోంది. కాబట్టి ఇది మన దృష్టి లోపం కాదా? ఈ విషయాన్ని మీరు గమనించకపోతే ఎట్లవుతుంది? రెండవది, మాకు పానగల్ (ఉదయ సముద్రం) నుండి నీళ్లు ఇస్తున్నారు. 30 ఏళ్లకే యువకులు ముసలి వాళ్లుగా తయారవుతున్నారు. మీరు నవ యువకులు. మీకు ఆ సమస్య గురించి తెలియదు. మా రాఘవరెడ్డిగారు అసలు నడవలేడు. మొత్తం కాళ్లు వంకరపోయాయి ఫ్లోరిన్ నీళ్లతో. అందుకే మా బాధ అర్థం చేసుకోమని కోరుతున్నాము. కాబట్టి

మీరు ఇప్పటికైనా సరే, ఏ చెరువు ద్వారా తాగునీరు ఇస్తామని అనుకుంటారో, ఆ చెరువులో తగిన నీటిమట్టం ఉండటేట్లుగా ముందుగానే చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఆశ కొద్దీ రైతు సాగుకు అందులో నుండి వాడుకోవచ్చు. కాబట్టి దూరదృష్టితో తాగునీటికి, సాగునీటికి వేర్వేరుగా నీటి మట్టాల్ని ట్యాంకుల్లో మేయిన్‌టేయిన్ చేసి, తాగునీటి సమస్య లేకుండా ప్రయత్నాలు చేయాలి. అది ఇంపార్టెంట్. ఆలేరుకు మీరు పది కోట్లు రూ.లు ఇచ్చారు. నా నియోజకవర్గంలోని కట్టంగూరు మండలానికి రూ.5 కోట్లు ఇచ్చారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు. కాని మేము అనేది ఏమిటంటే, మీరు ఆ రకమైన విజన్‌తో చేయకపోతే పనులు పూర్తి కావు.

చివరగా చెప్పదలచుకునేది ఏమిటంటే, అక్కంపల్లి రిజర్వాయరు నుండి మాకు నీళ్లు ఇస్తున్నారు. అక్కంపల్లి రిజర్వాయరు, it is totally meant for Nalgonda District. నేను ఏ ఒక్క ప్రాజక్టు గురించి, కనీసం శ్రీశైలం కుడి గట్టు కాలువ గురించి అస్సలు మాట్లాడను. నేను చాలాసార్లు ముఖ్యమంత్రిగారికి చెప్పాను. మీరు కొంత చొరవ చూపించారు. ఇంకా కొంత చొరవ తీసుకుంటే మాకు లాభం కల్గుతుందని చెపుతున్నాను. మీరు ఆ కాలువకు 30 టిఎంసిల నీటిని అలొకేట్ చేయాలి. ఇప్పటి వరకు సగం కూడా రాలేదు. పైగా హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారి పెత్తనం దాని మీద. హైదరాబాద్ వాటర్ వర్క్స్ వాళ్లు మోటరు పెట్టమంటే, పెట్టాలి, బంద్ చేయమంటే బంద్ చేయాలి. వాళ్లు ఏమంటున్నారు -- విద్యుత్ బిల్లులు చెల్లించేది మేము కాదా అని. విధి లేకపోతే, మేము మా మంత్రిగారి దగ్గరకు, లేకపోతే ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఫిర్యాదు చేయడానికి వెళ్లాలి. నా జిల్లాలో ఏర్పాటు చేశారు, నాకు నీళ్లు ఇస్తామన్నారు, ఫ్లోరోసిస్ సమస్య పరిష్కారం చేస్తామన్నారు, మధ్యలో వాటర్ వర్క్స్ వాళ్లు పెత్తనం ఏమిటి? కాబట్టి ఈ విషయంలో కోఆర్డినేషన్ రావడానికి ఏమి చర్యలు తీసుకోవాలో తీసుకోండి. దయచేసి, ఆ విధంగా కోఆర్డినేషన్ చేసి, ఫ్లోరోసిస్ బాధిత గ్రామాల ప్రజలకు తాగునీటిని తక్షణమే అందించవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అత్యధికంగా ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న ప్రజలు నల్గొండ జిల్లాలోనే అధికంగా ఉన్నారు. ఈ సమస్యకు సంబంధించి గత ప్రభుత్వం కాని, ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కాని ఆలోచన చేసి, కృష్ణా జలాల్ని హైదరాబాద్‌కు తీసుకుని వస్తున్న మార్గంలో ఏవయితే గ్రామాలు ఉన్నాయో, వాటన్నింటికి మంచి నీటిని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో హడ్కో నిధుల సహాయంతో ఒక ప్రాజక్టు తయారుచేశారు.

మ.1.20

అయితే దాదాపుగా ఈ ఎన్‌రూటెడ్ విలేజెస్ 238ని తీసుకున్నపుడు గత ఐదారు సంవత్సరాల నుంచి హైదరాబాదుకు కృష్ణా నీటిని తీసుకువచ్చే పనులు మొదటి దశ, రెండవ దశ అయిపోయి, ఇప్పుడు 3వ దశ పైప్‌లైన్ వేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రెండవ దశ అయిపోయింది. కాని నల్గొండ జిల్లాకు గాని, రంగారెడ్డి జిల్లాకు గాని ఎన్‌రూటెడ్ విలేజెస్‌కు సంబంధించి 238 గ్రామాలకు గత ఐదారేళ్లుగా పనులు చేపట్టడం ఆలస్యం అయింది. చేపట్టినా అవి నత్తనడక నడుస్తున్నాయి. పైపు లైను లేదని, దానితోబాటు రాష్ట్ర ప్రభుత్వం

రిలీజు చేసే డబ్బు ఎప్పటికప్పుడు రిలీజ్ చేయకపోవడం వంటి ఇబ్బందులున్నాయి. కనీసం ఇప్పటికైనా ఈ 238 గ్రామాలకూ సంబంధించి, ఈ సమస్య ఉండే 100 గ్రామాలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది.

గతంలో గౌ. ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి, గౌ. పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర రెడ్డి గారు, నల్గొండ జిల్లాకు చెందిన సభ్యులు డబ్బు కొరతగా ఉందని, రూ. 20 కోట్లు తక్కువ పడుతున్నందున అది కేటాయించమని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాము. ముఖ్యమంత్రి గారు స్పందించి ఫైలు పెట్టమన్నారు గాని, ఆ ఫైలు ఎక్కడకు పోయిందో మరి డబ్బు మాత్రం రిలీజ్ కాలేదు. కాబట్టి దయచేసి ముఖ్యమంత్రి గారు స్పందించి మిగతా డబ్బు రిలీజ్ చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాము.

దీనితోబాటు కొన్ని గ్రామాలకు నీళ్లు వదిలారు. ఈ గ్రామాలకు నీళ్లివ్వాలంటే హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ వారు ముందుగా రూ. 6 కోట్లు డిపాజిట్ చేయమన్నారు. అది డిపాజిట్ చేయనందున ఈ మధ్య నీళ్లు వదిలి, ఆపి వేశారు. ప్రజాప్రతినిధులం అందరం వారి మీద ఒత్తిడి తీసుకు వస్తే టెంపరరీగా నీరు ఇస్తామన్నారు. కాని ఎప్పుడు ఇస్తారో, ఎప్పుడు బంద్ చేస్తారో తెలియదు. ఈ రూ. 6 కోట్లు ఎవరు కట్టాలో, ఎక్కడ నుంచి కట్టాలో ప్రభుత్వం ఆలోచించాలి.

నీరు వచ్చిన గ్రామాలలో కూడా ఎప్పుడో పాతకాలంలో కట్టిన వాటర్ ట్యాంకులలోకి వదిలారు. లోకల్‌గా ఉండే నీటిని ఎక్కించడంతోబాటు ఈ కృష్ణా మంచి నీటిని కూడా అందులోకి ఎక్కిస్తున్నారు. అందువల్ల నీరు కలుషితం అయిపోయి, ఫ్లోరైడ్ మాదిరిగా అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఈ పైపు లైన్‌తోబాటు ఆయా గ్రామాలలో కొత్తగా వాటర్ ట్యాంకుల నిర్మాణం కూడా చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం దీనిని గురించి ఆలోచించి ప్రత్యేకంగా కృష్ణా వాటర్ స్టోర్ చేయడానికి ట్యాంకులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.

అలాగే కరెంటు 7 గంటలు అంటున్నారు. ఈ 7 గంటలలో మధ్యమధ్యలో డిస్టర్‌బెన్సులు వస్తున్నాయి. సక్రమంగా నీళ్లు తీసుకువచ్చి దేనిలో స్టోర్ చేయాలో తెలియడం లేదు. రక్షిత మంచి నీటి ప్రాజెక్టులకు సంబంధించిన స్కీముకు 24 గంటలూ కరెంటు ఇచ్చి, ట్యాంకులలో నీరు స్టోర్ చేసుకోవడానికి వీలుగా చేయాలని, 24 గంటలు కరెంటు ఇవ్వాలని కోరుతున్నాము. ఎన్‌రూటెడ్ విలేజెస్ భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలలోని అనేక గ్రామాలలోని ప్రజలు ఫ్లోరైడ్‌తో ఇబ్బంది పడుతున్నారు. దయచేసి నల్గొండ జిల్లాకు ఈ మంచి నీటి సమస్యను పరిష్కరించి నిధులు కేటాయించాలని, రూ. 20 కోట్లు ప్రభుత్వం రిలీజ్ చేసి ఈ స్కీమును పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్) : అధ్యక్షా, ఇది అత్యంత ప్రాధాన్యతతో తీసుకున్న పథకం . ఎందుకంటే మనిషికి త్రాగడానికి నీళ్లు లేనప్పుడు అది పూర్తిగా జీవన్మరణ సమస్య అవుతుంది. రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో, ముఖ్యంగా ఇబ్రహీం పట్నం వంటి చోట చాలా ప్రయత్నాలు, ప్రయోగాలు కూడా చేశాము. పెరమనెంటు సోర్సు ఆఫ్ వాటర్ వచ్చాక సమస్య పరిష్కారానికి కొంత అవకాశం దొరికింది. ఈ రోజు హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ వచ్చి, పైపు లైను ఒకటి ఎస్ఎల్‌బిసి నుంచి తీసుకునే ఒక కార్యక్రమం వచ్చాక అంతోఇంతో ఈ ప్రాంతంలో ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అవకాశం దొరికింది.

కాని దురదృష్టం ఏమింటంటే ఈ ప్రభుత్వం వచ్చి 3 ఏళ్లు అయింది. కృష్ణా వాటర్ హైదరాబాదుకు వచ్చి మూడున్నర సంవత్సరాలు అయింది. అదే సమయంలో సైమల్‌టేనియస్‌గా ఈ వర్కు కూడా జరగాలని ఆ ప్రాజెక్టులో ఇన్‌కార్పొరేట్ చేయించాము. ఆ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్‌లో, ముఖ్యంగా హైదరాబాదుకు డ్రింకింగు వాటర్ తెచ్చే కమిటీలో నేనున్నాను. కంపల్సరీగా హైదరాబాదుకు వచ్చేటప్పుడు ఎన్‌రూటెడ్ విలేజెస్ అన్నిటికీ రావాలని, వాటి లెంగ్త్ , ఎంత వాటర్ కావాలి, ఫైనాన్సు డీటెయిల్డ్‌గా వర్కువుట్ చేసి ఉన్నాము. ఈ ప్రభుత్వం వచ్చి 3 ఏళ్లయింది. గౌ. ముఖ్యమంత్రి గారు వెళ్లారు. కొత్తలో ఫౌండేషన్ కూడా వేశారు. అప్పటికే అది శాంక్షనింగ్ స్కీము. 6 నెలల్లో ఇస్తామన్నారు. 3 సంవత్సరాలయింది. ఆ విలేజెస్‌కు వాటర్ రాలేదు. ఇది అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవలసినది అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో చేయలేక పోతున్నారు. దీనిపైన ఇమీడియట్‌గా యాక్షను తీసుకోవాలి. గతంలో సోర్సు లేదు. ఇప్పుడు ఉంది. హైదరాబాదుకు వాటర్ సెకండ్ స్టేజ్ పైపు లైను రెడీ అయింది. అయినా ఈ గ్రామాలకు ఇవ్వలేక పోవడం ఏమిటి? ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న ప్రజలకు పైపు లైన్ ఇవ్వమన్నారు. ఈ గ్రామాలలో నీటిని త్రాగితే చాలా ప్రమాదకరమైన పరిస్థితులు వస్తాయని అందరూ చెబుతున్నారు. సోర్సు లేకపోతే అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు సోర్సు వచ్చాక, డిస్ట్రిబ్యూటరీ లైన్సు వేయడానికి ఎంత టైం తీసుకుంటారు? దీనిపైన మినిస్టరు గారు చెప్పాలి.

రెండవది జవాబులో ఒక విషయం చెప్పారు. అదనపు 45 టిఎమ్‌సిల నీటిని వినియోగించుకుంటూ, నల్గొండ జిల్లాలోని 4.50 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు ప్రాంతంలోని గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు సౌకర్యాలను కల్పించడం కోసం శ్రీశైలం ఎడమగట్టు కాలువ విస్తరణ చేసే కొత్త ప్రతిపాదనను రూపొందించడమైంది. నీటి కేటాయింపుల కోసం నీటి అవసరాన్ని కొత్త కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ సమక్షంలోకి తీసుకురావడం అయింది – అన్నారు. అంటే అదనంగా 45 టిఎమ్‌సి నీటిని ఎస్‌ఎల్‌బిసి ద్వారా ఇస్తామని మంత్రి గారు చెబుతున్నారు. నాకు ఒక విషయం క్లారిఫై చేయాలి. ఇప్పుడు మీరిస్తున్న సొరంగ మార్గం ద్వారా తీసుకునే నీటిని 30 టిఎమ్‌సిల కోసం ప్లాన్ చేశారు. అది కూడా 90 రోజులకు. కాని అదే పోతిరెడ్డిపాడు వచ్చేసరికి 30 రోజులకు ప్లాన్ చేశారు. అది ఫ్లడ్ వాటర్ మీద ఉందని. ఇదేమో 90 రోజులకు. అది 30 టిఎమ్‌సి. 45 టిఎంసిలకు ప్రతిపాదనలు కృష్ణా ట్రిబ్యునల్ ముందు పెడతామని చెబుతున్నారు. కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయాలి. ఫ్లోరోసిస్ సమస్య ఉన్న ప్రజలకోసం అంటే డెఫినెట్‌గా ట్రిబ్యునల్‌లో ఎలాట్ చేస్తుంది. కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయకుండా 30 టిఎమ్‌సి చేసుకుంటూ 45 టిఎమ్‌సిలకు ఎలొకేషన్ అంటే ఎట్లా సాధ్యమవుతుంది? కనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి మీరు ఏ ప్రతిపాదనలు పెడుతున్నారు? ఏమి చర్యలు తీసుకుంటున్నారు? లేకపోతే వట్టిగా పేపరు మీదే చూపెడుతున్నారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, సమస్య ఏమిటంటే 304 మీద నల్గొండ జిల్లాకు ఫ్లోరోసిస్ బారిన పడిన జనానికి త్రాగు నీరు అందించడానికి కృష్ణా జలాలు 200 టిఎమ్‌సి కావాలని ఒక డిమాండుతో ఈ ప్రతిపాదన సభలో చర్చకు వచ్చింది. ఇందులో త్రాగడానికి అవసరమైన 200 టిఎమ్‌సి కావాలనే ఒక ప్రతిపాదన డిమాండు ఇక్కడ పెట్టడం చాలా ఆశ్చర్యకరం, అసంబద్ధంగా ఉంది. ఇప్పుడు 1122 గ్రామాలు ఫ్లోరైడ్ బారినపడినవి 2004 లో గ్రౌండు వాటర్ ట్రిబ్యునల్ గుర్తించడం, అంతకు ముందు , ఆ తర్వాత తీసుకునే కార్యక్రమాల గురించి గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థ పూర్తి వివరాలు ఇస్తుంది.

మ . 1 . 30

మెయిన్ వివరాలు ఇస్తూ, మళ్లీ సబ్జక్టు టు కరక్షన్ అని చెప్పాల్సి వస్తుంది గానీ నా దగ్గర ఆ రకంగా సరైన సమాధానం టు ది ఎక్సెటెంట్ ఆఫ్ పాజిబుల్, నా దగ్గర లేదని భావిస్తున్నాను . మెట్రోవాటర్ వర్క్స్, గ్రామీణ నీటి పారుదలకు సంబంధించిన డిపార్ట్‌మెంట్, ఇరిగేషన్‌కు సంబంధించినంతవరకు , ఇరిగేషన్‌కు సంబంధించిన నీటి కేటాయింపులు అడిగిన ప్రశ్న కాబట్టి మొదట నీటి కేటాయింపు విషయం చెబుతాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు . నా రిక్వెస్ట్ ఏమిటంటే ఎలొకేషన్ ఆఫ్ వాటర్ 200 అడిగాము, 200 ఇస్తారో, 300 ఇస్తారో మేము అడిగాము . ఏది చేస్తారు అది తరువాత విషయం . ఆల్‌రడీ ఎగ్జిక్యూట్ అవుతున్న ప్రాజెక్టులు సరిగా జరగడంలేదు . ఇప్పటికి మూడు సంవత్సరాలు అవుతున్నది . అక్కడ పైప్‌లైన్లు వేయడంలేదు . తమరు ఒకసారి రెవ్యూ చేయండి . అర్థం అవుతుంది . మేము అడిగింది ఫ్లోరోసిస్ గురించయితే ఆయన ఎలొకేషన్ గురించి చెబుతున్నారు .

CHAIRMAN: Let the Minister answer the clarifications xought by the Hon;ble Members.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : ఫ్లోరిన్ వాటర్ సమస్య మీద కొంచెం కానసన్‌ట్రేట్ చేయాలని చెబుతున్నాను . He is shifting from the main isswue.

CHAIRMAN: He has not even started his reply.

SRI PONNALA LAKSHMIAH: I am going to answer about the allocatyion of waters. After that the other details will be given. There is nothing to hide. We will certainly answer every point.

శ్రీ పి . లక్ష్మయ్య : చాలా సంతోషం . ఇది ఆవేశంతో కూడిన ఆవేదన ప్రస్తావిస్తున్నారు తప్ప మానవీయ కోణంలో మేము చేసే కార్యక్రమం చెబుతున్నా వినే ఓపిక లేదు . ఇక్కడ 200 టిఎంసి కావాలని అన్నారు . ప్రస్తుతానికి ఈ జిల్లాకు నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా 52 .15 టిఎంసి నీటిని నికరజలాలుగా కేటాయించడం జరిగింది . అదేవిధంగా మీడియం ఇరిగేషన్ ద్వారా 13 . 10 టిఎంసి నీళ్లను ఎలొకేట్ చేశాము . మైనర్ ఇరిగేషన్ క్రింద 26 .82 టిఎంసి అంటే మొత్తం 92 .08 టిఎంసి నీటిని నికరజలాలు కేటాయించాము . సర్‌ప్లస్ వాటర్ క్రింద ప్రస్తుతం చేపట్టే ప్రాజెక్టులు ఎఎంఆర్‌పి 30 టిఎంసి, ఇందులో 2 లక్షల 70 వేల ఎకరాలకు, త్రాగునీటి అవసరాలు, రెండవది టన్నెల్ ద్వారా, గ్రావిటీ పథకం ద్వారా 30 టిఎంసి 516 గ్రామాలకు త్రాగునీటి అవసరాలు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు . ప్రస్తుతం చేపడుతున్న ప్రాజెక్టుల వలన 60 టిఎంసి నీళ్లు కేటాయించబడ్డాయి . అదే సర్‌ప్లస్ వాటర్ మీద ఈ ప్రభుత్వం మరొక పథకాన్ని ప్రవేశపెట్టబోతున్నది . దీనికి కావలసిన నీటిని కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ముందు మన రాష్ట్ర అవసరాల నిమిత్తం పేర్కొనబడింది ఇది 45 టిఎంసిల నీళ్లు . ఇది 4 . 5 లక్షల ఎకరాలకు, త్రాగునీటి అవసరాలకు కేటాయించబడింది . ఈ రకంగా మొత్తం ఈ ప్రతిపాదన ఈ డిమాండ్ ఇక్కడ రాకముందే వీటన్నింటినీ కూలంకషంగా ఆలోచించి గౌరవ ముఖ్యమంత్రిగారు 197 .07 టిఎంసి నీటిని ఎలొకేటెడ్, ఆన్ గోయింగ్ అండ్ కాంటెంప్లేటెడ్ క్రింద సుమారు 200 టిఎంసిల నీళ్లు ,

నీళ్లకు ఈ ఆలోచన కలగకముందే 197 టిఎంసిల కృష్ణాజిలాలు వాడుకునేవిధంగా ఈ పరీవాహకప్రాంతంలో ప్రతిపాదనలతో పాటు ఇప్పుడు ఉన్న పనులు జరుగుతున్న ప్రాజెక్టులతో పాటు కాంటెంప్లేటెడ్ ప్రాజెక్టు ద్వారా సుమారు 200 టిఎంసి ఉంది . ఇంకొక ముఖ్యమైన విషయం గుర్తించాలి . ఇది ఎస్యూర్డు వాటర్ ఎలొకేషన్ . ఆన్ గోయింగ్, సర్ప్లస్, కాంటెప్లేటెడ్‌లో ఈ రకంగా ఇప్పటికి, ఈ సంవత్సరం తీసుకుంటే నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌లో 52 టిఎంసిల నీటిని వాడవలసిన అవసరాన్ని గుర్తించి ఎలొకేట్ చేయబడితే ఈనాటివరకు 93 టిఎంసి నీటిని ఇవ్వడం జరిగింది . అయితే 41 టిఎంసి సర్ప్లస్ వాటర్‌ను నాగార్జున సాగర్ ఎడమకాలువ ద్వారా సరఫరా చేశాము . అదేవిధంగా ఎఎంఆర్‌పిలో ....................

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు(నందిగామ) ః కృష్ణాజిల్లాకు ఏమి ఇచ్చారు ? ఏమీ ఇవ్వలేదు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః ఇది నల్గొండ జిల్లాకు సంబంధించింది . కృష్ణాజిల్లా గురించి తరువాత చెబుతాను . నిజం చేదుగా వుంటుంది . వారు ప్రతిపక్షంలో వున్నారు కాబట్టి అంతకంటే ఏమీ మాట్లాడలేరు . ఎఎంఆర్‌పి ప్రాజెక్టు క్రిం ద 18 .45 టిఎంసి ఇప్పటివరకు 92 టిఎంసి వాడకానికి అర్హత హక్కు కలిగివున నల్గొండజిల్లాకు మొత్తం 151 .35 టిఎంసి నీళ్లను సరఫరా చేశాము . మంచినీటి సరఫరా ఆయా ప్రాంతాలలో , గ్రామాలలో ఇతోధికంగా మెరుగుపరచడానికి నాగార్జునసాగర్ క్రింద 120 చెరువులు, కుంటలు 1 . 35 టిఎంసి వరకు నీటిని నిల్వచేయడం జరిగింది . ఎఎంఆర్‌పి క్రింద 68 చెరువులు, కుంటలు ద్వారా సుమారు 7 . 32 టిఎంసి నీటిని నిల్వచేయడం జరిగింది . ఇది కేవలం కృ ష్ణా జలాల నీటిని చెరువులు, కుంటలు, కాలువల ద్వారా ఆయా ప్రాంతాలలో , గ్రామాలలో నీటి సరఫరా కాకుండా దీనివలన ఈ సంవత్సరం 150 టిఎంసి నీటిని సరఫరా చేయడం వలన 20 శాతం నీరు భూగర్భంలోకి ఇంకి అక్కడ ఉన్న ఫ్లోరైడ్ వాటర్‌ను డైల్యూట్ చేసి సుమారు 30 టిఎంసి ఈ రకంగా ఉపయోగ పడుతుంది . ఈ ప్రాజెక్టులయినా డ్రింకింగ్‌వాటర్ ప్రధమ ప్రాధాన్యత అని తెలుసు . ఉన్న జలాశయాలలో కూడా త్రాగునీటికి ప్రధమ ప్రాధాన్యత ఇస్తున్నాము . ఆ కార్యక్రమంలో భాగంగా మిగతా విషయాలలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ ద్వారా కొండాపూర్ క్లీన్ వాటర్ రిజర్వాయరు ద్వారా 36 లక్షల లీటర్లు, నాసర్లపూడి క్లీన్ వాటర్ రిజర్వాయరు ద్వారా 25 లక్షల 40 వేల లీటర్లు, గొడకొండ్ల క్లీన్ వాటర్ రిజర్వాయర్ ద్వారా 14 లక్షల 40 వేల లీటర్లు రోజుకు దాదాపుగా 16 లక్షల 70 వేల బిలియన్ గ్యాలన్ల నీటిని సరఫరా చేసే విధంగా 172 గ్రామాలకు సరఫరా చేసే పరిస్థితి కల్పించబడింది . గౌరవ దేవేందర్ గౌడ్‌గారు ఇబ్రహీంపట్నం విషయం ప్రస్తావించారు . రెండవ ఫేజులో భాగంగా 89 గ్రామాలకు సబ్జక్టు టు కరక్షన్ పనులు ప్రారంభం అయినాయి . 35, 36 గ్రామాలలో వాటర్ సప్లయి చేయడం జరిగింది . మా అంచనా ప్రకారం , అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్నాను కాబట్టి 89 గ్రామాలకు మార్చి, ఏప్రిల్ లోపల త్రాగునీరు పూర్తిస్థాయిలో సరఫరా చేయబడుతుందని తెలియజేస్తున్నాను . అదేవిధంగా ఎఎంఆర్‌పి ప్రాజెక్టు ద్వారా 2 . 5 టిఎంసి నీటిని 212 గ్రామాలకు ఇచ్చేవిధంగా జివో, 2001 లో ఇచ్చారు . బీబీనగర్ ప్రాజెక్టుకు 1 .15 టిఎంసి ఇచ్చారు . ఎఎంఆర్‌పి ప్రాజెక్టు వచ్చిందని చాలా ఆవేదనతో అంటున్నారు . ఎప్పుడో 1983 లో కాంటెంప్లేట్ చేస్తే మొన్నయితే, ఇప్పటికిప్పుడు నీళ్లు ఇవ్వమని అంటున్నారు . 20 సంవత్సరాల పై చిలుకు ప్రభుత్వం ఈ ప్రాజక్టు ద్వారా కృష్ణాజలాలు తీసుకుని వచ్చేవిధంగా చేయగలిగినవారు మేము వచ్చి మూడు సంవత్సరాలయినా దాదాపు అని గ్రామాలకు

నీళ్లు ఇచ్చే పరిస్థితి ఏర్పడితే ఈ ప్రభుత్వం ఏదో చేయలేదని, ఇంకా త్వరగా ఇంకా ఏదో చేయాలని అంటున్నారు, చాలా సంతోషం . మీ ఆవేదన ఏదైతే ఉందో సరైన ఆవేదనే కానీ, రాజకీయ ఆవేదన అనుకుంటున్నాను తప్ప మానవీయ కోణంలో ఆలోచిస్తే మీరు ప్రభుత్వంలో ఉన్నకాలంలో ఎప్పుడో చేయాల్సిన పనిని మామీద రుద్దుతూ మేము త్వరగా చేస్తుంటే, ఆ చేసేపని మంచిది కాదని అంటున్నారు . రాష్ట్రప్రభుత్వం రూరల్ వాటర్ సప్లయి స్కీము క్రింద ఇచ్చిన పథకాల ద్వారా ఈ 524 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు నీటిసరఫరా చేయడానికి ఇప్పుడు ఆన్‌గోయింగ్ ఎస్‌ఎల్‌బిసి క్రింద 154, నాగార్జున సాగర్ కాలువ క్రింద 4, ప్రపోజుడు స్కీములు 208, అండర్ శాంక్షన్ 37 ఈ రకంగా మొత్తం ఒక 80 గ్రామాలకు తప్ప మిగతా గ్రామాలన్నింటికీ ప్రతిపాదనలు తయారుచేసి ఆన్‌గోయింగ్ , కాంటెంప్లేటెడ్ స్కీముల క్రింద ఉన్నాయి . ఇంకా 520 హ్యాబిటేషన్స్‌లో నో సోర్స్ డ్రింకింగ్ స్కీములు ఏదైతే వున్నాయో వాటికి కాలువల ద్వారా ఇచ్చే కార్యక్రమం చేశాము . నీటి కేటాయింపులకు కొదవ లేదు . గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థ ద్వారా మిగతా 80 గ్రామాలకు కూడా నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు సిద్ధంగా వున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను మ.1.40

డా. ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు): సర్, నల్గొండ గురించి ముఖ్యమంత్రిగారికి ఒక విషయం విజ్ఞప్తి చేస్తున్నాను. నల్గొండ జిల్లాలో వున్న ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి రు.600 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి గారు గతంలో చెప్పి వున్నారు. మంచిదే, వుయ్ వెల్‌కమ్ ఇట్. గతంలో నేను పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా వున్నపుడు ఎ.ఎం.ఆర్. ప్రాజక్ట్ – సౌత్ ఈస్ట్ ఆసియాలోనే 100 మీటర్ల లోతు నుంచి నీటిని ఒకేసారి బయటకు తీసుకొచ్చే ఒక మంచి ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్రానికి అంకితం చేయడం జరిగింది. దాని ఆధారంగానే తెలంగాణా ప్రాంతంలో ఇప్పుడు ఎత్తిపోతల పథకాలు వస్తున్నాయి.

ఇరిగేషన్ శాఖా మంత్రి గారితోపాటుగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖా మంత్రులు కూడా వుండి వుంటే బాగుండేది. ఎందుకంటే, ఇది ఆ ముగ్గురికీ సంబంధించింది. ఎంత డీప్‌గా పోతే అంతగా ఐరన్ కాని, సల్ఫర్ కాని, ఫ్లోరైడ్ కాని పెరుగుతుంది. మనకు గ్రౌండ్ వాటర్ పెరగాలంటే వర్షాలు పడాలి, లేక ప్రాజక్టుల ద్వారా నీటిని సరఫరా చేసుకోవలసి వుంటుంది. నల్గొండ జిల్లా మీద ప్రత్యేకమైన దృష్టి సారించవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రి గారు గతంలో వాగ్దానం చేసిన విధంగా వారు రు.600 కోట్లు ఇచ్చి, ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసుకుని, వారు వుండే ఈ రెండు సంవత్సరాలలోనైనా దానిని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. కె.నాగేష్ (ఆలేరు): అధ్యక్షా, మా నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ లేని రక్షిత మంచి నీటిని అంటే సర్ఫేస్ వాటర్‌ను ఇచ్చినట్లయితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రజలు కాని, ప్రభుత్వం కాని, స్వచ్ఛంద సంస్థలు కాని భావిస్తున్నారు. అయితే మాకు ఫ్లోరైడ్ త్రాగే నీటితో 20 శాతం మాత్రమే వస్తుండగా, భూమి నుంచి వచ్చే పంటల ద్వారా మిగతా 80 శాతం వస్తోంది. భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. 59 టి.ఎం.సి.ల నీరు నల్గొండ జిల్లాలో వుంది. నీటిని పెంచడానికి సాగునీటిని ఎక్కువ చేయవలసిన అవసరం వుంది. అందువల్ల సముద్రంలో కలిసిపోయే వరద నీటిని మాకు అదనపు జలాలుగా నల్గొండ జిల్లాకు ఇవ్వాలని మేము ప్రభుత్వాన్ని కోరాము, ఆ మేరకు డి.డి.ఆర్.సి. సమావేశంలో ఒక తీర్మానం చేసాము కూడా.

నీటితోపాటుగా మేము తినే తిండిలో కూడా ఫ్లోరిన్ కంటెంట్స్ వుంటాయి. నల్గొండ జిల్లాలో వున్న భూమిలో కాల్షియం కంటెంట్ తక్కువగా వుంది. భూగర్భ జలాలు అడుగంటిపోవడం జరిగింది. వాయు రూపంలో కూడా ఫ్లోరిన్ సోకుతోంది. ప్రకృతి పరంగా నష్టం జరుగుతోంది కాబట్టి అదనపు వరద జలాలు 200 టి.ఎం.సి.ల మేరకు మా నల్గొండ జిల్లాకు ఇచ్చినట్లయితే బాగుంటుంది. మేము అదనంగా 197 టి.ఎం.సి.ల నీటిని ఇచ్చామని మంత్రి గారు చెబుతున్నారు. ఆ విధంగా ఇచ్చి వున్నట్లయితే ఈ విధంగా కాళ్లు, చేతులు, వంకర్లు పోవడం ఎందుకు జరుగుతుంది ?

అందువల్ల ప్రత్యామ్నాయంగా సాగు నీటిని ఇస్తే తప్ప మాకు న్యాయం జరగదు కాబట్టి వృధాగా సముద్రంలో కలిసిపోయే వరద నీటిని ఇద్దామనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు వున్నారు కాబట్టి ఆ విధంగా ఇస్తే బాగుంటుంది, నల్గొండ జిల్లా ప్రజలు గుర్తు పెట్టుకుంటారని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు ఫ్లోరైడ్ నీటి గురించి చెప్పాలి. అలొకేషన్ ఆఫ్ వాటర్ వారికి సంబంధించినదని చెప్పారు, అది వాస్తవం. గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించి మంత్రి డి.శ్రీనివాస్ గారు వుండి వుంటే బాగుండేది, అయినా ముఖ్యమంత్రి గారు ఇక్కడ వున్నారు కాబట్టి వారు చెప్పవచ్చు. నిమ్స్ డైరక్టర్‌గా పని చేసిన డా.రాజిరెడ్డి గారు ఒక రిపోర్ట్ ఇచ్చారు. నల్గొండ జిల్లాకు సంబంధించి పంటల ద్వారా కూడా ఫ్లోరిన్ సోకుతుందని చెప్పారు. కాబట్టి ఆ రిపోర్టును తెప్పించుకుని నల్గొండ జిల్లాకు వచ్చే శ్రీశైలం ఎడమ కాల్వకు సంబంధించి కొన్ని ఆనకట్టలు కట్టించి పాలేరు రిజర్వాయర్ ద్వారా ఏ విధంగా నీటిని నిల్వ వుంచవచ్చు అనేది బాగా అధ్యయనం చేసి అదనపు నీటిని నల్గొండ జిల్లాకు ఇవ్వడం ద్వారా ఫ్లోరిన్ ఇబ్బంది లేకుండా చేయవచ్చు. ఆ విధంగా ఆ ప్రమాదం నుంచి మనం బయట పడవచ్చు.

నాగం జనార్ధన రెడ్డి గారు పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా పని చేసారు కాబట్టి వారికి కొంత అనుభవం వుండి చెప్పారు. వారు చెప్పిన విషయాలను కూడా మంత్రిగారు దృష్టిలో వుంచుకోవాలి. ముఖ్యమంత్రి గారు రు.600 కోట్లు ఇస్తామని అన్నారు. కాని ఆ డబ్బు ఖర్చు కావడం లేదు. అనేకసార్లు మేము ప్రభుత్వం దృష్టికీ, డిడిఆర్‌సి మీటింగ్‌లో మా ఇన్‌ఛార్జ్ మంత్రి గారి దృష్టికీ తీసుకువచ్చాము, మీరు డబ్బు కేటాయించడం లేదు, కేటాయించిన డబ్బును ఖర్చు చేయడం లేదు. ఈ మూడు అంశాలనూ సీరియస్‌గా తీసుకోవాలని, ముఖ్యమంత్రి గారు నల్గొండ జిల్లాకు సంబంధించి సానుకూలంగా స్పందించాలనీ కోరుతున్నాను.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ : అధ్యక్షా, కృష్ణా వాటర్ ఫ్లోరైడ్ పీడిత నల్గొండ జిల్లాకు నీటిని సరఫరా చేసే విషయంలో నాది ఒక చిన్న క్లారిఫికేషన్. నల్గొండ జిల్లాకు శ్రీశైలం టన్నెల్ వస్తుంది కాబట్టి నక్కలగండి అనే రిజర్వాయర్ నుంచి దిండి ప్రాజెక్ట్‌కు లిఫ్ట్ చేయమని అసెంబ్లీలో రెయిజ్ చేసినపుడు ముఖ్యమంత్రి గారు దేవరకొండ నియోజక వర్గంలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, అందుకు అవసరమైన సర్వే కోసం ఒక జి.ఒ.ను ఇస్తున్నామని చెప్పారు. సంబంధిత అధికారుల ద్వారా ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించి దాదాపుగా 6, 7 మాసాలవుతోంది. ఆ జి.ఒ. ఎక్కడ వుందో తెలియదు, ఆ సర్వే ఏమయిందో తెలియదు.

అది దేవరకొండ, మునుగోడు, భువనగిరి, నల్గొండ నియోజకవర్గాలకు సంబంధించి, 3 లక్షల ఎకరాల సాగునీటికి అవకాశం వున్న ప్రాజెక్ట్ కాబట్టి దాని సర్వేకు సంబంధించి ఆర్డర్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారి దృ

ష్టికి కూడా తీసుకురావడం జరిగింది. కృష్ణా ఎన్‌రూట్ విలేజెస్‌కు సంబంధించిన పనులు పూర్తి కావడానికి ఇంకా రు.20 అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు. కోదండాపూర్, నాశర్లపల్లి, గోదాకొండ్ల ప్రాంతాలలో 238 గ్రామాలకు సంబంధించిన మంచి నీటి సమస్య పరిష్కారం కావలసిన అవసరం వుంది కాబట్టి అందుకు అవసరమైన రు.20 కోట్లను మంజూరు చేసి విడుదల చేయాల్సిందిగా ముఖ్యమంత్రి గారిని కలసి చెప్పడం జరిగింది. వారు ఇస్తామని చెప్పి, అధికారులను ఫైల్స్ పెట్టమని కూడా అన్నారు. ఆ విధంగా రు.20 కోట్లను ఇస్తే మిగతా గ్రామాలకు మంచినీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం వుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, త్రాగునీటి అవసరాల గురించే కాకుండా పంటల ద్వారా వచ్చే ఉత్పత్తులతో కూడా ఫ్లోరోసిస్ వస్తుందనే మాట ప్రస్తావనకు వచ్చింది. అదే విధంగా డా. రాజిరెడ్డి గారి రిపోర్టు గురించి చెప్పారు. ఈ సందర్భంగా, ఇవన్నీ దృష్టిలో వుంచుకుని, కేటాయించిన నీటి కంటే, వరద జలాలను అదనంగా వాడుకునే విధంగా ఎ.ఎం.ఆర్.ప్రాజక్ట్ ద్వారా 2.70 లక్షల ఎకరాలకు, ప్రస్తుతం చెబుతున్న గ్రావిటీ ద్వారా 3 లక్షల ఎకరాలకు, ప్రతిపాదిత స్కీమ్ ద్వారా 45 టి.ఎం.సి.లు, మొత్తం 105 టి.ఎం.సి.ల వరద జలాలను నల్గొండ జిల్లాలో వాడుకునే విధంగా ప్రభుత్వం కంటెంప్లేట్ చేసింది. అదే విధంగా డా. రాజిరెడ్డి గారి రిపోర్టు గురించి చెప్పారు.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్.ఎల్.బి.సి. టన్నెల్‌కు సంబంధించిన పనుల నిమిత్తమై టెండర్లను పిలిచే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇది సాంకేతికపరమైన అంశం, స్టోరేజ్ కెపాసిటీకి సంబంధించిన అంశం. నీటికి సంబంధించి, I am ready to answer. We are also examining the additional water storage capacities in S.L.B.C. Tunnel Programme.

దీనితోపాటుగా అదనంగా నీటిని తీసుకొచ్చే ప్రతిపాదన కూడా ప్రభుత్వ పరిశీలనలో వుంది. We want to go ahead with it. రాజిరెడ్డి గారి రిపోర్టు, అప్పర్ దిండి ప్రాజక్ట్‌కు ఇచ్చే సర్వే రిపోర్టు గురించి అడుగుతున్నారు. ఈ స్కీమ్ ప్రభుత్వ పరిశీలనలో వుంది. తప్పకుండా ఇన్‌వెస్టిగేషన్ చేస్తున్నాము, త్వరలోనే పూర్తి చేసి తగు చర్యలు తీసుకుంటాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

రెండు దశాబ్దాలకు పైచిలుకు నీటి గురించి ఆలోచించకుండా వుంటే, ప్రస్తుతం ఇంత పెద్దఎత్తున కార్యక్రమాలు చేస్తూ వుంటే, మరొకటి, మరొకటి కావాలని డిమాండ్స్ వస్తూనే వుంటాయి, వాటి కి కూడా సానుకూలంగా స్పందించి పరిగణనలోకి తీసుకునే అవకాశం వుంది. ఈ కొత్త ప్రతిపాదనలో అన్నిటినీ పొందుపరిచే ఆలోచన చేస్తున్నాము.

మ.1.50

ఈ రెండు రిపోర్ట్‌లు తీసి గ్రామీణ నీటి సరఫరా మంత్రిత్వ శాఖామాత్యులతో తప్పకుండా చర్చించి ఇప్పటివరకూ 1122గ్రామాల్లో వివిధ దశలలో కార్యక్రమాలు ఉన్నాయి. ఇప్పటివరకూ ప్రతిపాదించబడిన 80 గ్రామాలకు సంబంధం లేనివి ఆ శాఖ మంత్రి దృష్టికి తెచ్చి నిధులు కేటాయించడమే కాకుండా నిధులు ఖర్చు పెట్టే విధంగా సమీక్ష చేస్తాము.

CHAIRMAN: I request all the Hon'ble Members to participate in the Legislative Sports Meet today.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, తమ అనుమతితో ఈ అగ్రికల్చర్ డిమాండ్స్ మీద డిస్కషన్ జరుగుతోంది. దానికి సంబంధించి కొంత సమాచారం ముఖ్యమైనది. అందరి నిర్ణయానికి సభ ముందు ఉంచుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవసాయం, నీటిపారుదలకు పెద్ద పీట వేస్తున్నది. ఇది అందరికి విదితమే. ఇందులో భాగంగా, పాడి పరిశ్రమ, పశు గణాభివృద్ధి, హార్టీ కల్చర్, బిందు తుంపర్ల సేద్యం, మార్కెటింగ్, పవర్, ఇతరత్రా వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి రైతాంగానికి సమగ్ర సమాచారం అందిస్తూ, రైతన్నకు చేదోడు, వాదోడుగా ఉండేందుకు ఆదర్శ రైతు వ్యవస్థను ప్రారంభించాలని గౌరవ ముఖ్యమంత్రి నిర్ణయించారు.

( గౌరవ తెలుగుదేశం పార్టీ నుండి సభ్యులందరూ తమకు కాపీ సర్క్యులేట్ చేయలేదని తీవ్ర అభ్యంతరాలు తెలపసాగారు )

నేను ముందే చెప్పాను. అగ్రికల్చర్ డిమాండ్ మీద డిస్కషన్ జరుగుతోంది. దేవేందర్‌గౌడ్‌గారు తమరు కూడా ఉపనాయకులై క్రాస్ టాక్ చేస్తే ఎలా? దీనిని ఆక్సెప్ట్ చేయలేము. ఐయామ్ సారి. డిస్కషన్ జరుగుతోంది కాబట్టి సభలో ఉపయోగపడుతుందని చెబుతున్నాను. రాష్ట్రంలో ఉన్న 1.15 కోటి రైతు కుటుంబాలకు ఈ వ్యవస్థ ఉపకరిస్తుంది. సగటున 200 రైతు కుటుంబాలకు ఒక ఆదర్శ రైతును నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా ఈ రోజే జారీ చేస్తున్నాము. ప్రొఫెసర్ స్వామినాథన్ నేతృత్వంలో ని జాతీయ రైతు కమీషన్ కూడా ఇదే రకమైన వ్యవస్థను సిఫారసు చేసింది. అది అమలు చేస్తున్న తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇదే అంశాన్ని అభినందిస్తూ స్వామినాథన్‌గారు ముఖ్యమంత్రిగారికి లేఖ కూడా వ్రాశారు. పదవ తరగతి చదివి, నలభై ఏళ్ల లోపు వయస్సుగలవారై అదే గ్రామంలో వ్యవసాయం చేస్తున్న, బాగా కమ్యూనికేషన్ కలిగిన వారిని ఆదర్శ రైతులుగా ఎంపిక చేస్తాము.

ఆదర్శ రైతులకి నెలకి రు.1,000 గౌరవ వేతనం ఇవ్వనున్నాము. ఈ ఏడాది షుమారు రు.36 కోట్లతో రాష్ట్రంలో సగం మండలాల్లో 25,000 మందిని ఆదర్శ రైతులను నియమిస్తాము. మండల అభివృద్ధి అధికారి నేతృత్వంలోని కమిటి ఆదర్శ రైతుల జాబితాను రూపొందిస్తుంది. దీనిని జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ జాబితాను ఖరారు చేస్తుంది ఈనియామకం పారదర్శకంగా జరుగుతుంది.

ఎం.పి.డి.ఓ., నేతృత్వంలోని కమిటీ, కలెక్టర్ నేతృత్వంలోని కమిటీతోనూ వ్యవసాయం, దాని అనుబంధ రంగాల అధికారులు అందరూ సభ్యులుగా ఉంటారు. ఈ నెల 20వ తేదీలోగా జిల్లా కలెక్టర్లు మండలాలను ఎంపిక చేస్తారు. ఈ నెల 30వ తేదీలోగా ఎం.పి.డి.ఓ., నేతృత్వంలోని కమిటీ రైతులని ఎంపిక చేస్తుంది. ఏప్రెల్ 5వతేదీలోగా జిల్లా కలెక్టర్ తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ నెలలో ఎంపిక చేయబోయే 25,000 ఆదర్శరైతులు ఈ ఖరీఫ్ సీజన్‌కే రైతాంగానికి ఉపయోగపడేలా శిక్షణ ఇవ్వమన్నాము. రెండవ దశలో మిగిలిన అన్ని మండలాల్లో ఈ రబీకికానీ, రానున్న ఖరీఫ్‌కిగానీ ఆదర్శ రైతులని నియమిస్తాం. మొత్తం మీద 50,000 మందిని నియమించాలన్నది లక్ష్యం. ఈ ఆదర్శ రైతులకు ఒక మాస పత్రిక కూడా తీసుకువస్తున్నాము. ఈ

ఆదర్శ రైతు వ్యవసాయం, దాని అనుబంధ రంగాల సమగ్రాభివృద్ధికి అంటే పంటల అధిక ఉత్పత్తికి, ఉత్పాదకతకు, పాడి పశువుల అభివృద్ధికి, నీటి సమర్ధ యాజమాన్యానికి సలహాలను ఇస్తూ, రైతాంగానికి తలలో నాలుకలా వ్యవహరిస్తారని ఆశిస్తున్నాము. వీరందరూ ఈ కార్యక్రమానికి సహకరించి రైతాంగానికి అండగా నిలబడతారని కోరుతున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 08.30 AM.

(The House then adjourned at 01.57 PM to meet again at 08.30 AM on Thursday, the 15th March, 2007.)